

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 12-8-2025 పేజీలు: 23
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం



# విశృంఖలంగా పబ్ కల్చర్!

- విశాఖలో గబ్బు లేపుతున్న పబ్బులు..
- పబ్‌లలో అసాంఘిక కార్యకలాపాలు
- విచ్చలవిడిగా 'మత్తు' వినియోగం..?
- అర్ధరాత్రి దాటినా సరే కొనసాగుతున్న పబ్ లు
- నియమ నిబంధనలకు పాతర
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పబ్స్
- మాముళ్ల మత్తులో చూసి చూడనట్లుగా వదిలేస్తేన్న పోలీసులు
- తూతూమంత్రంగా పోలీసు రైడ్స్..

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

పోలీసుల తనిఖీలు.. దాడులు జరుపు తున్నప్పటికీ విశాఖలో పబ్బులు.. శివారులో ఉన్న రిసా ర్టులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతున్నాయి.అధికారుల హెచ్చరికలు ఏమీ పట్టనట్టుగానే వ్యవహరిస్తున్నారు పబ్ నిర్వాహకులు. సమయం దాటిన తర్వాత కూడా పబ్బులను తెరిచి గబ్బు లేపుతున్నారు. నగరంలోని పబ్ ల హంగామా రోజు రోజుకు హద్దులు దాటుతున్నాయి. అనుమతి లేకుండా సమయం దాటిన తర్వాత డ్రగ్స్ వినియోగిస్తూ..అసభ్యకరంగా నృత్యాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి.అనుమతి లేకుండా అర్ధరాత్రి వరకు పబ్ రన్ చేస్తున్నట్లు సమాచారం.బార్ అండ్ రెస్టారెంట్ పేరుతో పబ్ లు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.నిబంధనలకు విరుద్ధంగా అమ్మాయిలతో నిర్వాహకులు డ్యాన్సులు చేస్తున్నట్లు విశ్వసనీయత సమాచారం. (తరువాయి 2వ పేజీలో)

## నేడు ఆర్కే బీచ్‌లో హర్ ఘర్ తిరంగా యాత్ర



- కాళీమాత ఆలయం నుంచి అట్టహాసంగా ప్రారంభంకానున్న బైక్ ర్యాలీ
- ప్రజలు, యువత భాగస్వామం కావాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపు


7వ పేజీలో

# ఉత్తరాంధ్రలో కొత్త జిల్లాలు

## జిల్లాల వారీగా నియోజకవర్గాలు

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)

రాష్ట్రంలోని జిల్లాలను మళ్లీ మార్చడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కసరత్తు దాదాపు కొలిక్కి వచ్చింది. జగన్మోహన్ రెడ్డి2 ప్రభుత్వం లో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలను పెంచడంతోపాటు, వాటికి కొత్తగా పేర్లు పెట్టారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలను స్వల్పంగా మార్చేందుకు చర్యలు తీసుకుంది. దీనికి సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఉత్తరాంధ్రలో కూటమి ప్రభుత్వం ప్రతిపాదించిన జిల్లాలు ఆయా జిల్లాల పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గం




సంబంధించిన వివరాలను ప్రాథమికంగా విడుదల చేసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

| జిల్లా పేరు | అసెంబ్లీ నియోజకవర్గం పేరు |
|---|---|
| 1.పలాస | ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం |
| 2.శ్రీకాకుళం | శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట , ఎచ్చెర్ల, రాజాం |
| 3.మన్యం పార్వతీపురం | పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ |
| 4.విజయనగరం | విజయనగరం, చీపురుపల్లి, గజపతినగరం, శృంగవరపుకోట, బొబ్బిలి |
| 5: విశాఖపట్నం | భీమిలి, విశాఖ ఈస్ట్, విశాఖ వెస్ట్, విశాఖ నార్త్, విశాఖ సౌత్, గాజువాక, పెందుర్తి |
| 6. అల్లూరి సీతారామరాజు అరకు | అరకు, పాడేరు, మాడుగుల |
| 7. అనకాపల్లి | చోడవరం, నర్సీపట్నం, ఎలమంచిలి, పాయకరావుపేట, తుని |

# డైరీఫారం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

అక్రమంగా గోవులను తరలిస్తున్న వ్యాను బోల్తా .. ప్రమాదంలో వ్యక్తి మృతి



2వ పేజీలో



# మద్యం వ్యాపారులకు శుభవార్త

- దుకాణాల వద్దే పర్మిట్ రూమ్‌లు
- ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ?
- మందుబాబులకు పండుగ
- ఇక వైన్‌షాపుల వద్ద జాతరే
- బార్లకు తగ్గనున్న వ్యాపారం

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

మద్యం వ్యాపారులకు శుభవార్త. వైన్‌షాపుల వద్ద పర్మిట్ రూమ్‌లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఒకటి, రెండు రోజుల్లో ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు ఉన్నాయి. దీంతో వ్యాపారం మూడు క్వార్టర్లు.. ఆరు బీర్లుగా పెరుగుతుందని వ్యాపారులు కొండంత ఆశతో ఉన్నారు. పర్మిట్ రూమ్‌తో వైన్‌షాప్ వ్యాపారులకు మేలు జరిగే అవకాశం ఉండగా.. బార్లకు మాత్రం పెద్ద దెబ్బగా పరిణమించింది. పర్మిట్‌రూమ్‌లకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్



ఇస్తే.. ఇకపై బార్ల వ్యాపారం భారీగా దెబ్బతింటుందని వారు ఆందోళన చెందుతున్నారు.

### 159 వైన్‌షాపులు.. 117 బార్లు

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మద్యం వ్యాపారాన్ని ప్రైవేటుకు అప్పగించింది. కొత్త మద్యం పాలసీని అమల్లోకి తెచ్చింది. లాటరీ విధానంలో లైసెన్సులు కేటాయించింది. దీని ప్రకారం జిల్లాలో 159 వైన్‌షాపులు (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## మద్యం వ్యాపారులకు శుభవార్త

ఏర్పాటయ్యాయి. బ్రాండెడ్ మద్యంతో పాటుగా రూ.99కే క్వార్టర్ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ముందు ఈ వ్యాపారంలో 20 శాతం కమీషన్ వస్తుందని వ్యాపారులు భావించారు. అయితే వివిధ పనులు, సెస్సుల రూపంలో 7 శాతం వరకు కోత పడుతుంది. దీంతో 13 శాతంతోనే వ్యాపారులు సరిపెట్టుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. అలాగే గతంలో మాదిరిగా పర్మిట్ రూమ్‌లు కూడా లేకపోవడంతో వ్యాపారాలు ఆశించిన స్థాయిలో సాగడం లేదు. దీంతో కొన్ని ప్రాంతాల్లో వైన్‌షాప్ నిర్వాహకులు ఏడాదైనా ఇప్పటికీ లాభాలు చూడడం లేదు. దీనిపై ఇప్పటికే వ్యాపారులు రాష్ట్ర వ్యాప్తంగా పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. ఒకవైపు వ్యాపారులకే కాకుండా ప్రభుత్వ ఖజానా నింపుకోడానికి కూడా కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఒకవైపు వైన్‌షాపులకు పర్మిట్ రూమ్‌లకు అనుమతిస్తూనే.. మరోవైపు కొత్తగా బార్ పాలసీని తీసుకురావాలని నిర్ణయించింది. ఒకటి, రెండు రోజుల్లో దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు ఎక్సైజ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

### కొత్త మార్గాలు

ఆదాయం రాబట్టుకోవడంపై ఎక్సైజ్ శాఖ దృష్టి పె ట్టింది. పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇవ్వడం ద్వారా దీన్ని భర్తీ చేసుకోవాలని భావిస్తోంది. సెప్టెంబరు నుంచి మద్యం షాపుల వద్ద పర్మిట్ రూమ్‌ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గతంలో అన్ని షాపులకూ ఏడాదికి రూ.5 లక్షలు పర్మిట్ రూమ్ ఫీజుగా ఉండేది. ఇప్పుడు దానిని రెండు కేటగిరీలు చేస్తున్నట్లు సమాచారం. మున్సిపల్ కార్పొరేషన్లలోని షాపులకు ఒక ధర, మిగిలిన షాపులకు మరో ధరను నిర్ణయించే అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో ఉన్న వైన్‌షాపుల ద్వారా పర్మిట్ రూమ్ ఫీజుల రూపంలో రూ.కోట్లలో ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### పర్మిట్ రూమ్స్‌తో ఆదాయం

ఆగస్టు వరకు బార్ పాలసీకి గడువు ఉన్నందున, కొత్త బార్ పాలసీ తోపాటు పర్మిట్ రూమ్‌లకు అనుమతులు ఇచ్చి, ఆదాయాన్ని భర్తీ చేసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. గతంలో మద్యం పాలసీ పైన అధ్యయనం చేసిన మంత్రివర్గ ఉపసంఘం పర్మిట్ రూమ్‌లకు అనుమతిస్తే షాపులే బార్లుగా మారిపోతాయని అభిప్రాయపడింది. అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావడంతో మద్యం అమ్మకాలు పెరుగుతున్నాయి. కాగా ప్రభుత్వం ధరలు తగ్గించడంతో అమ్మకాలు పెరిగినా రాబడి ఆ స్థాయిలో లేదని చెబుతున్నారు. ఇప్పుడు పర్మిట్ రూమ్స్‌కు అనుమతి ఇస్తే పెరిగే ఆదాయం పైన అధికారులు అంచనాకు వచ్చారు.

### బార్ పాలసీపై కసరత్తు

కొత్త బార్ పాలసీపైన ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సెప్టెంబర్ నుంచి కొత్త పాలసీ అమల్లోకి రానుంది. జిల్లాలో ప్రస్తుతం 117 బార్లు ఉన్నాయి. అయితే ప్రస్తుతం బార్ల ఆదాయం బాగా పడిపోయింది. ప్రైవేటు వైన్‌షాపులు రావడం, అన్ని రకాల బ్రాండ్లు అందుబాటులో ఉండడంతో బార్లకు వెళ్లే వారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. దీంతో బార్ల వ్యాపారం సగానికి పడిపోయింది. ఈ క్రమంలో వైన్‌షాపులకు పర్మిట్ రూమ్‌లకు అనుమతిస్తే పరిస్థితి మరింత దిగజారుగుతుందని బార్ల నిర్వాహకులు చెబుతున్నారు. అయితే కొత బార్ పాలసీలో ఈ నష్టాలను అధిగమించేం దుకు ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.

## డైరీ ఫారం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**ఆరిలోవ, ఆగస్టు 11, మేజర్ న్యూస్ :** హనుమంతవాక, పాత డైరీ ఫారం జాతీయ రహదారిలో ఆదివారం అర్ధరాత్రి రోడ్డు రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నుండి అక్రమంగా తరలిస్తున్న గోవుల వ్యాను ఆదివారం అర్ధరాత్రి హనుమంతువాక జాతీయ రహదారిలో రోడ్డు దాటుతున్న గుర్తుతెలియని వ్యక్తిని ఢీకొనడంతో పాటు వ్యాన్ అదుపుతప్పి డివైడర్లు ఢీకొని బోల్తా పడింది. దీంతో గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా .. వ్యాన్ లో ఉన్న 18 గోవులు వెలవెలబాడాయి. ప్రమాదం జరిగిన తీరును చూసి వాహనదారులు భయభ్రాంతులను చెందారు. గాయాలు పాలైన గోవులను వ్యాన్లో నుండి ఒక్కొక్కటిగా బయటకు తీసి కాపాడారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించగా.. గాయాల పాలైన 18 గోవులను పోలీస్ స్టేషన్ కి తరలించారు. వాన్ డ్రైవర్ గాడి రాంబాబును అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విశృంఖలంగా పబ్ కల్చర్!





(మొదటి పేజీ తరువాయి)

### యువతను చెడగొడుతున్న కల్చర్..

పబ్ లు నేడు అనేక సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయి. తోటివారి ఒత్తిడితో చాలామంది యువత మొదటిసారి మందు రుచి చూసేది పబ్బుల్లోనే. తరువాత అదే అలవాటుగా మారుతోంది. మద్యం వల్ల వచ్చే సమస్యలన్నిటికీ పబ్బులదే బాధ్యత కాకున్నా, కాలేజీకి వెళ్లే కొత్త తరానికి మద్యం అలవాటు చేస్తున్నది మాత్రం కచ్చితంగా పబ్బులే అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే ఎంజాయ్ చేయడానికి పబ్బులొక్కటే దారి కాదంటున్నారు మానసిక వైద్యులు. నిజమైన మానసిక ఆనందం కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రయాణించడం, పుస్తకాలు చదవడం, ఎక్సర్‌సైజులు చేయడం వంటి వాటిలో ఉంది. అప్పుడే ఒత్తిడి తగ్గుతుంది. అంతేకానీ పబ్బులకు వెళ్తే కాదని చెబుతున్నారు. కానీ యువత మాత్రం వీరి మాటలు వినిపించుకునే పరిస్థితిలో లేదు. డీజే పార్టీలు, పబ్బులు, రేవ్ పార్టీలు యువతకు అలవాటైపోయాయి. ఎవరైనా వాటికి దూరంగా ఉంటే వారిని వింతగా చూస్తున్నారు.

### నిబంధనలకు తూట్లు..

తాచెడ్డ కోతి వనమంతా చెరిచిందనే సామెత పబ్బులకు బాగా వర్తిస్తుంది. ఇళ్ల మధ్యకొచ్చేసిన పబ్బులు.. ఆడుకునే పిల్లల్ని కూడా ఆకర్షిస్తున్నాయి . పబ్ కు వెళ్తే ఎంజాయ్ మెంట్.. లోపల ఏదో గొప్ప లోకం ఉందన్న మాటలు నిజమే అని నమ్మి.. చాలా మంది మైనర్లు కూడా పబ్బుల బాట పడుతున్నారు. ఇంట్లో వాళ్లకి తెలియకుండా, పబ్బుల్లో ఏముందో చూడాలనే కుతూహలంతో చాలా మంది పబ్బుల గడప తొక్కుతున్నారు. పబ్బులపై హైకోర్టు సీరియస్ కావడం.. నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశాలివ్వడం ఊరట కలిగించే పరిణామమే. అయితే పోలీసుల కళ్లుగప్పి, అధికారులకు లంచాలిచ్చి.. యథేచ్ఛగా గానాబజానా సాగించే పబ్బులు.. ఇకనైనా మారతాయా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

### పోలీసుల హడావుడి తప్ప ఏమీ లేదు ?..

పోలీసుల కూడా గతంలో ఏదైనా ఘటనలు జరిగినప్పుడు హడావుడి చేయడమే తప్ప.. రెగ్యులర్ చెకింగులు చేయడం లేదు. మరి ఇప్పుడు హైకోర్టు జోక్యం చేసుకుంది కాబట్టి.. పద్ధతి మార్చుకుంటారేమో చూడాలి.కోర్టు చెప్పిన తర్వాత కూడా పబ్బు గబ్బు ఆగలేదంటే.. కచ్చితంగా అది అధికారుల వైఫల్యమే అనుకోవాల్సి వస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.కొన్ని స్టేషన్ పరిధిలో ఉన్న పబ్స్ ల్లో నెలవారీ మామూళు పుష్కలంగా ఉన్నట్లు నిఘా వర్గాలు నివేదికలో అనేకసార్లు బట్టబయలైంది..!

### గబ్బు పనులు..?

విశాఖలో పబ్బులు గబ్బు రేపుతున్నాయి. భారీ శబ్దాలతో న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నాయి. చాలా పబ్బులు అనుమతి లేకుండానే నడుస్తున్నాయి. పబ్బుకు వచ్చినవాళ్లు చేసే రోత పనులకు సామాన్యులు హడలిపోతున్న పరిస్థితి. పబ్బుల్ని నియంత్రించాలంటూ దాఖలైన పిటిషన్ పై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాత్రి 10 తర్వాత నిర్దేశిత పరిమితి కంటే శబ్దాలు వినిపించడానికి వీల్లేదని పబ్బులకు వార్నింగ్ ఇచ్చింది. అసలు ఏ చట్టం ప్రకారం పబ్బులకు అనుమతి ఇచ్చారో చెప్పాలని పోలీసుల్ని నివేదిక కోరింది. మరి ఇప్పటికైనా పబ్బులు పద్ధతి మార్చుకుంటాయా..? హైకోర్టు ఆదేశాల్ని పాటిస్తాయా..? పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనేది చూడాల్సి ఉంది.

### అసాంఘిక కార్యకలాపాలు..

అసలు ఎక్సైజ్ చట్టం ప్రకారం ఇళ్లు, విద్యాసంస్థలు ఉన్న ప్రదేశాల్లో పబ్ లకు ఎలా అనుమతిచ్చారని కోర్టు ప్రశ్నించింది. ఏ అంశాలను పరిగణనలోకి తీసుకుని అనుమతి ఇచ్చారో చెప్పాలని కోరింది. పబ్ లలో రాత్రి వేళ కేవలం లిక్కర్ మాత్రమే సరఫరా చేయాలని సౌండ్ సిస్టమ్ కు అనుమతి లేదని పేర్కొంది. సిటీలో పబ్స్ మాటున జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కొందరైతే బార్ అండ్ రెస్టారెంట్లను కూడా పబ్స్‌గా మార్చేస్తూ యువతుల అర్ధనగ్న నృత్యాలతో న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారు. వరుసగా వెలుగు చూస్తున్న ఈ తరహా ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి.

### అతిపెద్ద సమస్యగా పబ్ కల్చర్ ?..

కమర్షియల్ ఏరియాలకే పరిమితం కావాల్సిన పబ్ లు.. ఇళ్ల మధ్యకు వచ్చేశాయి. బడి,గుడి అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కడ పర్మిషన్లు ఇచ్చేస్తున్నారు.చాలా మంది రెస్టారెంట్ లైసెన్స్ తో బార్లు నడుపుతున్నా అడిగేవాడు లేడు. వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో పబ్ కల్చర్.. అతి పెద్ద సమస్యగా మారుతోంది. పబ్ అంటే రిలాక్సేషన్. పబ్ అంటే ఎంజాయ్ మెంట్. పబ్ అంటే రిక్రియేషన్ సెంటర్. ఇలా పబ్బుకు ఎందుకు వెళ్తున్నారని అడిగితే.. ఎవరి సమాధానాలు వారికి ఉన్నాయి.కానీ పబ్ ల పేరుతో లోపల జరిగే తంతుకు.. వీళ్లు చెప్పే సమాధానాలకు పొంతన కుదరడం లేదు.

### విచ్చలవిడిగా మద్యం సరఫరా..?

ముందు ఒత్తిడి తగ్గించుకోవడానికో, ఎంజాయ్ మెంట్ కోసమో పబ్బులకు వెళతారు. క్రమంగా మద్యానికి, డ్రగ్స్‌కీ అలవాటు పడతారు. ఆ తర్వాత డ్రగ్స్ కోసం ఏం చేయడానికైనా వెనుకాడరు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి అమాయకుల ప్రాణాలు తీయడానికి, డ్రగ్స్ కోసం హత్యలు కూడా చేయడానికి పరోక్షంగా పబ్బులే కారణమౌతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఎలాంటి అలవాట్లు లేనివాళ్లు కూడా వ్యసనపరులుగా మారడానికి పబ్బులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. పబ్బుల్లో జరిగే విచ్చలవిడి మద్యం సరఫరా.. మందుబాబుల సంఖ్యను విపరీతంగా పెంచుతోంది. పబ్బుల్లో పరిమితికి మించిన తాగినవాళ్లను డ్రైవర్ ను ఇచ్చి పంపించాలని పోలీస్ రూల్స్ చెబుతున్నాయి. కానీ ఏ పబ్బూ ఈ నిబంధన పాటించడం లేదు. కేవలం ఈ ఒక్క రూల్ పాటించకపోవడం వల్లే.. దాదాపు ప్రతిరోజూ ఓ డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదం జరుగుతోంది. వేల సంఖ్యలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదవుతున్నా.. పబ్ లకు పట్టడం లేదు.

### తెల్లార్లూ జాగారం చేస్తున్న పబ్‌లు..?

పబ్ లు ఎలాంటి ప్రాంతాల్లో నడపాలనే విషయంపై సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది.కానీ వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. స్కూళ్లు, ఆలయాలకు వంద మీటర్ల పరిధిలో ఎలాంటి పబ్ లకు అనుమతి లేదు. కనీసం ఔట్ లెట్లు పెట్టుకోవడానికి కూడా వీల్లేదు. అలాగే ఇళ్ల మధ్య కూడా పబ్ లకు అనుమతి లేదు. కానీ లంచాలు తీసుకుంటున్న అధికారులు కళ్లుమూసుకుని ఇస్తున్న అనుమతులు.. సామాన్యుల కొంప ముంచుతున్నాయి. రాత్రిళ్లు ప్రశాంతంగా నిద్ర కూడా పోలేని దైన్యాన్ని తెచ్చిపెడుతున్నాయి. ప్రముఖులు ఉండే చోటే.. పబ్ ల అరాచకానికి అంతు లేకుండా పోతోంది. నిబంధనల ప్రకారం రాత్రి 12 గంటలకే పబ్ లు మూసేయాలి. కానీ చాలా పబ్ లు తెల్లవారుజామున 3 గంటల వరకు తెరిచే ఉంటున్నాయి. మరికొన్ని పబ్ లయితే తెల్లార్లూ జాగారం చేస్తున్నాయి. తెల్లవారుజాము వరకు పబ్బుల్లో తాగి ఊగుతున్న యువత.. తర్వాత రోడ్ల మీదకు వచ్చి చేసే న్యూసెన్స్ నెక్స్ట్ లెవల్లో ఉంటోంది.

### విష సంస్కృతి..

పబ్ ల పేరుతో జరుగుతున్న న్యూసెన్స్ అంతా ఇంతా కాదు. చెవులు చిల్లులు పడేలా డీజే సౌండ్లు, పబ్ ల దగ్గర యువత తాగి ఊగిన మత్తులో చేసే అల్లరి భరించటం.. స్థానికులకు సమస్యగా మారుతోంది. చిన్నారులు, వృద్ధులు ఉన్న ఇళ్లలో లేనిపోని సమస్యలు వస్తున్నాయి.ఇక పబ్బుల నుంచి బయటికొచ్చాక యువత రోడ్ల మీదే నానా రభస చేస్తున్నారు.

మెయిన్ రోడ్లలో వాహనదారుల మీద.. కాలనీల్లో అయితే స్థానికులపైనా ప్రతాపం చూపిస్తున్నారు. తాగేసిన బీర్ బాటిళ్లు ఇళ్లపైకి విసిరేయడం, ఇదేంటని ప్రశ్నించిన వారిపై దాడులకు దిగే సంస్కృతి బాగా పెరిగిపోయింది.




## క్షేత్రస్థాయిలో పర్యటించి సత్వరమే అర్జీలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

### పి జిఆర్.ఎస్.కు 291 అర్జీలు



**అనకాపల్లి ప్రతినిధి ఆగష్టు 11, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాల జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు లు అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 291 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, పి జి ఆర్ ఎస్ ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రామ మని, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, గృహనిర్మాణ, డ్వామా, మెప్మా పథక సంచాలకులు, శచిదేవి, శ్రీనివాస్, పూర్ణిమ దేవి, కె సరోజినీ, జిల్లా పంచాయతి అధికారి సందీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మడుతూరులో యథేచ్ఛగా గ్రావెల్ అక్రమ తవ్వకాలు

## పర్యావరణం బలి, గ్రామస్తుల ఆవేదన ఉవ్వెత్తున

**అచ్చుతాపురం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మడుతూరు గ్రామంలోని కొండ కింద ఉన్న జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల పక్కనే అక్రమంగా జరుగుతున్న కొండ గ్రావెల్ తవ్వకాలు గ్రామ ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపుతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు, పర్యావరణం రెండూ సాక్షాత్తుగా మట్టిలో కలుస్తుండటంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “మా స్కూల్ పక్కనే ఇలాంటి దాడులు ఎలా అంగీకరించాలి? మా పిల్లల భవిష్యత్తును ఎవరు రక్షించాలి?” అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామ సర్పంచ్ మొటూరు సంజీవరావు, వైస్ సర్పంచ్ చిన్ని గోవింద్, ఎంపీటీసీ జువ్వల నాయుడు, స్కూల్ చైర్మన్ మాజీ తోట వెంకటేష్, దేశం శెట్టి సురేష్, వైయస్సార్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మరుపు రెడ్డి శీను తదితరులు తీవ్రంగా స్పందించారు. వారు అక్రమ తవ్వకాలకు ఉపయోగిస్తున్న జెసిబి యంత్రం, మూడు లారీలు (AP31TB2339, AP31TG6336, AP31TT6939) వెంటనే సీజ్ చేసి,



నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. “వెంటనే ఆపకపోతే మడుతూరు గ్రామం పర్యావరణం పూర్తిగా నాశనమవుతుంది” అని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఈ తవ్వకాల వెనుక ఎవరున్నారో బహిర్గతం చేసి, శాశ్వతంగా నిలిపివేయాలని ప్రజలు గళమెత్తుతున్నారు.

## నేడు జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం



**పరవాడ, ఆగస్టు 11 ,మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మరియు అంగన్వాడి స్కూల్ ని స్టేట్ నుండి వచ్చే బృందం డాక్టర్.ఎస్.ఎస్. సౌందర్య, డాక్టర్. బి. సుజాత తదితరులు సందర్శించి మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఏ విధంగా అమలు చేస్తున్నారు అని ప్రతి పాఠశాలలో ఐ.ఇ.సి మెటీరియల్ ప్రదర్శన చేసిన విధానమును పరిశీలించారు. సంవత్సరం నుండి 2 సంవత్సరాలు ఆఫ్ టాబ్లెట్ , మిగతా వయసు వారికి అందరికీ ఒక మాత్ర వెయ్యాలని సూచించారు.ఆరోజు వేయించుకొని వారు మరుచాటి రోజు వేస్తారు.అని వారు తెలిపారు. వీరి వెంట డాక్టర్. హారిక, డాక్టర్. జయశ్రీ కరిష్మా. పీ.హెచ్.ఎన్. జానికి రామన్, సూపర్వైజర్స్ ఎమ్మెస్ ప్రసాద్. పి.వి రత్నం, పాల్గొన్నారు.

## మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే

# 10 వేలు ఫైన్

### ఎస్ఐ వి. సత్యనారాయణ

**దేవరాపల్లి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే రూ.10 వేలు జరిమానా విధించడం జరుగుతుందని దేవరాపల్లి ఎస్ఐ వి.సత్యనారాయణ హెచ్చరించారు. ఈ మేరకు దేవరాపల్లి శివాలయం వద్ద



సోమవారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారుల రికార్డులను తనిఖీ చేశారు. వాహనదారుడికి లైసెన్స్ తప్పనిసరని, అతివేగం, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కొత్త నిబంధనల ప్రకారం భారీగా జరిమానాతో పాటు కేసు నమోదు చేస్తామన్నారు. ఇటీవల కాలంలో మండల పరిసర ప్రాంతాలలో ఎస్ఐ సత్యనారాయణ నేతృత్వంలో విస్తృతంగా వాహన తనిఖీలు చేస్తున్నారు.

# ఈనెల 14న రైతుల ట్రాక్టర్ ర్యాలీ

## ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఆగష్టు 11, మేజర్‌న్యూస్:** రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ లో కుటమి ప్రభుత్వంఅన్నదాత సుఖీభవ పథకం, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నా క్యాంటీన్లు సంవత్సరం కాలంలోనే ఈ సంక్షేమ పథకాలు అమలు చేసామని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ఈనెల 14వ తేదీన రైతులతో కలిసి అనకాపల్లిలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. 14వ తేదీన ర్యాలీ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై సోమవారం స్థానిక రింగ్ రోడ్లో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు ఈ పథకలు ద్వారా అండగా నిలబడటమే కాకుండా వ్యవసాయ లాభసాటిగా చేసేందుకే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అన్నదాత సుఖీభవ పథకంపై ఈనెల 14వ తారీఖున రైతు యాత్ర చేపడుతున్నట్టు అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం 14వ తారీకు సాయంత్రం అనకాపల్లి ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ నందు ప్రారంభమై ఇక్కడ నుండి నాలుగు రోడ్డు జంక్షన్ నెహ్రూ చౌక్ వరకు యాత్ర జరుగుతుందని అన్నారు. ఈ రైతు యాత్ర కార్యక్రమం లో ఆ ప్రాంత క్లస్టర్ ఇన్చార్జిలు కూటమి నాయకులు, రైతులు, నీటి సంఘాల చైర్మన్లు డైరెక్టర్లు, స్కూల్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు యాత్ర కార్యక్రమం లో పాల్గొనాలని అన్నారు .తగు విధమైన ఏర్పాట్లు చేయాలని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ , రాష్ట్ర గౌరవ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, అనకాపల్లి నూకంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ నాగ శీను కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పా రావమ్మకు ఘన నివాళులు

**అనకాపల్లి,/ మునగపాక, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** కీర్తిశేషులు మల్ల అప్పలనాయుడు భార్య, మల్ల అప్పారావు అమ్మ, సంతాప సభ, వాడ్రపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, లీడర్ దినపత్రిక రిపోర్టర్ మల్ల భాస్కరరావు మాతృమూర్తి



అయిన స్వర్గీయ మల్ల అప్పారావమ్మ శ్రద్ధాంజలి కార్యక్రమంలో ఈ మేరకు పలువురు అప్పారావమ్మకు నివాళులు అర్పించారు. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీల గోవిందు సత్యనారాయణ, లీడర్ పత్రిక అధినేత వివి రమణమూర్తి, రాష్ట్రగవర చైర్మన్ మల్ల సురేంద్ర, డాక్టర్ కె వి వి నారాయణరావు,మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ కొణతాల జగన్, నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ కొణతాల వెంకటరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీ మరశెట్టి శ్రీనివాసరావు, దొడ్డి శ్రీనివాసరావు, మల్ల చంద్రశేఖర్, మల్ల అంజిబాబు, పెంటకోట జోగి నాయుడు,ఆళ్ల వెంకట అప్పారావు, భీమరశెట్టి గణేష్ దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ, పెతకంశెట్టి రామజోగునాయుడు, ఆడారి త్రిమూర్తులు,మల్ల వరహా నర్సింగరావు, కోయిలాడ దశావతారం, మల్ల శేషు, కోయిలాడ వెంకట్, బొడ్డేడ వి రమణ, కాండ్రేగుల నూక అప్పారావు, ఆడారి బాలాజీ, మల్ల శంకర్, పేతకం శెట్టి భాస్కరరావు, మల్ల సూరిబాబు తదితరులు నివాళులు అర్పించారు.

## ప్రతి ఇంటా మువ్వన్నెల రెపరెపలు

### దేశభక్తితో సాగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ
### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం ఆగస్ట్ 11, మేజర్ న్యూస్:** దేశభక్తిని ప్రపంచ వ్యాప్తం గా చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతో ప్రధాని నరేంద్రమోదీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆగస్టు 15వ తేదీన ప్రతి ఇంటి పై మువ్వెన్నల జెండా రెప రేపలు ఆడాలని కోరారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా విజయనగరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కోట నుండి గంటస్తంభం వరకు జాతీయ పతాక ర్యాలీను ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ సమైక్యతను చాటి చెపుతూ ఆగస్ట్ 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడు భాగస్వామ్యంఅవుతూ జిల్లాలో జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ 2047 సంకల్పంతో ప్రతి ఒక్కరూ దేశం కోసం రాష్ట్రం కోసం పాటుపడాలని,భారత దేశాన్ని అగ్రరాజ్యాల వరుసలో నిలబెట్టాలని విజ్ఞప్తిచేశారు. కోట వద్ద నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన హర్ ఘర్ తిరంగా సెల్ఫీ స్టాండ్ లో జాతీయ జెండా చేబట్టుకొని మంత్రి సెల్ఫీ దిగారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యురాలు అదితి గజపతి రాజు, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ పాలవలస యశస్విని, మున్సిపల్ కమీషనర్ నల్లనయ్య , పర్యాటక అధికారి కుమార స్వామి, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లైసెన్సు లేకుండా గన్‌లు వాడితే కఠిన చర్యలు



**నెల్లిమర్ల, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** లైసెన్స్ లేకుండా గన్ లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ బి గణేష్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో అనధికారికంగా నాటు తుపాకులు కలిగి ఉన్న అనుమానిత గ్రామాలలో సోమవారం ఎస్ఐ, సిబ్బంది గార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి ఎరుకల వీధి, కొండవెలగాడ, గొర్లిపేట, సీతారామునిపేట, సతివాడ గ్రామాలలో తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరి దగ్గరైనా నాటు తుపాకులు ఉంటే పోలీసులకు అప్పగించాలని వారిపై ఎటువంటి కేసు నమోదు చేయరని చెప్పారు. అనధికారికంగా నాటు తుపాకులు కలిగి ఉంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కురుపాం మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కురుపాం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** కురుపాం మండలంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ డి ఈ ఎం రాజేంద్రప్రసాద్ తెలియజేశారు మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కురుపాం నుంచి పార్వతీపురం వరకు రోడ్డు పక్కన ఉన్నటువంటి చెట్లు కొమ్మలు తొలగించడం జరుగుతుందని కావున ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని డి ఈ తో పాటు ఏఈ కోటేశ్వరరావు తెలియజేశారు.




## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీలో నిర్లక్ష్యం వద్దు



**పూసపాటిరేగ, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా ఆల్బం జోల్ మాత్రల పంపిణీ ద్వారా లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని అచ్యుత కుమారి వైద్య అధికారి ప్రమీల దేవి, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వ్యాధి నిరోధక టెకాలాధికారి అచ్యుత కుమారి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు రెల్లివలస, గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాల నుంచి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలతో పాటు ప్రభుత్వ కళాశాలలో, ప్రైవేట్ విద్యాసంస్థల్లో మంగళవారం నిర్వహించబోయే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం లో భాగంగా శత శాతం ఆల్బంజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అచ్యుత్ కుమారి వైద్యాధికారులు, సిబ్బందికి మార్గ నిర్దేశం చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో మధ్యాహ్నం భోజనానికి ముందు ఆల్బెండజోల్ మాత్రలు దగ్గరుండి విద్యార్థులు వినియోగించుకునే విధంగా అధికారుల సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఇప్పటినుంచి ఆరోగ్య సిబ్బంది ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాన్ని రూపకల్పన చేసుకుని ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించడమే కాకుండా ప్రతి ఒక్కరూ ఆల్బెండు మాత్రలను వినియోగించుకునే విధంగా చూడాలని ఈ సందర్భంగా వైద్య అధికారులు, సిబ్బందికి పలు సూచనలను అందించారు. అనంతరం ఈహెచ్సికి చేరిన ఆల్బంజోల్ మాత్రలు తగిన మోతాదులో ఉన్నాయా లేదా అన్నదానిపై పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలి : సీపీఎం




**బొబ్బిలి, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** పట్టణ పేదల కోసం నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు కోరారు. టిడ్కో ఇళ్లను పూర్తి చేసి అప్పగించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి, చైర్మన్ రాంబార్కి శరత్ బాబుకు మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. టిడ్కో ఇళ్లను పూర్తి చేయకపోవడంతో పట్టణ పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇళ్లను అప్పగించకపోయిన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల నుంచి బలవంతంగా లోన్ రికవరీ చేయడం అన్యాయమన్నారు. ఇళ్లను పూర్తి చేయాలని, లోన్ రికవరీ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఎస్.గోపాలం, నాయకులు యుగంధర్ ఉన్నారు.

## బాడంగి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏపీ సిఎన్ఎఫ్ కూరగాయల స్టాల్



**బాడంగి, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏపీ సిఎన్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం కూరగాయల స్టాల్ ఏర్పాటు చేశారు. దీనిని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్–2 వై. సత్యనారాయణ పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయల ఉత్పత్తిదారులను ప్రోత్సహించడం, స్వచ్ఛమైన, రసాయన రహిత ఆహారం వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ స్టాల్ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. రైతులు ఉత్పత్తి చేసిన సహజ కూరగాయలను నేరుగా వినియోగదారులకు అందించడం ద్వారా మధ్యవర్తుల సమస్య లేకుండా న్యాయమైన ధర లభించడమే కాకుండా, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు సమాజంలో పెంపొందుతాయని ఆయన వివరించారు ఆ కాయగూరలను ఏ ఓ శ్రీలత, వెలుగు ఏపీ ఎం రత్నకుమార్, టైపిస్టు వినయ్ తదితరులు కొనుగోలు చేశారు ఈకార్యక్రమంలో వారి తో పాటు ఐసిఆర్పీ టీ. రామలక్ష్మి, ఎం. సుభద్ర, లీడ్ ఫార్మర్స్ బి. చిన్నమ్మ, వి. గాయత్రి పాల్గొన్నారు

## జ్యూట్ మిల్లు రిటైర్డు కార్మికులకు గ్రాట్యూటీ ఇప్పించాలి



**నెల్లిమర్ల, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల జ్యూట్ మిల్ రిటైర్డు కార్మికులకు గ్యాట్యూటీ ఇప్పించాలని బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ కోరారు. భోగాపురం మండలం పోలిపల్లిలో ఏపీ మార్కెఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగార్రాజుకి కార్మికులతో కలిసి మైపాడ సోమవారం వినతిపత్రం అందించారు. నెల్లిమర్ల జ్యూట్ మిల్ లో పనిచేస్తూ రిటైర్డు అయిన 13 మంది కార్మికులకు యాజమాన్యం గ్యాట్యూటీ చెల్లింపులు చేయాలని రెండేళ్ల కిందట లేబరు కోర్టు ఆదేశాలు జారీచేసినా ఇంతవరకూ చెల్లింపులు చేయలేదని చెప్పారు. కార్మికులకు గ్యాట్యూటీ చెల్లింపులకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్థానిక తహశీల్దార్ కి లేబరు కోర్టు తీర్పు పంపించారని గుర్తు చేశారు. గ్యాట్యూటీ కోసం తహశీల్దార్ కార్యాలయానికి కార్మికులు కాళ్లరిగేలా తిరుగుతున్నా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్లు మారుతున్నారే తప్ప కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. తహశీల్దార్ కార్యాలయానికి చర్చలు కోసం రమ్మంటే బిజెపి మండల కమిటీ హాజరైనా జూట్ యాజమాన్యం హాజరు కాలేదన్నారు. యాజమాన్యానికి అధికారులు కొమ్ముకాస్తున్నారని న్యాయబద్దంగా కార్మికులకు రావాల్సిన గ్యాట్యూటీ ఇప్పించలేక పోతున్నారని చెప్పారు. దీనికి స్పందించిన బంగార్రాజు వెంటనే తహశీల్దార్ కి ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని కోరారు. జూట్ మిల్లు యాజమాన్యానికి నోటీసు జారీ చేసి 15 రోజులు అవుతుందని, ఇంతవరకూ ఎటువంటి సమాధానం రాలేదని తహశీల్దార్ బదులిచ్చారు. రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే కార్మికుల గ్యాట్యూటీ చెల్లింపులు కోసం జిల్లా కలెక్టర్ కి వినతి ఇస్తానని బంగార్రాజు హామీ ఇచ్చారు.




## నాగావళి రివర్ వ్యూ పార్క్‌ను ఆధునీకరిస్తాం

### శాసనసభ్యులు గొండు. శంకర్



శ్రీకాకుళం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: నాగావళి రివర్ వ్యూ పార్క్ ను ఆధునీకరిస్తామని, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. శ్ స్థానిక శాంతినగర్ కాలనీలో నాగావళి నది ఒడ్డున ఉన్న రివర్ వ్యూ పార్క్ ను, స్థానిక ఎమ్మెల్యే గొండు. శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు అందరిని ఆకట్టుకొనే విధంగా ఆహ్లాదకరంగా ఉంటుందని, ట్రాక్ చుట్టూ చెట్లు ఒకవైపు, మరోవైపు నాగావళి నది నుండి వచ్చే చల్లని గాలి పార్క్ కు వచ్చే వారిని ఆహ్లాదకరంగా ఉంచుతోందన్నారు. ఇక్కడ ఉన్న రజక దోబీ ఘాట్ ప్రక్కన జవాన్ పార్కును నిర్మించి ఆధునీకరిస్తామని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో చర్చించామని, రజక దోబీ సంఘ డైరెక్టర్, సంఘ సభ్యులతో మాట్లాడి ఆధునీకరణకు మా వంతు సహకారమందిస్తామని తెలిపారని, కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించటం శుభపరిణామమన్నారు. శ్రీకాకుళం అభివృద్ధే, నా ధ్యేయమని, సుందర నగరంగా తీర్చిదిద్దటంలో నిర్విరామంగా కృషిచేస్తానని గొండు. శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ డైరెక్టర్ బృందం, పార్క్ నిర్మాహకులు, నగర టీడీపీ అధ్యక్షబృందం, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యదేచ్చగా చెరువుల ఆక్రమణలు, భూకబ్జాలు



కోటబొమ్మాళి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: మండలంలో యదేచ్చగా చెరువుల ఆక్రమణలు, భూకబ్జాలకు అడ్డు లేకుండా పోయింది. ముఖ్యంగా చెరువులు, బందలు, కోనేరులు వంటివి కనుమరుగైపోతున్నాయి. ఈ కోవకే చెందుతుంది కోటబొమ్మాళి పంచాయతీ పరిధిలో గల సర్వే నెంబర్ 237/2 లో సుమారు రెండు ఎకరాలు విస్తీర్ణంలో గల చిన్నాన్న కర్ర అనే చెరువు. ఈ చెరువును అంచెలంచెలుగా ఆక్రమిస్తూ చెరువు గర్భాన్ని ఇప్పుడు పూర్తిగా మట్టితో పూర్తి వేశారు. ఈ చెరువు కింద సుమారు 45 ఎకరాలు ఆయకట్టు సాగవుతుండేది. ఇప్పుడు చెరువు పూర్తిగా నామరూపాలు లేకుండా పోవడంతో చెరువు కింద రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కొంత భాగం వంశధార కాలువ ద్వారా వస్తున్న నీరు కలుస్తుండటంతో కొంత ఊరట కలుగుతుంది. అయితే మిగతా వర్షాధారం కావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిపై ఇప్పటికే స్థానికుల కొంతమంది స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా అతి గోప్యంగా పరిశీలించిన అధికారులు ఇప్పటికే పనులు నిలుపుదల చేశారు. అయితే స్థానికంగా దీర్ఘకాలికంగా పనిచేస్తున్న కొంతమంది రెవెన్యూ సిబ్బందికి అసలు ఈ చెరువు పేరుగాని, దాని విస్తీర్ణం గాని, దాని సర్వే నెంబర్ గాని తెలియని పరిస్థితిలో ఉండటం గమనార్హం. ఈ కబ్జాలను అరికట్టే అధికారులు లేకపోవడం ఆక్రమణదారులు పెచ్చు మీరుపోయారు. ఇటువంటి నేపథ్యంలోనే చెరువులు, బందలు, కోనేరులు కేవలం రెవెన్యూ రికార్డుల్లోనే కనిపిస్తున్నాయి తప్ప పరిసర ప్రాంతాల్లో వాటిని నామరూపాలే కనుమరుగయ్యేయి. ఇప్పటికైనా అధికారులు ఇటువంటి ఆక్రములపై దృష్టి సాధించకపోతే రానున్న రోజుల్లో రైతుకు సాగునీరు కరువయ్యే పరిస్థితులు ఏర్పడనున్నాయి అని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక తాసిల్దార్ అప్పలరాజు ను వివరణ కోరగా ఇటీవలే తన దృష్టికి వచ్చిందని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేతన్నలకు ఆర్థిక భరోసా టిడిపితోనే సాధ్యం

### నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొడ్డేపల్లి గౌరీపతి



ఆముదాలవలస, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యపడుతుందని నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొడ్డేపల్లి గౌరీపతి అన్నారు. ఆమదాలవలస మండలం శ్రీనివాసచార్యుల పేటలో చంద్రబాబునాయుడు చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. చేనేత కార్మికులకు నేతన్న భరోసా ప్రతి ఏట 25000 ఆర్థిక భరోసా పెంచిన నేపథ్యంలో ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ చేనేత కార్మికులకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్లు వరకు ప్రతి చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్తు చంద్రబాబునాయుడు ప్రభుత్వం అందించిందని అందుకు కార్మికులంతా బాబుకు బాసటగా నిలవాలని కోరారు. నేతన్నలను గౌరవించి వారి ఆర్థిక పరిపుష్టికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించిందని వాటిని సరి చేస్తూ ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పదంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నెపు భాస్కరరావు, అప్పారావు, దశరథ, బొడ్డేపల్లి వసుమతి, బొడ్డేపల్లి మల్లేష్, బిజెపి నాయకులు చిన్నబాబు, గుంట ముక్కల శ్రీనివాసరావు, గణపతి తదితరులు అన్నారు. చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాయితీ పథకాలను వివరించారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు అందిస్తున్న వివిధ పథకాలపై వివరించారు. వారి మేలుకోరి చేసే పనులకు గుర్తుగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కర్ర నేలవేణి, తమ్మినేని వెంకట హరిప్రసాద్, బొడ్డేపల్లి శ్రీకాంత్, వీవర్స్ సొసైటీ ప్రతినిధులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## 9 కేజీల గంజాయి స్వాధీనం....

- ఇద్దరిని అరెస్ట్ చేయాల్సి ఉంద
- ఒక ప్రకటన ద్వారా విడుదల
- టెక్కలి సర్కులర్ ఇన్స్పెక్టర్ అంబటి విజయ్ కుమార్



టెక్కలి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: గంజాయి కలిగి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 9 కేజీల గంజాయి ను స్వాధీనం చేసుకున్నట్లు సర్కులర్ ఇన్స్పెక్టర్ అంబటి విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సీఐ అంబటి విజయ్ కుమార్ తెలిపిన సమాచారం మేరకు సోమవారం ఉదయం 10.00 గంటల సమయంలో ముందస్తు సమాచారం మేరకు ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న బాపిరెడ్డి కాలనీ దగ్గరలో గంజాయితో పట్టుబడినట్లు తెలిపారు.అనంతరం విచారణ చేయగా ఒడిస్సా రాష్ట్రం, రాయఘడ జిల్లా గుణుపూర్ పట్టుసింగ్ గ్రామాలకు చెందిన ఏ1. బిషాల్ కేషరీ సమల్, ఏ2. మున లిమా అసామిలు నుండి రెండు బ్యాగుల్లో సుమారు 9 కేజీల (8 ప్యాకెట్లు) గంజాయిని అక్రమ రవాణా వ్యక్తులుగా గుర్తించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా సదరు ముద్దాయిలు గంజాయి అక్రమ రవాణా వ్యాపారం చేస్తున్న ఒడిస్సా రాష్ట్రం కోరాపుట్ కు చెందిన ఏ3. ముద్దాయి ముఖేష్ బాగ్,నితీష్ కుమార్ బాగ్ ఆసామి గుణుపూర్ నుంచి గంజాయి ప్యాకెట్లను విశాఖపట్నం వరకు ట్రైనుల్లో మరియు బస్సుల్లో అక్రమ రవాణా చేసి అక్కడ ఉన్నటువంటి గోవాకు చెందిన ఎ4. ముద్దాయి వినాయక బాలచంద్ర చావన్ కు అప్పజెప్పితే సదరు ఏ1, ఏ3 ముద్దాయిలకు కమిషన్ ఇచ్చేవాడని, అదే పద్ధతిలో గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా నేడు పట్టుబడినట్లు తెలిపారు. వీరిపై టెక్కలి పోలీసుల్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ఏ3. మరియు ఏ4 ముద్దాయిలను అరెస్టు చేయాల్సి ఉన్నట్లు సీఐ విజయ్ కుమార్ వెల్లడించారు. ఆయనతోపాటు ఎస్సై రాము, రఘునాథరావు, ఏఎస్ఐ వెంకటరమణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టిన వాటిపై ప్రత్యేక దృష్టి సారించండి

- ప్రభుత్వ భవనాల్లో దుకాణాలు నడుపుతున్న యజమానులు సకాలంలో అద్దె చెల్లించే విధంగా చర్యలు
- ప్రారిశుద్ధ్య నిర్వాహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేదిలేదు
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



టెక్కలి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: కేంద్రంలో అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టిన యజమానులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సోమవారం టెక్కలి పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్కలి కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం నిర్వాహణలో ఎక్కడా రాజీపడకుండా ఉండాలని, అధికారులు ఈ విషయంలో అలసత్వం వహించరాదని హెచ్చరించారు. విద్యుత్తు సౌకర్యంలో అంతరాయం లేకుండా చూడాలని, అన్ని వీధుల్లో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భవనాల్లో దుకాణాలు నడుపుతున్న యజమానులు సకాలంలో అద్దె చెల్లించే విధంగా చూడాలని సూచించారు. మొత్తం 58 దుకాణాలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. సకాలంలో చెల్లించని వారిపై దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి ఆదాయ మార్గం వచ్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని పునరుద్ఘాటించారు. అర్హత ఉన్నవారు టెక్కలి ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణమూర్తి, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 119జివో వ్యతిరేకంగా అక్రమ నిర్మాణం

- అక్రమ నిర్మాణానికి ఏసీపి వాటా ఎంత..?
- టిడిపి నాయకుల అండతో అక్రమ నిర్మాణాలు,ప్లానింగ్ పై అవినీతి మరకలు

**కంచరపాలెం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** నిబంధనలకు విరుద్ధంగా జోన్5లో భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి ఈ అక్రమ నిర్మాణాలపై ప్రజా సంఘాలు ప్రజలు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ ప్లానింగ్ లో స్పందన కరువైంది స్పందించే నాథుడు జోన్ ఫైవ్ లో కనబడటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జీవీఎంసీ కమిషనర్ ప్లానింగ్పై పర్యవేక్షణ శూన్యంగా కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు. జీవీఎంసీ,జోన్5,97వార్డు, సుభాష్ నగర్లో నిబంధనలకు విరుద్ధంగా అనాధికారిక నిర్మాణం జరిగింది సింగిల్ యూనిట్ అనుమతులతో ఫ్లోర్కి మూడు యూనిట్లు చొప్పున నాలుగు ఫ్లోర్లకి 12 యూనిట్లు నిర్మాణం జరిగినది ఆపైన మూడు యూనిట్లతో అనధికారిక నిర్మాణం జరిగినది ఇంత భారీ ఎత్తున అక్రమ నిర్మాణం జరిగిన జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసిపి శాస్త్రి టిపివో ప్రవీణ్,బాధ్యత రాహిత్యంగా చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణానికి కోమ్ముకాస్తూ భారీగా ముడుపులు అందుకున్నారన్న అభియోగాలు ఉన్నాయి టిడిపి నాయకులు అండదండలతో ఈ అక్రమ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు తెలియ వస్తుంది 119 జీవో కు వ్యతిరేకంగా భారీ ఎత్తున అక్రమ నిర్మాణం జరిగిన చట్టాలను జీవోలను అతిక్రమిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పట్ల ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి సుభాష్నగర్ 57 వార్డులో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోనీ బిల్డర్ ఫర్మ్ రద్దు చేసి సహకరించిన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ని డిమాండ్ చేస్తున్నారు



# అందాల గిరిపై... అద్దాల బ్రిడ్జి...!

- ఆసియా లోనే అతి పొడవైన బ్రిడ్జిగా గుర్తింపు
- కైలాసగిరి పై గ్లాస్ బ్రిడ్జి పనులు పరిశీలన
- త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్న వీఎంఆర్‌డిఏ

మేజర్‌న్యూస్, సిటీబ్యూరో



ఉత్తరాంధ్రలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతం కైలాసగిరిపై నూతనంగా నిర్మిస్తున్న గ్లాస్ బ్రిడ్జిని అతి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్ లు వెల్లడించారు. సోమవారం ఉదయం కైలాసగిరి పై నిర్మాణంలో ఉన్న గ్లాస్ బ్రిడ్జి నిర్మాణం పనులు పరిశీలించారు. గ్లాస్ బ్రిడ్జి నిర్మాణ పనులపై ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీశారు. ఆసియా లోనే అతి పొడవైన గ్లాస్ బ్రిడ్జి నిర్మాణం కైలాసగిరిపై జరుగుతోందని ఈ సందర్భంగా తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కైలాసగిరి పై ఏర్పాటు చేయనున్న త్రిశూల్ ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించారు. కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఏ ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన్ రావు, కార్య నిర్వహక ఇంజినీర్లు రామరాజు, దుర్గా ప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.

# చేనేత భవనానికి భీమిలిలో స్థలం

## నేతన్నలకు కూటమి ప్రభుత్వం అండ

## ఎమ్మెల్యే గంటా



**తగరపువలస, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** చేనేత వృత్తుల వారి కమ్యూనిటీ హాల్ కోసం భీమిలిలో స్థలాన్ని కేటాయిస్తానని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. తగరపువలసలోని శ్వేతా కన్వెన్షన్ లో సోమవారం ఏర్పాటు చేసిన "నేతన్నల నేస్తంగా కూటమి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వ్యవసాయం తర్వాత పెద్ద రంగమైన చేనేతకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. చాలా నైపుణ్యంతో కూడుకున్న నేత పని చేసే వారిని చేనేత కార్మికులుగా కాకుండా చేనేత కళాకారులుగా సంభోదించాలని కోరారు. జాతీయ చేనేత దినోత్సవం నాడు దేశంలో ఎక్కడా లేని విధంగా నేతన్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక వరాలు ప్రకటించారని తెలిపారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని.. వస్త్రాల అమ్మకాలపై విధిస్తున్న 5 శాతం.జి.ఎస్.టి.ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని.. విజయవాడలో చేనేత మ్యూజియం ఏర్పాటు చేస్తామని.. వివరించారు. చేనేత రంగానికి ప్రాధాన్యమిస్తామని యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు విద్యార్థుల స్కూల్ యూనిఫారాల బాధ్యతను ఆప్కోకు అప్పగించానని చెప్పారు. చేనేత వృత్తి కారణంగా చేనేత కళాకారులు త్వరగా అనారోగ్యం పాలవుతున్నారని, నేతన్నల దయనీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పెన్షన్ అందజేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర చేనేత కళాకారులకు జాతీయ స్థాయిలో పది అవార్డులు వచ్చాయన్నారు. నేత వృత్తిపై ఆధారపడిన 17 ఉపకులాలను ఆదుకోవడానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కళాకారులను గంటా శ్రీనివాసరావు సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, పి.వి. నరసింహం, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, నాయకులు గంటా నూకరాజు, కొప్పల ప్రభావతి, వానపల్లి లక్ష్మీ, దాసరి శ్రీనివాస్, గాడు అప్పలనాయుడు, వానపల్లి ఈశ్వరరావు, కొప్పల రమేష్, తమ్మిన సూరిబాబు, కోరాడ రమణ, కె. దామోదరరావు, మొకర అప్పలనాయుడు, పాండ్రంగి అప్పలరాజు, గండ్రెడ్డి రమేష్, దండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కులో కాంట్రాక్టు కార్మికుడు మృతి



**గాజువాక, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఎస్ఎంఎస్ టీపీ బే వద్ద ప్రమాదం జరిగి కాంట్రాక్ట్ కార్మికుడు దుర్మరణం పాలయ్యాడు. ఎస్ఎంఎస్ కె ఆర్ ఎల్ కాంట్రాక్టు వద్ద పనిచేస్తున్న సురేష్ సింగ్ (26 ) కార్మికుడు చనిపోవడం జరిగింది. యాజమాన్యం కార్మికులను తగ్గించి ఉత్పత్తిపై కేంద్రీకరించి భద్రతను పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ సీఐటీయూ భావిస్తున్నది. ఉత్పత్తిపై కేంద్రకరించి కనీసం హుక్కు సరిగా ఉందో లేదో చూసే సమయం కూడా ఇవ్వకుండా కార్మికులపై తీవ్ర పని ఒత్తిడి పెంచడం జరుగుతున్నది. ఇప్పటికే ప్లాంట్లో అనేక స్ట్రక్చర్ దెబ్బతిన్నవి. ఇప్పుడు ఈ ప్రమాదం జరిగింది కాబట్టి ఈ ప్రమాదాలకి ప్రధాన కారణం మెయింటినెన్స్ పైన, భద్రత పైన దృష్టి పెట్టకపోవడమేనని నాయకులు ఆరోపించారు. తక్షణమే యాజమాన్యం మెయింటెన్స్ మరియు భద్రతపై దృష్టి కేంద్రీకరించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

# విశాఖ ద్వారక బస్ కాంప్లెక్స్‌లో ప్రమాదం

**విశాఖపట్నం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** 25వ నెంబర్ ప్లాట్ఫారం పైకి దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు విశాఖ నుండి శ్రీకాకుళం వెళ్తున్న 925 సర్వీస్ శ్రీకాకుళం డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణికురాలి పైకి దూసుకెళ్లడం తో సంఘటన స్థలంలోనే మృతి చెందిన ఎస్. కోట కు చెందిన గేదెల ముత్యాలమ్మ (45) మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు మనవడి బారసాల కోసం కూతురు ఇంటికి వచ్చి తిరిగి వెళ్తుండగా ఆర్టీసి కాంప్లెక్స్‌లో బస్సు డీ కొని మృతి.

**బస్ ఫిట్నెస్ బాగానే ఉంది**

ఇప్పటికి 2 ట్రిప్స్ వెళ్లి వచ్చింది. డ్రైవర్‌కి ఆల్కహాల్ టెస్ట్ కూడా జరిగింది....ఆయన మద్యం సేవించి లేరు. చంద్రరావు (35) 10 ఇయర్స్ ఎక్స్పిరియన్స్....ప్రైవేట్ బేస్ లో హైర్ చేసుకున్నాం..

రీజనల్ మేనేజర్
ఆర్టీసి ద్వారక కాంప్లెక్స్



# అంధకారంలో పిఎం పాలెం

- కొన్ని రోజులుగా వెలగని వీధి లైట్లు
- చోద్యం చూస్తున్న అధికారులు



**పిఎం పాలెం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ జోన్ 2 పరిధి 6వ వార్డు పిఎం పాలెంలో గత కొద్దిరోజులుగా వీధిలైట్లు వెలగక స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. కిలోమీటర్లు మేర వీధి లైట్లు వెలకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారుతోందంటూ అందోళన చెందుతున్నారు. కార్ షెడ్ కూడలి నుంచి పిఎం పాలెం చివరి బస్టాప్ వరకు సెంట్రల్ లైటింగ్ వెలగక అస్తవ్యస్తంగా తయారైదని వాపోతున్నారు. వీధి దీపాలపై సంబంధిత సిబ్బంది పర్యవేక్షణ కరువైందని, అసలు అవి వెలుగుతున్నాయా? లేదా? అన్నది పట్టించుకోవడం లేదనీ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే పలు చోట్ల వీధి దీపాలు 24 గంటలు వెలుగుతూనే ఉండగా, కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా వెలగని పరిస్థితి ఉందనీ స్థానికులు చెబుతున్నారు. వీధి దీపాల సమస్యలపై ప్రజాప్రతినిధులు అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని వీధి లైట్లు వెలిగేల చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నగరంలో ఈట్ రైట్ క్యాంపైన్ ప్రారంభం: కేతన్‌గార్గ్



**విశాఖపట్నం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** విశాఖ నగర ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కొరకు జీవీఎంసీ ఈట్ రైట్ క్యాంపైన్ ప్రారంభించి వాటి అమలుకు 16 ప్రత్యేక షీ టీమ్స్ (శానిటేషన్ అండ్ హెల్త్ ఎన్ఫోర్స్మెంట్) లను ఏర్పాటు చేయడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నగరంలో హెూటల్స్, రెస్టారెంట్లు, బేకరీలు, వీధి ఆహార విక్రయ కేంద్రాలలో ఆహార నాణ్యత, పరిశుభ్రత పాటించకపోవడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, పలు ఆహార పదార్థాల్లో హానికరమైన రసాయనాలు వినియోగించడం వలన క్యాన్సరు, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని పూర్తిగా అరికట్టేందుకు ప్రతి జోన్ కు రెండు "షీ " టీములను ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ టీమ్ లో సహాయ వైద్యాధికారి, శానిటేషన్ సూపర్వైజర్, ఫుడ్ ఇన్స్పెక్టర్, సచివాలయం శానిటరీ కార్యదర్శి తో పాటు సచివాలయం మహిళా పోలీసు ఒక బృందం గా ఉంటారని తెలిపారు. వీరు ప్రతిరోజు కనీసం రెండు లేదా మూడు ఆహారం విక్రయించే కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి వారు వినియోగించే ఆహార పదార్థాలతో పాటు ముడి సరుకులు నాణ్యత, వంటశాల పరిశుభ్రతలను పరిశీలిస్తారని, పర్యావరణ పరిరక్షణ కొరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నందున వారు నిషేధిత ప్లాస్టిక్ ను ఉపయోగించకుండా "షీ " టీమ్ లు తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు. ఈ టీమ్ లు మొదటిసారిగా ఆహార పదార్థాలు నాణ్యత, పరిశుభ్రత మొదలైనవి ఆహార తయారు చేసే నిర్వహణకు అవగాహన కల్పిస్తారని, తరచుగా ఆహార నాణ్యత పరిశుభ్రత పాటించని వారికి అపరాధ రుసుము వసూలు చేస్తారని కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం జోన్ కు రెండు టీమ్ లు ఉన్నాయని అవసరమైతే 32 టీమ్ లను ఏర్పాటు చేసి ప్రతి జోన్ కు నాలుగు చొప్పున కేటాయిస్తామన్నారు. అందుకు ఆహార ఉత్పత్తి చేసే సంస్థలు, ప్రజలు విశాఖను పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన, ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కమిషనర్ తెలిపారు.

## నివసించదగిన నగరాల కోసం
# సమగ్ర ప్రణాళిక అవసరం

### ఏపీ క్రెడాయ్ మహిళా విభాగం సమన్వయకర్త ఎన్. మృదుల సూచన



**విశాఖపట్నం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** నివసించదగిన నగరాల నిర్మాణం కోసం సమగ్ర పట్టణ రూపకల్పన అవసరమని ఆర్కిటెక్ట్, ఏపీ క్రెడాయ్ మహిళా విభాగం సమన్వయకర్త ఎన్. మృదుల అన్నారు. క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'నివసించదగిన నగరాల నిర్మాణం – అభివృద్ధి చెందుతున్న పట్టణ జీవనశైలితో రియల్ ఎస్టేట్‌ను సమన్వయ పరచడం' అనే అంశంపై జరిగిన సాంకేతిక సమావేశంలో ఆమె ముఖ్య వక్తగా పాల్గొన్నారు.బిల్డర్లు, డెవలపర్లు, ఆర్కిటెక్ట్‌లతో మాట్లాడుతూ మృదుల, వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ, జనాభా మార్పులు రియల్ ఎస్టేట్ రంగం విధానంలో మార్పు తేవాలని సూచించారు. గ్రీన్ మొబిలిటీ, మిశ్రమ వినియోగ భవనాలు, ప్రజా ప్రదేశాల సమీకరణ వంటి అంతర్జాతీయ నమూనాలను ప్రస్తావిస్తూ, పర్యావరణ ప్రభావం తగ్గించి జీవన ప్రమాణాలు పెంచే వాతావరణ–ప్రతిఘటనగల నిర్మాణం అవసరమని నొక్కిచెప్పారు. భవిష్యత్ నగర ప్రణాళికలో స్మార్ట్ టెక్నాలజీ కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయన శ్రీనివాస్ రావు (క్రెడాయ్ ఏపీ అధ్యక్షుడు), వి. ధర్మేందర్ (క్రెడాయ్ విశాఖపట్నం చైర్మన్), బి. రాజా శ్రీనివాస్ (క్రెడాయ్ జాతీయ కన్వీనర్ – ఎమర్జింగ్ సిటీస్), టి. స్రవంతి (క్రెడాయ్ ఏపీ కార్యదర్శి) పాల్గొన్నారు.

## జీవీఎంసీ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 113 వినతులు: మేయర్



**విశాఖపట్నం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 113 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజక1

ా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 113 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 05, 2వ జోన్ కు 21, 3వ జోన్ కు 15, 4వ జోన్ కు 07, 5వ జోన్ కు 12, 6వ జోనుకు 25, 7వ జోన్ కు 03, 8వ జోన్ కు 14, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఽ% అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 08, ప్రజారోగ్య విభాగమునకు 07, పట్టణ ప్రణాళిక విభాగమునకు 67, ఇంజినీరింగు విభాగమునకు 22, యుసిడి విభాగమునకు 05 కలిపి మొత్తంగా 113 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్

## నేడు ఆర్కే బీచ్‌లో
# హర్ ఘర్ తిరంగా యాత్ర

**విశాఖపట్నం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** భారత స్వాతంత్ర్యానికి 79 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కేంద్ర పర్యాటక సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు చేపట్టిన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఉదయం 6.30 గంటల నుంచి స్థానిక బీచ్ రోడ్లో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. దీనిలో భాగంగా జాతీయ పతాకం ప్రాముఖ్యతను, స్వాతంత్ర్య పోరాటంలో, దేశ ప్రజలను సమైక్యంగా ఒక్క తాటిపై నిలిపి ఉంచడంలో జాతీయ జెండా భూమికను తెలిపే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు భారీ ఎత్తున తిరంగా యాత్ర సాగుతుందని, దీనిలో భాగంగా బైక్ ర్యాలీ ఉంటుందని చెప్పారు. థింసా, కోలాటం, భరతనాట్యం వంటి కళా రూపాల ప్రదర్శనతో తిరంగా యాత్ర జరుగుతుందన్నారు. యాత్రలో ప్రజలు, యువత భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని, అధికారులంతా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఆగస్టు 15వ తేదీన పోలీస్ పరేడ్ మైదానంలో జరగబోయే వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టర్ సోమవారం సమీక్షించారు. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. నగరంలోని పోలీస్ మైదానంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, ఇతర ప్రముఖులు ఆహ్వానితులేనని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో ఎమ్మెల్యేతో కలిసి జీవీఎంసీ కమిషనర్ విస్తృత పర్యటన



**విశాఖపట్నం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక అభివృద్ధికి పలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, పలువురు కార్పొరేటర్ల తో కలిసి 65,66,73,76,87 వార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గాజువాక లోని పలు సమస్యలను శాసనసభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకొని వచ్చారు. కొత్త గాజువాక జంక్షన్ నుండి బాల చెరువు రోడ్డు లో 40 అడుగుల నుండి 100 అడుగుల రోడ్డుగా విస్తరణ చేపట్టాలని, ఆ మార్గంలో పలుచోట్ల కాలువలు మరమ్మత్తులు ఉన్నాయని, బాబు జగజీవన్ రామ్ విగ్రహం జంక్షన్ నుండి ఉన్న100 అడుగుల రోడ్డు 140 అడుగుల రోడ్డు విస్తరణ చేపట్టడంతో పాటు సర్వీస్ రోడ్డు, అండర్ కేబుల్ వర్క్స్, సెంటర్ మీడియన్, కాలువలు ఏర్పాటు చేయాలని, 76వ వార్డులోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వలన దుర్వాసన వెదజల్లి ప్రజలు ఇబ్బంది పడుతూ అనారోగ్యానికి గురి అవుతున్నందున తగిన పరిష్కారం చేయాలని, ఆ ప్రాంతంలో ఉన్న గెడ్డలో పూడిక తీత పనులు చేపట్టాలని, 73వ వార్డులోనే ఆదర్శ గ్రౌండ్ ను అభివృద్ధి పరచాలని, 87 వార్డు వడ్లపూడి ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలని, వడ్లపూడిలో ఉన్న 4 ఎకరాల స్థలములో స్పోర్ట్స్ అరీనా గా అభివృద్ధి చేయాలని, ఎమ్.వి.వి ఎమ్.కె పార్కు పక్కన ఉన్న స్థలంలో ప్రజల కు తాగునీటికి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని శాసనసభ్యులు కమిషనర్ కు తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ స్పందిస్తూ గాజువాక జంక్షన్ నుండి బాల చెరువు రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహం వరకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు, బడ్డీలను తొలగించి ఆ రోడ్డును 40 అడుగుల నుండి 100 అడుగులు రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, ఆ ప్రాంతంలో ఉన్న కాలువలు శిథిలా వ్యవస్థలో ఉన్నందున వాటి నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం జంక్షన్ నుండి వున్న 100 అడుగుల రోడ్డు 140 అడుగుల రోడ్డు విస్తరణ, ఇరువైపులా ఫుట్పాత్తులు, అండర్ గ్రౌండ్ కేబుల్, సెంటర్ మీడియన్ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. 76వ వార్డులో గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో ఉన్న కొత్త పోర్టబుల్ కంపాక్ట్ వాహనాలను ఎందుకు వినియోగంలోకి తీసుకు రాలేదని ఆరా తీస్తూ, అవి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని, డంపింగ్ యార్డ్ లో 105 వాహనాలు ద్వారా నిత్యం వ్యర్థాలు ఎక్కడబడితే అక్కడ వేయడం వలన ఈ దుర్గంధం వెదజల్లుతుందని, అందుకు ప్రత్యేకంగా డంపింగ్ యార్డులో వాహనలు రాకపోకలకు వీలుగా ఒక రోడ్డు మార్గం అలాగే మధ్యలో చిమ్మి ఏర్పాటు చేసినట్లయితే వ్యర్థాలు ఒకచోట వేయడానికి వీలుంటుందని లేదా జీవీఎంసీ, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ ని సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన క్లోజ్డ్ డంపింగ్ యార్డ్ గా నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలని, అలాకాని యెడల డంపింగ్ యార్డును మరోచోటికి తరలించేందుకు స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న గెడ్డలోని పూడిక తీత పనులు చేపట్టాలని, అవసరమైతే గెడ్డ వద్ద ఒక మురికి నీటి శుద్ధ కర్మాగారాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావును ఆదేశించారు. 87 వార్డు వడ్లపూడి లోని ప్రధాన రహదారిలోని ఆక్రమణలు తొలగించి రహదారి అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎమ్.వి.వి ఎమ్.కె పార్కు సమీపం లో ప్రజల దాహార్తిని తీర్చేదుకు నీటి సరఫరా ప్లాంట్ ను నిర్మించడానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, మొల్లి ముత్యాలు, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, బొద్దు నరసింహ పాత్రుడు, బొండా జగన్నాథం, జీవీఎంసీ జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్ శేషాద్రి, ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి నరేష్ కుమార్, డిడిహెచ్ ఎమ్.దామోదరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రాయల్ బాబు, ఎంఆర్ఎస్ అప్పారావు, రత్నాకర్ రెడ్డి, ఏఎం ఓహెచ్ కిరణ్, ఏసిపి వెంకట్రావు, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు 96 అర్జీలు

## జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఆగష్టు 11, మేజర్ న్యూస్ :** పిజిఆర్ఎస్ కు 96 అర్జీలు అందాయి. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, డిఆర్డిఏ పిడి ఎం సుధారాణితో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ఏ ఒక్క అర్జీదారుడు అసంతృప్తి చెందకూడదని కలెక్టర్ అన్నారు. అర్జీదారుని సౌకర్యం కొరకు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో దాతల సహాయంతో ఉచిత భోజనం ఏర్పాటు చేసామని, ప్రతీ అర్జీదారుడు భోజనం చేసి వెళ్లాలని సూచించారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఈ ఉచిత భోజన కార్యక్రమంలో పాలు పంచుకోవాలని కోరారు. పార్వతీపురం మండలం తాళ్లబురిడి గ్రామానికి త్రాగునీరు సరిగ్గా రావడం లేదని, వచ్చిన నీటిలో కాలువ నీరు కలిసిపోతుందని, నీటిని తాగడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తమ గ్రామానికి త్రాగునీటి సదుపాయాన్ని అందజేయాలని, గ్రామంలో ఉన్న వారు జ్వరాలు, విరోచనాలు, ఒళ్ళు నొప్పులతో బాధపడుతున్నారని సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసి గ్రామ ప్రజలను కాపాడాలని గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు.సంగంవలస పరిధిలో గల సర్వే నంబర్ 426- 1,3 లో గల ప్రభుత్వ డి-పట్టా భూములను గత 45 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నామని వేరే వారు ఆ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని భూమిని సర్వే చేసి డి- పట్టాలు మంజూరు చేయాలని పెదబొండపల్లి గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కె మల్లిఖార్జున రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.నాగభూషణ రావు, ఆర్ బి ఎస్ కె ప్రాజెక్టు అధికారి డా టి జగన్మోహన రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి వి ఎస్ నగేష్, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా సహకార అధికారి పి శ్రీరామ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి పి లక్ష్మణ రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా.టి కనకదుర్గ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఆర్ కృష్ణ వేణి, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఇ అప్పన్న, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడండి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో గతంలో పనిచేసిన "ఆదివాసీ ఆరోగ్యం "సిబ్బంది ని నియమించి గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం అమరావతి సచివాలయం లో గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు పాలక రంజిత్ కుమార్, పల్ల సురేష్, ఆరిక చంద్ర శేఖర్ లు మాట్లాడుతూ... గురుకుల, ఏకలవ్య, కస్తూరిబా, జ్యోతి రావు పూలే విద్యా సంస్థల్లో ఏ ఎన్ ఏం లు ఉన్నారని, ఒక్క గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లోనే వైద్య సిబ్బంది లేరని వివరించారు.దీంతో ప్రతీ యేటా గిరిజన విద్యార్థులు మృతి చెందు తున్నారని వివరించారు. అలాగె పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులను కొనసాగించాలని, పాలక వర్గ సమావేశాలు ఏర్పాటు చేసి గిరిజన సంక్షేమ, ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, శ్రీ రంజని, సుభాషిణి, నిర్మల, సత్యవతి, సంతోషి పాల్గొన్నారు.




# అశుతోష్, యశ్వంత్ సేవలు ప్రశంసనీయం



**పార్వతీపురం, ఆగష్టు 11, మేజర్ న్యూస్ :** పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ గా అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ గా సి యశ్వంత్ కుమార్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. బదిలీ అయిన ఇద్దరి అధికారులను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇరువురి అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేశారని అన్నారు. ప్రతి అంశం పైన నిశితంగా చర్యలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. తమ పరిధిలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి మెరుగైన మార్గాలను అన్వేషించారని చెప్పారు. వైద్య, ఆరోగ్య, విద్యారంగాల్లో వారు ప్రత్యేకమైన చొర తీసుకున్నారని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక మాట్లాడుతూ ఇరువురి అధికారులు తమ పరిధిలో ఉత్తమ సేవలను అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కె మల్లిఖార్జున రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.నాగభూషణ రావు, ఆర్ బి ఎస్ కె ప్రాజెక్టు అధికారి డా టి జగన్మోహన రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి వి ఎస్ నగేష్, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా సహకార అధికారి పి శ్రీరామ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి పి లక్ష్మణ రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా.టి కనకదుర్గ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఆర్ కృష్ణ వేణి, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఇ అప్పన్న, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**గరుగుబిల్లి, ఆగష్టు11, మేజర్ న్యూస్:** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా సోమ వారం పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బిజెపి నాయకులు మరియు స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యా ర్థులు ర్యాలీ నిర్వహించారు.అదే విధంగా ర్యాలీ అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారం కార్యక్రమ ము జరిగింది.అనంతరం జరిగిన సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షులు సిరియాల శ్రీను వాసరావు మాట్లాడుతూ ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగుర వేయడ మే ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇది మన దేశం పట్ల మనకున్న ప్రేమ ని, ఐక్యతని తెలియ జేస్తుందన్నారు. మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ మాట్లా డుతూ ఆగస్టు 13 నుండి 15 వరకు నిర్వహించే హర్ ఘర్ తిరంగా కార్య క్రమమును నిర్వహించడం జరుగు తుందన్నారు.అదే విధంగా ఇళ్ళు, కార్యాలయాలు,వాహనాలపై త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించాలని, జాతీయ జెండాతో సెల్ఫీ తీసుకుని వారి వాట్సాప్ స్టేటస్ ల్లో పెట్టుకోవాలని కోరారు.ఈర్యాలీలో భారతీయ జన తా పార్టీ నాయకులు తుమ్మగుంట శంకర్రావు,ఉద్దవోలు సత్యనారాయ ణ, పెంట సురేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం వాహన మిత్ర పథకాన్ని ప్రకటించాలి




**పాలకొండ, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** ఆటో మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం మహిళలతో ఉచిత బస్సు పథకం ప్రారంభించక ముందే వాహన మిత్ర పథకాన్ని ప్రకటించి ప్రతి డ్రైవర్ కు 25 వేల రూపాయలు చెల్లించేలా నిర్ణయం చేయాలని ఆటో క్యాబ్ డ్రైవర్ల యూనియన్ సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణంలో ఆటో క్యాబ్ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. దుర్గగుడి సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు మీదుగా తహసీల్దార్ ఆఫీస్ వరకు కొనసాగింది. నిరసన కార్యక్రమాలు అనంతరం తాసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం అక్కడ కార్మికుల ఉద్దేశించి ఆటో క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాలరమణారావు ప్రసంగించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెడుతున్నప్పుడు దానివల్ల నష్టపోతున్న డ్రైవర్ల సంక్షేమం మరిచిపోవడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తెలిపారు. ఎన్నికల ముందు హామీ ప్రకారం డ్రైవర్ల అందరికీ వాహన మిత్ర పథకం అమలుచేసి 25 000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల మెడకు గురుతాడు లావు ఉన్న జీవో నెంబర్ 21 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు. ఆటోలు క్యాబుల కొనుగోలు కోసం ప్రస్తుతం డ్రైవర్లకు ఉన్న అప్పులు ప్రైవేట్ ఫైనాన్స్ లు బ్యాంకు అప్పులు తీర్చడానికి వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం ఇప్పించాలని డిమాండ్ చేశారు. మ్యాక్సీ క్యాబ్ల చలానా విధానంలో ఎవరు ఇబ్బందులు కలుగుతున్నాయని లైఫ్ టాక్స్ అమలు చేసి ప్రస్తుతం ఉన్న గ్రీన్ క్యాష్ ప్రధాన రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు కాదా రాము కార్మికుల ఉద్దేశించి ప్రసంగించారు. పి రాజశేఖర్, పి మహేష్, పి రాము ,ఎన్ సుదర్శన రావు, ఎస్ కామేష్ ,సంఘమేషు ,ఎన్ రాంబాబు, కే ఎరకరావు ,సతీష్ డి దుర్గారావు, వేణు ,శ్రీనివాసు కార్మికులు పాల్గొన్నారు.

# పాలకొండ సబ్ కలెక్టర్లుగా పవర్ స్వప్నిల్ జగన్నాథ్



**పాలకొండ, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** పాలకొండ సబ్ కలెక్టర్ గా పవర్ స్వప్నిల్ జగన్నాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబికను మర్యాద పూర్వకంగా కలిశారు. సబ్ కలెక్టర్ 2023 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి పవర్ తమ శిక్షణ పూర్తి చేసుకొని నూతనంగా పోస్టింగులను పొందారు.

# ఘనంగా జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి చతుర్ధ వార్షికోత్సవం



**పార్వతీపురం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** స్థానిక ఏపీ ఎన్జీఓ హోమ్ లో జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి చతుర్ధ వార్షికోత్సవంని ఘనంగా నిర్వహించారు. పార్వతీపురం అధ్యక్షులు గంటేడ సోమేశ్వరరావు అధ్యక్షతన అమ్మ నిత్యాన్న ప్రసాద వితరణ కార్యక్రమం చతుర్ధ వార్షికోత్సవం జరగగా, జిల్లెళ్ళమూడి అమ్మ భక్తులు,విశ్వజనని పరిషత్ టెంపుల్ ట్రస్ట్ గౌరవ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త(హైదరాబాద్) శ్రీ వి.ధర్మసూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాల్గొని జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి గత నాలుగు సంవత్సరాలుగా నిర్విఘ్నంగా ప్రభుత్వ ఆసుపత్రివద్ద అన్నప్రసాద వితరణ చేయడం సామాన్యవిషయం కాదని,అమ్మపైనగల వీరిఅపారమైన నమ్మకమే దీనికి కారణమని ప్రశంసిస్తూ జిల్లెళ్ళమూడి అమ్మతోగల తన అద్భుతమైన,అనుభవాలను,అమ్మ మహిమలను సభకు ఎంతో చక్కగా వివరించారు.ఆధ్యాత్మిక జీవితమే మనిషిని ఆనందమయమని, ఆరోగ్యమయం చేస్తుందని మనమంతా అమ్మ నామస్మరణలో ధన్యులం కావలని చెప్పారు.ఆనంతరం స్వయంగా ఆసుపత్రి ప్రాంగణంలో అన్నార్తులకు ఎంతో ప్రేమగా అమ్మ అన్న ప్రసాదం అందించి..ఆవరణలో అమ్మ ప్రసాదంగా ఒక రావి మొక్కను కూడా నాటారు.సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖకథారచయిత గంటేడ గౌరునాయుడు మాట్లాడుతూ ఇది పార్వతీపురంలో జరుగుతున్న ఒక అద్భుత కార్యక్రమమని, ఇది కలకాలం కొనసాగాలని,కొనసాగుతుందని,అమ్మ కుటుంబం పార్వతీపురం సభ్యులు ధన్యులని చెబుతూ ఆశీర్వాదం అందించారు.ఈకార్యక్రమంలో పట్టణ ప్రముఖులు,విశాఖపట్నం, విజయనగరం,యస్.కోట,పాలకొండ,రాజాం,శ్రీకాకుళం మొదలైన అనేక ప్రాంతాల నుండి జిల్లెళ్ళమూడి కళాశాల పూర్వ విద్యార్థులు,అమ్మ భక్తులు,అమ్మ కుటుంబం పార్వతీపురం సభ్యులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యంగా ఈసభలో జిల్లెళ్ళమూడి కళాశాల పూర్వ విద్యార్థి, నంది అవార్డు గ్రహీత,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేత 2025వ సంవత్సరపు కళారత్న పురస్కారం పొందిన డా.దామోదర గణపతిరావుకి జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి తరఫున ఘనసన్మానం చేశారు. ఈప్రాంతంలో పుట్టి కొమరాడ మండలం వన్నాం గ్రామస్థుడనైన నాకు జానపద కళారత్నగా నిలబెట్టిన ఈభూమిని,నామాతృసంస్థ జిల్లెళ్ళమూడిని ,అమ్మ కుటుంబం పార్వతీపురం సభ్యులను ఎన్నటికీ మరిచిపోనని చెబుతూ వారి అద్భుత గానంతో జానపదగీతాలని వినిపించి అందరినీ మైమరిపించారు. సభలో ఏపీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి.జగన్నాథంనాయుడు, టి.సత్యన్నారాయణ,. అమ్మ దివ్య ఆశీస్సులతో కార్యక్రమాన్ని నిరాటకముగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలోసభ్యులు గంటేడ చిన్నమునాయుడు, బడే శ్రీరాములు, బల్ల అడవినాయుడు, శ్రీరామ్మూర్తి నాయుడు, దాలినాయుడు, శీలంకి త్రినాధరావు, పి చిన్నమునాయుడు, జి అప్పలరాజు, ఏ సర్వేశ్వరరావు, బి సత్యనారాయణ, డి గణపతి రావు, బి గౌరినాయుడు, పైడిరాజు, జగన్నాథం నాయుడు, త్రినాధ రావు, కృష్ణారావు పాల్గొన్నారు.

## పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయున్నీ నియమించాలి




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, దుడ్డుఖల్లు పంచాయతీ కొత్తవలస గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయుడిని తక్షణమే నియమించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. సోమవారం పాఠశాల ముందు యువజన నాయకులు నిమ్మక ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థుల విద్యా ప్రగతి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే పాఠశాలలో నాలుగో తరగతి వరకు తరగతులు కొనసాగించాలని, ఐదో తరగతికి అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన నాలుగో తరగతి విద్యార్థులు ప్రతిరోజూ రెండు కిలోమీటర్లు నడిచి పక్క గ్రామమైన దుడ్డుఖల్‌కు వెళ్ళి చదువుకోవాల్సి వస్తోందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిమ్మక కంశాలమ్మ, కద్రక రాంబాబు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ ప్రధానకార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి



**పార్వతీపురం, ఆగస్టు 11, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారులి. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తంలి 05 లి ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ సుధాకర్, ఎస్సై ఫ్రక్రుద్దిన్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన



**సీతానగరం ఆగస్టు 11, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తప్పని సరిగా హెల్మెట్ దరిస్తే ప్రమాదాలు జరిగే సమయంలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని సబ్ ఇన్స్పెక్టర్ ఎం రాజేష్ అన్నారు.మండల గుచ్చిమిలో హెల్మెట్ వాడకంపై ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ హెల్మెట్ పెట్టుకున్న అనం తరం హెల్మెట్ కు ఉన్న క్లిప్పును కచ్చితంగా ఉపయోగించాలని అటువంటప్పుడే రోడ్డు ప్రమాదాల నుండి సురక్షితంగా బయట పడవచ్చని .రహదారి ప్రమాదాలకు ప్రధానంగా నిర్లక్ష్యం, అతివేగం, అజాగ్రత్తగా,వాహనాలు నడపడం వల్లే జరుగు తున్నాయని .ద్విచక్ర వాహన చోదకులు జాగ్రత్తగా వాహనాలు నడిపి వారి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని .అదే విధంగా మోటార్ వెహికల్ చట్టంలోని నిబంధనలను కచ్చితంగా పాటించాలని అలాగే వాహనాలకు సంబంధించి నియమ నిబంధనలకు సంబంధించి అన్ని పత్రాలను అందుబాటులో ఉంచుకొని ప్రయాణాలు చేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో పలువురు సిబ్బంది,వాహన చోదకులు పాల్గొన్నారు.

## నేడే జాతీయ నులి పురుగుల దినోత్సవం



**రామభద్రపురం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** జాతీయ నూలు పురుగులు దినోత్సవ సందర్భంగా మండలంలో అన్ని గ్రామ పంచాయతీలో ఆశా వర్కర్లు ఏఎన్ఆర్ ద్వారా ప్రతి ఇంటికి నులి పురుగులు టాబ్లెట్స్ సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరికి పంపిణీ చేయడం జరుగుతుందనిఆరిక తోట ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్అపర్ణ తెలిపారు ఈరోజువేయలేనట్టు వాళ్ళు నెల 30వ తేదీన టాబ్లెట్స్ వేసుకోవాలని ఆమె సూచించారు సంవత్సరానికి రెండుసార్లు ఈ టాబ్లెట్ పంపిణీ చేయడం జరుగుతుందని ఈ టాబ్లెట్ వేయడం వల్ల ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జ్వరాలు తగ్గుముఖం పట్టాయని అన్నారు మా యొక్క ఆసుపత్రి 24 గంటలు సిబ్బందిఅందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు.

## ముగ్గురు విద్యార్థులకు గంటేడ చిన్నమ్మలు పురస్కారాలు అందజేత



**కోమరాడ, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** మండలంలోని ముగ్గురు విద్యార్థులకు గంటేడ చిన్నమ్మలు పురస్కారములు అందజేసినట్లు ట్రస్ట్ చైర్మన్ గంటేడ సోమేశ్వరరావు తెలిపారు.2025 మార్చిలో జరిగిన పదోతరగతిలో మండలంలో అత్యధిక మార్కులు సాధించిన కోటిపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కె లోకేష్ కు,ఉలిపిరి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థిని హిమరిక భవానికు, దళాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వడ్డీ హారికలకు, గంటేడ చిన్నమ్మలు ప్రతిభా పురస్కారములు క్రింద క్యాష్ అవార్డుఒక్కొకరికి 2వేల రూపాయలు, షీల్డ్, సర్టిఫికెట్లు. బట్టలను ఇవ్వడమైనదని తెలిపారు. గంటేడ చిన్నమ్మలు స్మారక ప్రతిభా పురస్కారంను గత ఐదుసంవత్సరాలుగా ఇస్తున్నట్లు తెలిపారు.మండలంలో ప్రధమ స్థానం సాధించిన విద్యార్థికి, తాను పదవీ విరమణ చేసిన ఉలిపిరిలో పదో తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థికి, తన స్వగ్రామం దళాయిపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు ప్రతిఏటా ఈపురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రముఖకథారచయిత గంటేడ గౌరునాయుడు, గంటేడ చిన్నమునాయుడు, అమ్మా సేవాసమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అడ్వైజరీ కమిటీ ఏర్పాటుతో కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు: చిన్నారావు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీని (ఎఐసిసి ) అధిష్టానంఏర్పాటు చేస్తూ రాష్ట్రపార్టీ ఇంచార్జి బి. మాణిక్యం ఠాగూర్ కమిటీ చైర్మన్ గా రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మతో సహా 24 మందిని సభ్యులుగా నియమించటం పట్ల కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో- ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఇందులో పార్టీ సీనియర్ నేతలైన మాజీ కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు అయిన ఎం.ఎం పల్లంరాజు, జే.డి శీలం, ఎన్.రఘు వీరారెడ్డి, కొప్పుల రాజు, గిడుగు రుద్రరాజు, మస్తాన్ వలీ, కేవిపి రామచంద్రారావు, చింతా మోహన్, కే.బాపిరాజు, జీ.వి హర్ష కుమార్, ఎన్.తులసి రెడ్డి, కిల్లి కృపారాణి మున్నగు సమర్థవంతమైన నాయకులు ఉండడం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి శుభపరిణామముగా పేర్కొన్నారు.కాగా, ఇందుకు తగ్గట్టు కాంగ్రెస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా కేంద్ర మాజీమంత్రి జె.డి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ వంటి సుశిక్షితులైన నాయక గణాన్ని నియమించటం మూలంగా ఏపీలో కాంగ్రెస్ పార్టీ అనతి కాలంలోనే పునర్వైభవాన్ని సంతరించుకోనున్నట్లు చిన్నారావు ఆశాభావం వ్యక్తీకరించారు.

## ఆగస్టు 15 వరకు వికే ట్రస్ట్ ఉపకారవేతన దరఖాస్తు గడువు



**బాడంగి, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** వసుదైక కుటుంబం యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ మరియు క్రిజీబీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో బాలికా విద్యాభివృద్ధికి విశేష అవకాశాలు కల్పిస్తున్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన తల్లిదండ్రులు లేని ప్రభుత్వ పాఠశాలల 8, 9, 10 తరగతులలో చదువుతున్న విద్యార్థినులకు నెలకు 1,000 చొప్పున, వారు డిగ్రీ పూర్తి చేసేవరకు ఉపకారవేతనం అందించనున్నారు.అభ్యర్థులు దరఖాస్తులను సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా ఆగస్టు 15లోగా సమర్పించాల్సిందిగా బాడంగి జడ్పీ పాఠశాల స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ కొల్లి ఈశ్వరరావు సోమవారం విలేకరులకు తెలిపారు. అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు

## బయో రిసోర్స్ కేంద్రాలు బలోపేతం కావాలి

### ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు శ్రావణ్ కుమార్ నాయుడు



**గరుగుబిల్లి, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** బయో రిసోర్స్ కేంద్రాలు బలోపేతం కావాలని పార్వతీపురం మన్యం జిల్లా పరికృత వ్యవసాయ ప్రబంధకులు ఎం శ్రావణ్ కుమార్ నాయుడు అన్నారు. మండల పరిధి లోని తోటపల్లి జట్టు ట్రస్ట్ నూతన కార్యాలయంలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా లకు చెందిన దాదాపు 40 మంది బయో రిసోర్స్ కేంద్రాల యజమానులు మరియు రైతులకు పలు అంశాలపై సోమవారం నుంచి నాలుగు రోజులు పాటు నిర్వహి స్తున్న శిక్షణ కార్యక్రమంను జట్టు ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈసందర్భంగా డాక్టర్ డొల్లు పారినాయుడు అధ్యక్ష తన జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు ఎం శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ నిరంతర పంటలు , నిరంతర ఆదాయం, నిరం తర ఆరోగ్యం పొందాలంటే బయో రిసోర్స్ కేంద్రాల పాత్ర ప్రముఖమైన దని పేర్కొన్నారు.ప్రకృతి వ్యవసా యం చేస్తున్న రైతులకు ప్రతీ రోజు అందుబాటులో రిసోర్స్ కేంద్రాలులో అన్ని రకాల జీవామృతాలు, కషా యాలు, ద్రావణాలు,టానిక్ లు, పంచగవ్య, వ్యవసాయ పనిముట్లు మరియు ఇతర రకాలు అందుబాటు లో ఉండి సరసమైన ధరలకు లభ్య మైనచో రైతులు సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందన్నారు. పూర్తి విస్తీర్ణంలో ప్రకృతి సాగు ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించు కుని ఇటు ఉత్పత్తిదారులకు అటు వినియోగదారులకు బహుళ ప్రయో జనం కలగడంతో పాటు ఆనందకర మైన జీవితాలు పొందడం జరుగు తుందన్నారు.బయో రిసోర్స్ కేంద్రా లు బలోపేతం అయినచో స్థానిక మరియు పరిసర గ్రామ రైతులు సీజన్ ల వారీగా పంటలు పండించు కుని ఆర్థికంగా అభివృద్ధి చెందదాని కి అవకాశం కలుగుతుందన్నారు. జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ పారినాయుడు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడానికి రిసోర్స్ కేంద్రాలులో పూర్తిస్థాయిలో వనరులు అందుబాటులో ఉన్న ఎడల రైతులు వారి యొక్క పూర్తిస్థాయి విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం సాగు చేయ దానికి అవకాశం కలుగుతుందన్నా రు.అదేవిధంగా ఈశిక్షణలో నేర్చు కున్న అంశాలు వారిగా కేంద్రాలలో మరియు రైతులతో ఆచరించేటట్లు చేయాలని డాక్టర్ పారినాయుడు సూచించారు.ఈకార్యక్రమంలో స్టేట్ కన్సల్టెంట్ ప్రవీణ్ కుమార్, రమా ప్రభ ,ఎన్ ఎఫ్ ఏ ,ట్రైనర్ లు సిహెచ్ రవికుమార్, బి శంకర్రావు, గొల్లు అన్నపూర్ణ, పాపారావు,మాస్టర్ ట్రైనర్లు, రైతులు, పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు వాడకం వల్ల యువతకు అనేక రుగ్మతలు



**సీతానగరం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** మాదక ద్రవ్యాలు వాడకం వల్ల యువకులకు అనేక రుగ్మతలు కోని తెర్చుకుంటున్నారని ఎస్ ఐ ఎం రాజేష్ అన్నారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో పై అధికారుల ఆదేశాల మేరకు మరిపివలస జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో మాదకద్రవ్య నిర్మూలన లో భాగంగా విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల ప్రజలు ముఖ్యంగా దేశానికి వెన్నుముక అయినటువంటి యువత వీటికి అలవాటు పడి అవి లేకపోతే జీవితమే లేదని అన్నట్టుగా తయారవుతారని అంతేకాకుండా యువతకు అనేక ఆశలు కల్పించే మాదకద్రవ్య రవాణాకు వేరే ప్రశ్నలనే దీనిపై యువత అప్రమత్తంగా ఉండాలని మాదక ద్రవ్యాలు వాడడం వల్ల వచ్చే అనర్థాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం పాఠశాల విద్యార్థులతో పాటు అధ్యాపకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కులను హరించే ఉత్తర్వులు రద్దు చేయాలి

### ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్, ఆదివాసి గిరిజన సంఘం, సిఐటియు, యువజన సంఘం డిమాండ్




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** పాఠశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డు పాఠశాల ఆవరణలోకి విద్యార్థి సంఘాల అనుమతి నిరాకరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని పలు సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం గుమ్మలక్ష్మీపురం ఏపీ గిరిజన సంఘం భవనంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకువచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. రాజకీయ పార్టీలకు విద్యార్థిసంఘాలకు, ప్రజా సంఘాల వ్యత్యాసం ఉందని, రెండింటిని ఒకే కాటిన కట్టడం మంచిది కాదని అన్నారు. విద్యార్థి సంఘాలు విద్యార్థుల హక్కులకై నినదిస్తాయని తెలిపారు. ఎన్ఈపిలో భాగంగా విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఉన్నాయని తెలిపారు. గతం నుండి విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు గొంతు నులుమేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటికి ఇప్పటి వరకూ వ్యతిరేకిస్తూ విద్యార్థి ఉద్యమాలు నిర్వహించామని, వాటిని కొనసాగిస్తామని వెంటనే ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. గతంలో టిడిపి ప్రతిపక్షంలో ఉన్నసమయంలో నారా లోకేష్ విద్యార్థి సంఘాలను పిలిచి సమస్యలను విని మీరు గట్టిగా పోరాడండి అంటూ అందరిని ప్రోత్సహించారని, అధికారంలోకి వచ్చాక వెంటనే విద్యార్థి సంఘాలపై ఇటువంటి నిబంధనలు విధించడం మాట మార్చడమే అని తెలిపారు. తక్షణమే ఈ ఉత్తర్వులను రద్దు చేయకపోతే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే ఆశ్రమ పాఠశాలలో, సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులు అనారోగ్యంతో మరణిస్తుంటే ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదనీ విద్యార్థులు ఆరోగ్యం పట్ల బాధ్యత వహించే వాళ్ళు లేకపోవడం వల్లే ఇలా మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తను బాధ్యత స్వీకరించిన తర్వాత మొదటి సంతకం గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంల నియామకాలు పై సంతకం పెట్టారని కానీ, ఇంతవరకు నియమించకపోవడం బాధాకరమని, తక్షణమే ఏఎన్ఎం లను నియమించాలని డిమాండ్ చేస్తారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి. అనిల్, మండల కార్యదర్శి ఏ. గంగారావు, యుటిఎఫ్ మండల కార్యదర్శి పి. శంకర్రావు, మూటక చలపతి రావు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కోశాధికారి ఎం. రమణ, సిఐటియు మండల సభ్యులు సన్యాసిరావు, యువజన సంఘం నాయకులు బి.రమేష్ పాల్గొన్నారు.

## పారా స్పోర్ట్స్‌లో దివ్యాంగ విద్యార్థి విజయకేతనం




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** దివ్యాంగ విద్యా ర్థులకు నిర్వహించిన రాష్ట్రస్థాయి పారా స్పోర్ట్స్ లో గుమ్మలక్ష్మీపురం మండలం, దుడ్డుఖళ్ళు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి కిల్లక సమీర్ విజయకేతనం ఎగురవేశాడు. సమీర్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువు తున్నాడు. ఇటీవల జిల్లాస్థాయిలో ఎంపిక కాబడి ఆగస్టు 9న విశాఖపట్నంలో జరిగిన పారా స్పోర్ట్స్ లో మూడు విభాగాలలో అనగా జావిలిన్ త్రో( గోల్డ్ ),లాంగ్ జంప్(సిల్వర్),100 మీటర్లు రన్నింగ్(సిల్వర్).లో పాల్గొని రాష్ట్రస్థాయిలో పతకాలను సంపాదించాడు. త్వరలో జరగబోయే జాతీయస్థాయికి అర్హత సంపాదించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్రావు తెలిపారు. సమీర్ రాష్ట్రస్థాయిలో పథకాలు సంపాదించిన మేరకు త్వరలో నిర్వహించనున్న జాతీయ స్థాయిలో కూడా ప్రతిభా కనబరిచే పాఠశాలకు జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకో వస్తాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శంకర్రావు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.సురేష్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## నేడు డీవార్మింగ్ డే కార్యక్రమం

### వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి,ఆగస్టు 11, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లో మంగళవారం నిర్వహించనున్న డీ వార్మింగ్ డే కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడించారు. మండల కేంద్రం లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలలోని పాఠశాలలు అంగన్వా డీ కేంద్రాలలో దాదాపు 3154 మంది పిల్లలు మరియు విద్యార్థులకు డి వార్మింగ్ డే కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నివారణకు ఆల్బండ జోల్ మాత్రలు వేయనున్నామని పేర్కొన్నారు.జాతీయ నులి పురుగు లు నిర్మూలన కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నామన్నారు.ఆయా శాఖల అధికారుల సమన్వయంతో డీ వార్మింగ్ డే కార్యక్రమాన్ని విజయ వంతం చేయనున్నామని డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యంగా సంవత్సరము నుండి 19 సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రాలలో పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నా రు.1 నుండి 2 సం పిల్లలకి సగం మాత్ర పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాలి,2 నుండి 3 సం పిల్లలకి పూర్తి మాత్ర పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాల న్నారు.3 నుండి 19 సంవ త్సరాల వరకు పూర్తి మాత్ర బాగా నమలాల న్నారు.పిల్లల్లో నులిపురు గులు వల్ల రక్తహీనత, పోషకాల లోపం,ఆకలి మందగించడం, కడుపు నొప్పి,వాంతులు,వికారం,విరేచనాలు,బరువు తగ్గడం సమస్యలు ప్రబలు తాయ న్నారు.అదేవిధంగా చేతులు పరిశుభ్రతపై అవగాహన కల్పించ డం జరుగుతుందని డాక్టర్ తిరుమల ప్రసాద్ తెలిపారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం

### ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు సరఫరా నిలుపుదల



**గరుగుబిల్లి, ఆగస్టు 11,మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు గరుగుబిల్లి మండల కేంద్రంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని సీతారాంపురం, ఉల్లిభద్ర, కొంకడివరం, రాయిందొరవలస, సన్యాసిరాజుపేట, గ్రామాలకు మంగళవారం విద్యుత్తు సరఫరా నిలుపు దల చేయనున్నారు. సీతారాంపురం, ఉల్లిభద్ర, కొంకడివరం,సన్యాసి రాజుపేట, రాయిందొరవలస గ్రామ పంచాయతీల పరిధిలో వ్యవసాయ విద్యుత్తు మోటార్లకు మరియు గ్రామాలకు ప్రస్తుతం సరఫరా అవు తున్న విద్యుత్తు లైన్ లను సపరేట్ చేయనున్న నేపథ్యంలో మంగళ వారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు లైను పనులు కారణంగా విద్యుత్తు సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు వెల్లడించా రు. నిర్వహణ పనులు కారణంగా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియోగ దారులు ఈవిషయంను గమనిం చాలని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాస నాయుడు తెలిపారు.

## జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగరవేయాలి

### మున్సిపల్ కమిషనర్ రత్నకుమార్




**పాచిపెంట/ సాలూరు, 11, మేజర్ న్యూస్:** ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగర వెయ్యాలని సాలూరు మున్సిపల్ కమిషనర్ టి టి రత్నకుమార్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచనల మేరకు మున్సిపల్ కమిషనర్ రత్నకుమార్, మున్సిపల్ డి ఈ, బి.వి ప్రసాద్ రావు మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్. బాలకృష్ణ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" అనేది భారతదేశంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ప్రతి ఇంటిలో ఎగురవేయడానికి ఒక ప్రచార యాత్రగా సిబ్బందితో ర్యాలీని నిర్వహించి స్థానిక పురపాలక సంఘ కార్యాలయం నుండి పట్టణ ప్రధాన కూడలి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. ఇది "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" లో భాగంగా, ప్రజలలో దేశభక్తిని పెంపొందించడం మరియు జాతీయ జెండాతో వారి సంబంధాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రచారం ప్రజలలో దేశభక్తి భావనను పెంచుతుంది మరియు జాతీయ జెండా పట్ల గౌరవాన్ని , దేశభక్తిని పెంపొందిస్తుంది. లి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మరింత ఉత్సాహంగా జరుపుకోవడానికి మరియు దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటాన్ని స్మరించుకోవడానికి ఇది ఒక మార్గం. వ్యక్తిగత సంబంధాన్ని బలోపేతం చేయడం జాతీయ జెండాతో వ్యక్తిగత సంబంధాన్ని పెంపొందించుకోవడానికి మరియు దేశ నిర్మాణం పట్ల నిబద్ధతను చూపించడానికి ఈ ప్రచారం ఒక అవకాశం. మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే మనకి స్వతంత్రం తెచ్చిన స్వతంత్ర సమర యోధుల కృషి కావున వారి విగ్రహాలు కడిగి శుభ్రపరచడం వారి చిత్రపటాలకు నివాళులర్పించడం మరియు వారి గురించి మన తర్వాత వచ్చిన తరానికి వారి గొప్పతనం విశిష్టత గురించి తెలియపరచడం అదేవిధంగా మనమందరం సమిష్టి కృషితో దేశాన్ని గుర్తుచేసుకోవడం గూర్చి "హర్ ఘర్ తిరంగా" ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరూ కలిసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటూ దేశం పట్ల ఐక్యతను చాటుకుంటారు. ప్రజలలో అవగాహన: ఈ ప్రచారం ప్రజలకు జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతను మరియు దాని పట్ల గౌరవాన్ని పెంచుతుంది. కావున ప్రజలందరూ జాతీయ జెండాను తమ ఇంటిపై ఎగరవేయాలని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**కురుపాం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** కురుపాం మండల కేంద్రం లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం. కుమారస్వామి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతి గౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు మన దేశాన్ని మన జెండాన్ని గౌరవాన్ని నిలబెట్టు దేశభక్తి కలిగివుండాలన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వన్ సెకండ్ టు ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఏ రామ్మోహన్ ఎం రమేష్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**పాచిపెంట / సాలూరు, జూలై 11, మేజర్ న్యూస్ :** సాలూరు పట్టణంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న వంద పడకల ఆసుపత్రిని సోమవారం గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగి, నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తవ్వాలని కాంట్రాక్టర్‌ను మంత్రివర్యులు ఆదేశించారు. ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు అందించడంలో ఈ హాస్పిటల్ కీలక పాత్ర పోషించనుందని, కాబట్టి నాణ్యత, సదుపాయాలు, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. తదుపరి, మున్సిపల్ అధికారులు మరియు మండల రెవెన్యూ అధికారులతో మంత్రివర్యులు సమావేశమై, హాస్పిటల్ పరిసరాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల మరమ్మతులు, డ్రైనేజ్ సౌకర్యాలు, నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు అందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, త్వరలోనే ఈ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రివర్యులు సూచించారు.

## ఉపాధి నిధులతో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీలు



**గరుగుబిల్లి,ఆగస్టు 11,మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబం ధించి సామాజిక తనిఖీలను నిర్వ హించడం జరుగుతుందని సామాజిక తనిఖీ విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపునాయుడు వెల్ల డించారు.మండల పరిధిలోని సంతో షపురం గ్రామ పంచాయతీలో పరిధి లోని పార్వతీ పురం-పాలకొండ ఆర్ అండ్ బి రహదారి నుండి పిట్టల మెట్ట గ్రామం వరకు చేపట్టిన తారు రోడ్డు, సిమెంట్ రహదారుల నాణ్యత ను పరిశీలించడంతో పాటు నిర్దేశించి న కొలతలు ప్రకారం పనులు నిర్వ హించారా లేదా అనే విషయమును పరిశీలించారు.అనంతరం ఎస్ ఆర్ పి పున్నపునాయుడు మాట్లాడుతూ సామాజిక తనిఖీల్లో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన చెరువుల అభివృద్ధి పను లు, మామిడి తోటల్లో నీరు నిల్వ ఉండేలా నిర్మాణం చేపట్టి న ఫారం పాండ్స్ పనులను డి ఆర్ పి లు, గ్రామస్థాయి సామాజిక కార్యకర్త లు ప్రస్తుతం గ్రామ పంచాయతీల పరిధి లో సామాజిక తనిఖీలను పూర్తయిన మేరకు ప్రజా ప్రతి నిధుల సమక్షంలో గ్రామ సభలు పూర్తి చేయడం జరు గుతుందన్నారు.గ్రామ పంచాయతీ ల్లో గత ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు గ్రామ పంచాయతీల్లో మహా త్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల తో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహించడం జరుగు తుందన్నారు.గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈఏడాది మార్చి 31వ తేదీ వరకు జరిగిన దాదాపు 20 కోట్ల 7 లక్షల 46 వేల 472 రూపాయలతో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహిస్తు న్నామని ఈసందర్భంగా ఎస్ ఆర్ పి పున్నపునాయుడు తెలిపారు.ఇప్ప టివరకు మండల పరిధిలో 18 విడత లు సామాజిక తనిఖీలు నిర్వహించ డం జరిగిందని ప్రస్తుతం 19 విడత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామస్థాయిలో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల పై సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ సభలను నిర్వహిం చడం జరుగుతుందన్నారు.గ్రామ పంచాయతీల్లో చేపట్టిన సామాజిక తనిఖీలుపై గ్రామ సభలు పూర్తయిన అనంతరం మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమంను ప్రజాప్రతినిధులు అధి కారుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్ ఆర్ పి పున్నపు నాయుడు పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో మన్యం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు

### జిల్లా ప్రకృతి వ్యవసాయ డిపిఎం ఎం శ్రావణ్ కుమార్ నాయుడు



**గరుగుబిల్లి, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయం ద్వారా రాష్ట్రంలో పార్వతీపురం మన్యం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రభందకులు ఎం శ్రావణ్ కుమార్ నాయుడు వెల్లడించారు. మండల పరిధిలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ నూతన కార్యాలయ ప్రాంగణం లో కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జిలతో జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు అధ్యక్షతన బయో గ్రామాలపై సమీక్ష సమావేశమును నిర్వహించారు. ఈసందర్భంగా ప్రకృతి వ్యవసాయ ప్రభందకులు శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వ అనుబంధ శాఖ అయినటువంటి నీతి అయోగ్ మన్యం జిల్లాను ప్రకృతి వ్యవసాయ ఆశాజనక జిల్లాగా ఎంపిక చేయడం గర్వకారణంగా ఉందని ఇందుకు ప్రతి ప్రకృతి వ్యవసాయ కార్యకర్త రైతులకు అందుబాటులో ఉంటూ వారు ప్రకృతికి హాని చేసే వివిధమైన విష పదార్థాలు ఉపయోగించకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. సహజ పంటలు పండించుకుని ప్రకృతిని భూమాతను సకల జీవ రాశులను అందరి ఆరోగ్యాలను కాపాడవలసిన అవసరం ఉంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఆనందకరమైన విషయ మని తెలిపారు. గుమ్మలక్ష్మీపురం మండలమును మోడల్ మండలం గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అధిక గ్రామాలను బయో గ్రామాలుగా మార్చడానికి ప్రణాళిక లు తయారుచేసి అందరి సహకారం తో ఆచరించేందుకు ప్రయత్నం చేయ డం జరుగుతుందన్నారు. ఈసమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ డి పారినాయుడు మాట్లాడు తూ గతంలో 2018 సంవత్సరంలో కురుపాం మండలంలోని కొండబారి డి గ్రామంలోని మొత్తం 72 మంది రైతులు వారి యొక్క పూర్తి విస్తీర్ణం 242 ఎకరాలలో వివిధమైన రసాయ నిక ఎరువులు,పురుగుమందులు వాడకుండా సహజంగా లభించే వనరులను, నవధాన్యాలను,జీవా మృతాలను ఉపయోగించుకుని పంటలు పండించుకోవడం జరిగింద న్నారు. ఈనేపథ్యంలో ఆగ్రామమును అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ బి రాజ శేఖర్ రాష్ట్రంలో మొట్ట మొదటి బయో గ్రామంగా ప్రకటించారని అదే విధంగా ఆదర్శంగా తీసుకుని మిగ తా గ్రామాలను బయో గ్రామాలుగా మార్చడానికి ప్రకృతి వ్యవసాయ విభాగంతో పాటు జట్టు ట్రస్టు విశేష మైన కృషి చేసిందన్నారు. ఈకార్య క్రమంలో జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ ప్రహరాజ్, స్టేట్ కన్సల్టెంట్ రమాప్రభ, ప్రవీణ్ కుమార్, సిలబస్ కన్సల్టెంట్ టి శివాజీ, జట్టు సిబ్బంది మార్కొండ నూకనాయుడు, గొళ్ళ ము రళీమోహన్ ,మరడాన గౌరీశంకర రావు,యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నా రు.

## బొబ్బిలి నియోజకవర్గాన్ని పార్వతీపురం మన్యం జిల్లాలో చేర్చాలి



**బొబ్బిలి, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గాన్ని ప్రక్కన ఉన్న పార్వతీపురం మన్యం జిల్లాలో చేర్చాలని బొబ్బిలి బార్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు బొబ్బిలి బార్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు ఇతర న్యాయవాదులు బొబ్బిలి కోర్టు ప్రాంగణంలో సోమవారం ఉదయం 10 గంటల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. ఆనందరావు మాట్లాడుతూ జిల్లాల పునర్వ్యవస్థీకరణ లో భాగంగా బొబ్బిలి శాసనసభ నియోజకవర్గాన్ని బొబ్బిలి ప్రాంతానికి దగ్గరలో ఉన్న పార్వతీపురం మన్యం జిల్లాలో కలపాలని తద్వారా బొబ్బిలి ప్రజలకు ఉపయోగాలు మరియు అభివృద్ధి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రసాద్,కండాపు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగాపై అవగాహన ర్యాలీ



బాడంగి, ఆగస్టు 11, మేజర్ న్యూస్: 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన పెంపునకు సోమవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో బాడంగి మండలంలో బైక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాడంగి, ఆనవరం తదితర గ్రామాలలో ప్రాదేశిక ప్రజలు, విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.ర్యాలీలో పాల్గొన్న వారు చేతుల్లో జాతీయ పతాకాలు పట్టుకొని దేశభక్తి నినాదాలు చేశారు. అంతేకాకుండా ఎంపీడీవో సెల్ఫీ స్టిక్ తో అవగాహన కల్పించారు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని సందేశం ఆయన అందజేశారు.దేశాభిమానం పెంపొందించడంలో పతాకం ప్రాధాన్యతను ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడుస్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, సామాజిక సేవకులుపాల్గొన్నారు

## వంగర కేజీబీవికి రాష్ట్ర స్థాయి అవార్డు

### జిల్లాకు దక్కిన గౌరవం.. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



విజయనగరం, ఆగస్టు 11, మేజర్ న్యూస్: రాష్ట్ర స్థాయి లో వంగర కే.జి.బి.వి కి ఉత్తమ అవార్డు లభించడం పట్ల జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ హర్షం వెలిబుచ్చారు. జిల్లా విద్యా వ్యవస్థకు ఇది గర్వ కారణంగా నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ), వంగర రాష్ట్రస్థాయి "ఉత్తమ పాఠశాల అవార్డు" ను పొందిందని, రాష్ట్ర వ్యాప్తం గా ఉన్నమొత్తం 352 కేజీబీవీలలో విద్యార్థుల వార్షిక హాజరు, విద్యా ప్రమాణాలు, అందరు విద్యార్థుల యొక్క సరాసరి మార్కులు మరియు ఇతర నాణ్యత ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర మొత్తం మీద అన్ని యాజమాన్యాల పాఠశాలలను పరిగణలోనికి తీసుకొని ఎంపిక చేసిన టాప్ 10 పాఠశాలల్లో వంగర కేజీబీవీ ఒకటిగా నిలిచిందని కలెక్టర్ తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 10 వతరగతి విద్యార్థులు సాధించిన అత్యధిక శాతం మరియు గరిష్ఠంగా వచ్చిన గణాంకాల ఆధారంగా ఈ గుర్తింపు లభించిందని, ఈ నేపథ్యంలో, వంగర కేజీబీవీ ప్రిన్సిపాల్ , సిబ్బందిని ఆగస్టు 15వతేదీన నిర్వహించనున్న అవార్డుప్రదానోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు, గౌరవ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందజేయనున్నారని పేర్కొన్నారు. ఈ పురస్కారాన్ని పురస్కరించుకుని, పాఠశాల సిబ్బందిని, జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీ యు. మాణిక్యం నాయుడు, సమగ్రశిక్షా అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త డా. ఎ. రామారావు ను కలెక్టర్ అభినందించారు.

## కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి: శంభంగి



బొబ్బిలి, ఆగస్టు 11, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ లపై చేసిన మోసాల పై ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు.ఈ మేరకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇందులో భాగంగా సోమవారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 22వ వార్డు ఐటీఐ కాలనీలో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ లు మోసాల గురించి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని చెప్పారు. ఆరు గ్యారంటీ లు అమలు చేసే వరకు కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు ఇంచార్జ్ రెయ్యి భాగ్యలక్ష్మి,వాడపల్లి రజిని,మాజీ బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు,మాజీ రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్ మెంబర్ తూముల భాస్కరరావు, బొబ్బిలి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బేతనపల్లి శంకరరావు, వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యా వికాసానికి ఆదర్శమైన విద్య అవసరం

### ఏపీ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ తెహరా సుల్తానా

### ఏడు జిల్లాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్‌తో రివ్యూ మీటింగ్



భోగాపురం, ఆగస్టు 11, మేజర్ న్యూస్: నేటి విద్యార్థులు రేపటి భవిష్యత్తు తరానికి మహోజ్వల శక్తిగా మారాలంటే వారిలో నైపుణ్యాన్ని వెలికి తీసే బాధ్యత మనపై ఉందని ఏపీ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ తెహరా సుల్తానా అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం భోగాపురం మోడల్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్ కి ఏడు జిల్లాల నుంచి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సంబంధించి క్రమశిక్షణ, హాజరు పట్టి, ఉత్తీర్ణత, భావవ్యక్తీకరణ, డ్రెస్ కోడింగ్ తదితరు వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రాష్ట్రంలోనే భోగాపురం మోడల్ స్కూల్ ని ఓ రోల్ మోడల్ గా తీసుకోవాలని, ఈ పాఠశాల నుంచి అత్యధికంగా ట్రిపుల్ ఐటీ కి ఎంపిక అవ్వడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా ఏడు జిల్లాలకు సంబంధించి ప్రతి ప్రిన్సిపాల్ ను ఆయా స్కూలుకు సంబంధించిన పెర్ఫార్మెన్స్ ను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యా బోధన మరింత మెరుగుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ జాయింట్ డైరెక్టర్ బి. విజయభాస్కర్, ఎంఈఓ చంద్రమౌళి, ప్రిన్సిపల్ పార్వతి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశం



బాడంగి, ఆగస్టు 11, మేజర్ న్యూస్: బాడంగి తహసీల్దార్ కె. సుధాకర్ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశం సోమవారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పలు అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. ముఖ్యంగా ఎ డి ఎస్ బి, హౌసింగ్ జి.ఓ–23, ఎన్ పి ఎల్ గృహాల ధృవీకరణ, సి సి ఆర్ సి, రైస్ కార్డులు, నీటి పన్ను వసూళ్లు, మ్యూటేషన్, పి జి ఆర్ ఎస్ సుమోటో కుల ధృవీకరణ, 7వ మైనర్ ఇరిగేషన్ జనగణన వంటి విభాగాలపై వివరాలు సమీక్షించబడ్డాయి. తహసీల్దార్ గ్రామ రెవెన్యూ అధికారులకు సంబంధిత పనులను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు సమయానుసారంగా సేవలు అందించేందుకు కృషి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు హెచ్ డి టి ధనం, మండల సర్వేయర్, ఆర్ ఐ, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు

## విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన

బాడంగి, ఆగస్టు 11, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీనాయన) సోమవారం బాడంగి మండలం ఆనవరం గ్రామంలో నూతన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించారు. ఉపాధిహామీ మరియు వైద్య ఆరోగ్యశాఖల మ్యూచువల్ గ్రాంట్ నిధుల ద్వారా రూ.20.08 లక్షల వ్యయంతో ఈ భవనం నిర్మాణం పూర్తయిందని ఎమ్మెల్యే తెలిపారు గ్రామ ప్రజలకు



మెరుగైన వైద్యసేవలు అందించడానికి ఎంతో ఉపయోగకరంగా ఈ క్లినిక్ ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు . ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు బాడంగి మండలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవి బాబు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, సర్పంచ్ వాకాడ వెంకటనాయుడు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ, పీఏసీఎస్ చైర్మన్ లచ్చుపతుల సత్యం, టీడీపీ నాయకులు ఏగిరెడ్డి శ్రీధర్ మరియు బలిజిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విడతల వారీగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



రామభద్రపురం, ఆగస్టు 11 మేజర్ న్యూస్: పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను విడతల వారీగా పరిష్కరించాలని ఏపీ పంచాయతీరాజ్ మి నిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోషియేషన్ సాలూరు యూనిట్ అధ్యక్షులు చొక్కావు శ్రీరాములునాయుడు కోరారు. మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తుందని, ఇప్పటికైనా పెండింగ్ బకాయిలు, పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సరండర్ లీవ్స్, ఏపీజీఎల్ లోన్స్ పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. పిల్లల చదువులు, పెళ్లిళ్ల దృష్ట్యా వీటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఉద్యోగులపై సాన కూలంగా ఉందని, తమ సమస్యలు కూడా త్వరలోనే పరిష్కారం అవుతాయని ఆశాభావం కూడా వ్యక్తం చేశారు. తాము కూడా ఈ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ కౌన్సిలర్ బి. సంతోష్కుమార్, సంఘ సభ్యులు చిట్టూరి శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

## వినాయక చవితికి ముస్తాబవుతున్న గణపతి విగ్రహాలు



**తెర్లాం, ఆగస్టు 11 (మేజర్ న్యూస్ ):** ఈనెల 27వ తేదీన జరుగునున్న వినాయక చవితి వేడుకలకు గణపతి విగ్రహాలు తయారు చేసేందుకు ముమ్మరంగా తయారీదారులు విగ్రహాలు చేపడుతున్నారు. మండల పరిధిలోని జగన్నాధవలస శాలివాహన కుటుంబస్తులు దేవర వీరన్న అప్పన్న తదితరు కుటుంబ సభ్యులతో మట్టి విగ్రహాలు తయారు చేస్తున్నారు. మూడు అడుగుల నుంచి ఎనిమిది అడుగుల వరకు సుమారు 100 విగ్రహాలు తయారు చేసేందుకు సమాయత్తమయ్యారు. ఒక ట్రాక్టర్ తో తెచ్చిన మట్టిని చదును చేసి విగ్రహాల తయారీకి చేపట్టేందుకు సుమారు పదివేల రూపాయలు మ ట్టి కొనుగోలు చేస్తున్నామని ఆ మట్టితోనే విగ్రహాలు తయారు చేసేందుకు సమాయత్తమవుతున్నామని తయారీదారుడు దేవర వీరన్న ఒక ప్రకటనలో తెలిపారు. వంశపారంపర్యంగా చేపడుతున్న విగ్రహ తయారీలు చేసేందుకు కుల వృత్తినే ఆపాదించుకొని ఈ విగ్రహాలు తయారు చేస్తుంటామన్నారు. తయారు చేసిన విగ్రహాలను అనేక గ్రామాల నుంచి కొనుగోలుకు వస్తుంటారని ఎనిమిది అడుగులు విగ్రహం పదివేల రూపాయలకు అమ్ముడు పోతాయని అయితే మదుపులు ఎక్కువ అవడం వలన తమకు కుటుంబ పోషణకు పెద్దగా అభివృద్ధి కానరావడం లేదన్నారు అందుకు ప్రభుత్వం రాయితీపై విగ్రహాలు నిర్మించేందుకు తగిన పరికరాలను సమకూర్చి అందించాలని వారు కోరుతున్నారు ఇప్పటికే నాలుగు మండలాలు రాజా%శీ% వంగర తె ర్లాం బాడంగి మండలాల నుంచి అధిక సంఖ్యలో తమ వద్దకు వచ్చి కొనుగోలు చేస్తుంటారనీ వారి పేర్కొన్నారు. గణపతి విగ్రహాలతో పాటు నాగుల చవితికి నందీశ్వర విగ్రహాలు దేవి ఉత్సవాలకు దుర్గాదేవి విగ్రహాలు తయారు చేయడం కూడా ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని అని చెప్పక తప్పదు అంటున్నారు. మట్టి విగ్రహాలకు అనూహ్యమైన గిరాకీ ఉందని ఇక్కడ విగ్రహాలు బాగుంటాయని ఉద్దేశంతోనే సుదూర ప్రాంతాల నుంచి తమ వద్దకు వచ్చి విగ్రహాలు కొనుగోలు చేస్తారని వారి పేర్కొన్నారు. జగన్నాధవలసలో దాదాపు 20 కుటుంబాల వారు శాలివాహనలో ఉండగా అందులో నాలుగైదు కుటుంబాల వారు కులవృత్తితోపాటు ఈ విగ్రహాలు తయారీలో ప్రావీణ్యతను సంపాదించుకొని తయారు చేయడంలో తమకంటూ గుర్తింపు ఉందని మేజర్ న్యూస్ తో వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో రంగులకు అధిక ధరలు పెరగడం వలన తమ చేతికి విగ్రహానికి సుమారు వెయ్యి రూపాయల నుంచి 2000 రూపాయల వరకు మాత్రమే గిట్టుబాటు అవుతుందని ప్రభుత్వం ప్రోత్సాహం ఆర్థిక సాయం అందించినట్లయితే తమకు మరింత సాయం అందుతుందన్న ఆశతో జీవనాలు సాగిస్తున్న మరి పేర్కొన్నారు. మరి వారి ఆశలు నెరవేరాలా కోరుకుందామా..మరి.!

## చెరువు మట్టి.. తరలుతున్నా చూడరేంటి..?

### యథేచ్ఛగా భోగాపురంలో మట్టి తవ్వకాలు




**భోగాపురం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** ఇటు పోలీస్ స్టేషన్.. అటు రెవెన్యూ కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉన్న ఓ చెరువులో జేసీబీ తో పాటు అత్యధిక వాహనాలతో మట్టి తరలిపోతున్నా ఏ ఒక్క అధికారి కూడా వీటిని చూడకపోవడం గమనార్హమే. కొత్తగా గృహాలు నిర్మించుకోవడానికి, లోతట్టుగా ఉన్న పొలాలు ఎత్తు చేసుకునేందుకు మట్టిని వాడడం పరిపాటే. కానీ ఇక్కడ నుండి తరలిపోతున్న మట్టి మాత్రం ఎక్కడికి వెళ్తుందనేది పలువురి వాదనగా మిగులుతుంది. ఇటు పోలీసులకి రెవిన్యూ అధికారులకు కొందరు గుట్టు చప్పుడుగా సమాచారం అందువడమే తరువాయి మట్టిని తరలించే వాహనాలు కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుంది. సమాచారం ఎలా లీక్ అవుతుందనే ప్రశ్న అధికారులకు సైతం అంతు పట్టడం లేదు. అప్పటికే విఆర్ఓ వాసుకి అందిన సమాచారంతో హుటాహుట్ నా అక్కడ చేరేసరికి వాహనాలన్నీ పరారయ్యాయి. అక్కడే ఉన్న కొందరికి మాత్రం హెచ్చరికలు జారీ చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.

## ఉపాధ్యాయుడుని సన్మానించిన అధికారులు



**బొబ్బిలి, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం కోయకొండవలస, మోడల్ ప్రైమరీ పాఠ శాల లో ప్రధానోపాధ్యాయుడు కె. జోగారావు తన స్వంత డబ్బు 20,000/- రూపాయలుతో నిర్మించిన వంట శాలను మండల విద్యాశాఖ అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రమేష్ కుమార్, జి.వాసు సి హెచ్ బొడ్డవలస ఎంపిటిసి కె.శివ ఈ కార్యక్రమము లో, ఎస్ ఎం సిచైర్మన్ జె.మురళీ, శంకర రావు మరియు ఆ పాఠ శాల ఉపాధ్యాయులు, ఆర్.పోలినాయుడు,వి. రాజేష్ ,వై. పైడి రాజు,కె.సూర్యనారాయణ పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు

### దుర్గమ్మ దర్శనం ఎన్నో జన్మల పుణ్యఫలం
### కుటుంబ సమేతంగా అమ్మవారికి పూజలు
### రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు వెల్లడి



**మెరకముడిదాం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించి ప్రజలు సుఖసంతోషాలతో విలసిల్లాలని ఇంద్రకీలాద్రిపై కొలువు దీరిన కనకదుర్గమ్మ తల్లిని కోరుకున్నట్టు చీపురుపల్లి శాసనసభ్యులు మాజీమంత్రి కిమిడి కళావెంకట్రావు తెలిపారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు,దుర్గమ్మ చిత్రపటాన్ని అందజేశారు. వేద పండితులు కళాకు ఆశీర్వచనాలు పలికారు. అంతకుముందు కళా కుటుంబానికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. దర్శనం అనంతరం కళా ఆలయ పరిసరాలను పరిశీలించారు. తీర్థప్రసాదాలు నాణ్యత గతంకంటే ఎంతో మెరుగైందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళా ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ, అమ్మ అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తోందని అన్నారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. దుర్గమ్మ దర్శనభాగ్యం ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావిస్తున్నట్టు కళా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో చీపురుపల్లిని ఆదర్శ నియోజకవర్గంగా నిలపాలన్న తన సంకల్పం నెరవేరేలా దుర్గమ్మ చల్లని ఆశీస్సులు కోరినట్టు ఎమ్మెల్యే కళావెంకట్రావు చెప్పారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిచర్యలు

**బాడంగి, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** బాడంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం సబ్ ఇన్‌స్పెక్టర్ జె. తారకేశ్వరరావు తన సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతున్న ఒకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, శ్రీ బొబ్బిలి పి.జె.సి.జె. కోర్టు మేజిస్ట్రేట్, ఇన్‌ఛార్జి 2వ తరగతి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం మేజిస్ట్రేట్ అతనికి రూ.10,000/- జరిమానా విధించారు.అదేవిధంగా, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన ఆరుగురిపై కేసులు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా, ఒక్కొక్కరికి రూ.500/- చొప్పున జరిమానా విధించబడిందని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ జె. తారకేశ్వరరావు మాట్లాడుతూ ు "మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు. చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.

## కాకర్లవలస గిరిజనులపై 107 కేసులు



**రామభద్రపురం, ఆగస్టు 11 ( మేజర్ న్యూస్):** మండల పరిధిలోని మిర్తివలస పంచాయతీ కాకర్లవలస గిరిజనులపై 107 బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తహసీల్దార్ అజా రఫీ జాన్ తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఎంఎస్‌ఎంఈ పనులకు ఆటంకం కలిగించడం, తరచూ ఆ ప్రాంతంలో వివాదాలు సృష్టిం చడంతో 25 మంది గిరిజనులపై ఈ కేసులు నమోదు చేశామని తెలిపారు. సుమారు వంద మీటర్లలోపు గుంపులుగా గుమిగూడినా, వివాదాలు సృష్టించినా క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ మేరకు గిరిజనులకు నోటీసులు పోలీసుల ద్వారా పంపించామని తెలిపారు.

## ప్రతీ రైతు ఈ- పంట నమోదు చేసుకోవాలి

**రామభద్రపురం, ఆగస్టు 11 మేజర్ న్యూస్:** వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ప్రతీ రైతు రైతు సేవా కేంద్రాలో ఈ- పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమరా శివ కోరారు. మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ దీనివలన పెట్టుబడి సాయం, వడ్డీ రుణాలు, అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన రైత ఎలకు నష్టపరిహారం అందుతుందని తెలిపారు. మండలంలో ఈ ఖరీఫ్ సీజన్లో 1780 హెక్టార్లలో వరి విస్తీర్ణం ఉండగా ఇప్పటికీ 510 హెక్టార్లలోనే ఉభాలు జరిగాయని తెలిపారు. మరొక వారంరోజులపాటు వర్షాలు లేకపోతే ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు రైతులు సిద్ధంగా ఉండాలని సూచించారు. వర్షాధార పరిస్థితులు నెలకొనడంతో ఆరుతరడి పంటలపై రైత లు మొగ్గుచూపాలని, ఇందులో భాగంగా అపరాల విత్తనాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. ఇప్పటికే పెసర, మినుము విత్తనాల కోసం జాబితాలు సిద్ధం చేస్తున్నామన్నారు.

## భోగాపురం విద్యార్థికి జాతీయస్థాయిలో అరుదైన గౌరవం

### గాలిపేట విద్యార్థి కొయ్య హరీష్‌కు జపాన్ పిలుపు





**భోగాపురం, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** తల్లిదండ్రుల కష్టాన్ని, గురువులు ఆశించే ఫలితాన్ని ఎవరైతే గుర్తిస్తారో ఆ విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ప్రాప్తిస్తుందని నిరూపించాడు భోగాపురం విద్యార్థి కొయ్య హరీష్. మండలంలోని కొయ్యపేట గ్రామానికి చెందిన హరీష్ మోడల్ స్కూల్లో పదో తరగతిలో 593 మార్కులతో రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావడం అందరికీ తెలిసిందే. అయితే ఈ గుర్తింపు కేవలం రాష్ట్రానికే కాక జాతీయస్థాయిలో గుర్తించి ఈ విద్యార్థిని జపాన్ తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈనెల 14న ఢిల్లీ విమానాశ్రయం చేరుకుని అక్కడనుండి నేరుగా జపాన్ కు వెళ్లేందుకు వీసా, పాస్ పో ర్ట్ సైతం సిద్ధం చేశారు. జపాన్ దేశంలో వారం రోజులపాటు అక్కడ గుర్తింపు పొందిన పాఠశాలలో సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలతో పాటు, కెరీర్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శిక్షణలో ఈ విద్యార్థి పాల్గొంటారు. తమ పాఠశాల విద్యార్థికి ఇంతటి గుర్తింపు రావడం ఎంతైనా అభినందనీయమని ప్రిన్సిపల్ పార్వతి, విద్యార్థి తల్లిదండ్రులు కొయ్య రమణ పైడిరాజు ఆనందం వ్యక్తం చేశారు.

# పీజీఆర్ఎస్‌కు పెరుగుతున్న ఫిర్యాదులు




**నర్సీపట్నం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని న్యాయబద్ధంగా డాక్యుమెంట్స్ కలిగివున్న వ్యక్తులకు న్యాయం జరిగేలాగా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోలను లను ఆర్డీఓ వి వి రమణ ఆదేశించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదుకు జవాబు చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. నర్సీపట్నం ఎమ్మార్వో ఎల్ రామారావు తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. పరిష్కార వేదికకు 30 ఫిర్యాదులు వచ్చాయని .నక్కపల్లి మండలం చందనాడ గ్రామానికి చెందిన భూనిర్వాసితులు నష్టపరిహారం ఇవ్వాలని దరఖాస్తులు సమర్పించారు. రోలుగుంట మండలం శరభవరం రాజన్నపేట రైతులు నల్లరాతి క్వారీని రద్దు చేయాలని రిపబ్లిక్ పార్టీ నాయకుడు కిడారి మల్లేష్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. రైతులకు ఇబ్బందిగా ప్రమాదకరంగా ఉన్న క్వారీని వెంటనే రద్దు చేయాలని అధికారులు నాయకులు ఏకపక్షంగా వ్యవహరించి రైతులుకు అన్యాయం చేస్తున్నారని మల్లేష్ డిమాండ్ చేశారు. భూ సమస్యలు సరిహద్దు తగాదాలు పై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. గొడవలతో ఉన్న భూములు పరిష్కారం కాని సమస్యలు తరచుగా వస్తున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు అందించే వినతులను సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. . కాగా సోమవారం నాటి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులలో భూ సమస్యలు. సరిహద్దు తగాదాలు ఉన్నాయి. భూమి రి సర్వేలో ఒకరి భూమి ఒకరికి నమోదయిందని ఫిర్యాదులు వచ్చాయి. కుటుంబ గొడవలు. సంక్షేమ పథకాల కోసం ఫిర్యాదులు స్వల్పంగా వచ్చాయి. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎల్ రామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదవసత్తు బావిలో పడి మృతి చెందిన వివాహిత



**రావికమతం, ఆగస్టు 11 ,మేజర్‌న్యూస్:** మండలంలో కానాడ గ్రామానికి చెందిన పసలపూడి శివలక్ష్మి 31 ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించిందని రావికమతం ఎస్ఐ ఎం రఘు వర్మ సోమవారం తెలిపారు. శివలక్ష్మి సోదరుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలం చేరుకొని మృతదేహాన్ని బావి లోంచి బయటకు తీసి శవ పంచనామా అనంతరం పోస్టుమార్టంకై నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించామని చెప్పారు. శివలక్ష్మి సోమవారం ఉదయం బహిర్భూమి కి వెళ్లి ప్రమాదవసత్తు బావిలో పడి ఉండవచ్చునని ఆమె సోదరడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. రావికమతం మండలం గర్ణికం గ్రామానికి చెందిన శివలక్ష్మి కి కానాడ గ్రామానికి చెందిన చిరంజీవితో 13 ఏళ్ల క్రితం వివాహం కాగా వీరికి ఇరువురు మగ పిల్లలు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఎమ్మెల్యే విజయ్‌కు కృతజ్ఞతలు తెలిపిన బ్యాంక్ చైర్మన్‌లు



**మునగపాక, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మండలంలో నూతనంగా పి ఎ సి ఎస్ చైర్మన్లు,వైస్ చైర్మన్లు గా నాగులాపల్లికి చెందిన యల్లపు వెంకట భాస్కర్ రావు,సుందరపు శ్రీనివాసరావు, చుచుకొండకి చెందిన పెంటకోట నర్శింగ రావు,కర్రి వెంకునాయుడు,మునగపాకకి చెందిన పాలిపిని రాములు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను కలిసి తమను పిఏసిఎస్ ఛైర్మన్లుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, కాళ్ళ చంద్రమోహన్, మొల్లేటీ ఆనంద్, ఎ.వి.సత్యనారాయణ, వేగి కృష్ణ,బొడ్డేడ అప్పలనాయుడు,యల్లపు నాగేష్,మళ్ళ రామప్రభు, బొడ్డేడ గోవింద,సుందరపు ధనలక్ష్మి,,పల్లి నర్శింగరావు, సూరిశెట్టి అప్పలనాయుడు,కాండ్రేగుల పరదేశినాయుడు, మారిశెట్టి వెంకటరమణ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు దేవరాపల్లిలో ఉచిత జాబ్ మేళా



**దేవరాపల్లి, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో భాగంగా దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 13న 11 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ వరకు చదువుకుని, 18 నుంచి 35 ఏళ్ల వ్యక్తులకు కంపెనీల ప్రతినిధులతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలు naipunyam.ap. gov.in వెబ్ సైట్ లో బయో డేటాను నమోదు చేసుకోవాలన్నారు. జాబ్ మేళాకు ఉదయం 9 గంటలలోపు హాజరుకావాలని ఆయన కోరారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రామ్ కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పరవాడ ,ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** రామ్‌కీ ఫౌండేషన్ 19 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం విశాఖ ఫార్మాసిటీ హబ్ లో విశాఖ ఫార్మసిటీ సహకారంతో రోటరీ క్లబ్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ చైర్మెన్ కే. శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో అవసరమయ్యే మేరకు రక్తదాన కేంద్రంలలో రక్తం లభించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లా లలో గర్భిణీ లు ప్రసవ సమయం లో రక్తం అందక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ సమస్య ను అధిగమించాలి అంటే ప్రతి ఒక్క పౌరుడు సంవత్సరానికి కనీసం మూడు సార్లు రక్త దానం చేయాలన్నారు. ఈ సందర్భం గా ప్రతి సంవత్సరం రక్తదాన కార్యక్రమం చేపడుతున్నందుకు రామ్ కీ ఫౌండేషన్ వారిని ఈ సందర్భంగా అభినందనందించారు . ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కే శ్రీకాంత్ ,విశాఖ ఫార్మసిటీ హెచ్ ఆర్ భరత్ కుమార్, రామ్ కీ ఫౌండేషన్ సిబ్బంది, విశాఖ ఫార్మాసిటీ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ రక్తదాన శిబిరంలో 90 మంది పాల్గొని 81 మంది రక్తదానం చేశారు.

## రైతుల 20 రోజులు నుండి ధర్నా చేస్తున్న పట్టించుకోని అధికారులు



**నర్సీపట్నం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం జి. కోడూరు సర్వే నెం. 332లోని క్వారీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత రైతులు నర్సీపట్నం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద గత 20 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు. అయినప్పటికీ, ప్రభుత్వం మరియు అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవనాధారమైన భూములను మైనింగ్ మాఫియా నుండి కాపాడుకోవాలని, దళితులను చిన్నచూపు చూస్తూ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా ఏఐ బిఎస్పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు మాట్లాడుతూ, 20 రోజులుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షకు ప్రభుత్వం లేదా అధికారుల నుండి ఎలాంటి చలనం కనిపించడం లేదు. ఈ పోరాటం పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి, క్వారీ రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొంతు రమణ, సీపీఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి మరియు రైతులు, మహిళలు పాల్గొన్నారు.


## లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించండి

### మాజీ సర్పంచ్ దాసరి రమణ



**సబ్బవరం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం ఎన్టీఆర్ లేఔట్ లబ్ధిదారులకు మౌలిక సదుపాయం కల్పించాలని మాజీ సర్పంచ్ దాసరి రమణ సోమవారం ప్రజావాణిలో ఇన్చార్జ్ ఎంపీడీవో శివ కు వినతిపత్రం అందజేశారు ,అందులో 2016 -17 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన పేదలకు అందరికీ ఇల్లు కార్యక్రమం లో పైడివాడ లో 76 మంది లబ్ధిదారులకు సర్వే నెంబరు 152లో ఎటువంటి పట్టాలు మంజూరు చేయలేదని అయినప్పటికీ గ్రామ పంచాయతీ నిధుల నుండి కాలనీ లో బోరు, కరెంటు వైర్లు ,వీధి దీపాలు ,ప్రతిపాదన చేయగా 2019లో ప్రభుత్వం మారడంతో కాలనీవాసులు కుఇచ్చినమౌలికసదుపాయాలునిలిపివేయబడిందని దానివల్ల కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని వారికి సంబంధించి ఎల్ పి సి పట్టాలు ఇప్పించి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆ దరఖాస్తులో పేర్కొన్నారు.

## బీఎస్పీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన నాయుడు గారి రాశేఖర్..



**జలుమూరు, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** గత సార్వత్రిక ఎన్నికల్లో . బి ఎస్.పి శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీముఖలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు,యునైటెడ్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగింది.. ఈ మేరకు శ్రీకాకుళంలో ప్రకటన విడుదల చేయడం జరిగిందని తెలియజేశారు. తదుపరి భవిష్యత్తు కార్యాచరణ పై అభిమానులు కార్యకర్తలతో సంప్రదించి ఏ పార్టీలో చేరాలనేది తగు నిర్ణయం తీసుకుంటామన్నారు..

# యూరియా కొరత.. రైతన్న వ్యథ..

## అన్నదాతను వెంటాడుతున్న ఎరువుల కష్టాలు...

**పాతపట్నం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో తీవ్రమైన యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. "పంటలు వేసే సమయంలో రైతులకు యూరియా చాలా అవసరం. కానీ, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా యూరియా లభించడం లేదు. దీనివల్ల రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు," అని అన్నారు. యూరియా కొరత కారణంగా వ్యవసాయ పనులు నిలిచిపోయాయని, ఇది పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. "రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. కొన్నిచోట్ల యూరియా లభ్యమైనా, అది అధిక ధరలకు అమ్ముడవుతోందనీ ప్రభుత్వం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు," అన్నారు. ప్రభుత్వం సరిపడా యూరియాను సరఫరా చేయకుండా, ఒక ఎకరాకు కేవలం 25 కిలోల యూరియా మాత్రమే ఇవ్వాలని వ్యవసాయ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎకరాకు 75 కిలోల యూరియా అవసరం అని ప్రభుత్వమే గుర్తించినప్పటికీ, మొదటి విడతగా కేవలం 25 కిలోలు మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించడం విడ్డూరంగా ఉందన్నారు. దీని వల్ల ఎకరా కంటే ఎక్కువ సాగు చేస్తున్న రైతులు, అలాగే పత్తి, చెరుకు, కూరగాయలు సాగు చేసే రైతులకు 25 కిలోల యూరియా ఏమాత్రం సరిపోవడం లేదని, దీంతో వారు ప్రైవేటు డీలర్ల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల రైతన్నలకు ఎరువుల కష్టాలు తప్పడం లేదని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో వరి నాట్లు మొదలైన వెంటనే రైతులకు అవసరమైన యూరియాను రైతు భరోసా కేంద్రాల ద్వారా సకాలంలో అందించేవారని, దీనివల్ల ఎక్కడా కొరత తలెత్తలేదని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత కూటమి పాలనలో రైతులకు అవసరమైన యూరియాను రైతు సేవా కేంద్రాలకు సరిపడా కేటాయించకపోవడం వల్ల ఈ సమస్య




ఉత్పన్నమైందని అన్నారు. జగనన్న ప్రభుత్వం మాదిరిగా రైతు భరోసా కేంద్రాలకు సరిపడా యూరియా సరఫరా చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని, లేకపోతే రైతులుతో పెద్దఎత్తున ఆందోళనలకు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కంప్యూటర్ సైన్స్ కోర్సు మంజూరు



**ఆమదాలవలస, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఆనర్స్ కొత్త కోర్స్ ప్రారంభించడానికి ప్రభుత్వం నుంచి అనుమతులు ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సత్యనారాయణరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ భరత్ నారాయణ గుప్తా ఆదేశాల మేరకు ఈ కొత్త కోర్సు బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఆనర్స్ తో పాటు బీఎస్సీ మ్యాథమెటిక్స్, బీఎస్సీ జువాలజీ, బిఎస్సి బోటనీ, బిఏ పొలిటికల్ సైన్స్ , బీకాం కంప్యూటర్ అప్లికేషన్ తో మొత్తం ఆరు కోర్సులు ఈ విద్యా సంవత్సరానికి అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కొత్తూరులో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**కొత్తూరు, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు లో సర్పంచ్ పడాల కృష్ణ వేణి ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. ఉదయం నుండి కొత్తూరు లో చోడవరపు వీధి,బోర వీధి , రెల్లివీధి , బజారు వీధిలో గల కాలువల్లో పేరుకు పోయిన చెత్త కు తొలగించి బయటకు తీశారు.పారిశుధ్య పనులు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, సి హెచ్ రాము పర్యవేక్షించారు.



# 14న జెడ్పి స్థాయి సంఘాల సమావేశాలు

**శ్రీకాకుళం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన ఏడు స్థాయి సంఘాల సమావేశాలు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరుగనున్నాయనీ జిల్లా పరిషత్ సిఇఒ ఎల్ఎన్వి శ్రీధర్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు ఆరవ స్థాయి సంఘం, 11.30 కు మూడవ 12.30 కు ఐదవ స్థాయి సంఘాల సమావేశాలు జరుగుతాయన్నారు. అదేవిదంగా మధ్యాహ్నం 02.00 గంటల నుండి సాయంత్రం 06.00 గంటల వరకు 2, 4, 1, 7వ స్థాయి సంఘాల సమావేశాలు జరుగుతాయని వివరించారు. సభ్యులు, సంబంధిత అధికారులు సమయానికి హాజరు కావాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ కోరారనీ ఆయన తెలిపారు.

# నేడు పద్మావతి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**నరసన్నపేట, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని పద్మావతి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గ ప్రసాద్ తెలియజేసారు. సుమారు 15 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయని, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి ప్రారంభిస్తారని తెలిపారు తెలిపారు.



# డివిజన్ కేంద్రానికి బస్సు పునరుద్ధరించండి



**కొత్తూరు, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల కేంద్రం నుండి టెక్కలి డివిజనల్ కేంద్రానికి ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు సిర్ల ప్రసాదరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కె బాలకృష్ణ కు వినతి పత్రం అంద జేశారు.జిల్లాల పునర్విభజన అడ్డగోలుగా చేయడం, కొత్తూరు మండలం టెక్కలి డివిజన్ లో విలీనం చేయడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురఔతు న్నారని ఆయన అన్నారు. డివిజన్ కేంద్రం ఏర్పాటు లో కొత్తూరు టెక్కలి లో కలపడం తో టెక్కలి వెళ్లాలంటే పూర్తిగా బస్ సౌకర్యం లేదని సిర్ల తెలిపారు. 2024 సంవత్సరం లో టెక్కలి కి కొత్తూరు నుండి ఆర్టీసీ ఒక బస్ సర్వీస్ నడిపిందని, ఉన్న ఆ ఒక్క సౌకర్యం కూడ ఆర్టీసీ అధికార్లు రద్దు చేశారని, తక్షణమే కొత్తూరు నుండి టెక్కలి కి ఆర్టీసీ బస్ సర్వీస్ లు నడపాలని సిర్ల డిమాండ్ చేశారు. రెవిన్యూ డివిజనల్ కేంద్రానికి వెళ్లాలంటే ఆటోలతో మూడు దగ్గర మారాల్సి వస్తుందని అన్నారు. ప్రజలతో పాటు అధికార్లు డివిజనల్ కేంద్రానికి వెళ్ళడానికి వ్యయ ప్రయాసలకు గురౌతు న్నారని అన్నారు. ఆర్టీసీ అధికార్లు తక్షణమే టెక్కలి నుండి కొత్తూరు కు ఆర్టీసీ సర్వీస్‌లు నడపాలని లేందంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలి

## జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో స్వీకరించే పునరావృతం కాకుండా ఆయా పిర్యాదులు పై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం" నిర్వహించారు.ముందుగా వృద్ధులు,దివ్యాంగులు వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి వారి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతలు నుండి వచ్చిన 43 మంది పిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు.ఫిర్యాదులన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో భూ వివాదాలు,కుటుంబ సమస్యలు, మోసాపూరీతమైన,ఆస్తి తాగదాలు, కొట్లాట, ఇతర సమస్యల గురించి 43 ప్రజా పిర్యాదులు స్వీకరించడం జరిగింది.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ



**మునగపాక, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మండలం లో వెంకటాపురం గ్రామపంచాయతీ నుండి సోమవారం ప్రారంభించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలమంచిలి నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ,అరకు పార్లమెంట్ ఇంచార్జ్ బొడ్డేడ ప్రసాద్ జడ్పిటిసి పెంటకోటసోము సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని అధికారంలోకి ఎక్కిన కూటమి ప్రభుత్వం పథకాల అమలు చేయలేదని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆడారి గణపతి అచ్చినాయుడు,సర్పంచ్ సుందరపు తాతాజీ ఉపసర్పంచ్ బి సాయి వజ్రం ఎంపీటీసీ మద్దాల వీర్ నాయుడు, మల్ల కాశి సురేష్, పిట్టా చిన్నమంగారెడ్డి,బొద్దపు శ్రీరామ్మూర్తి దాసరి అప్పారావు షేక్ ఇస్మాయిల్ కరణం రామకృష్ణ ముమ్మని శ్రీనివాసరావు రేబాక బాబురావు పందూరి నూకరాజు మరియు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కరణం ధర్మశ్రీ ని బొడ్డేడ ప్రసాద్ ని పాలక వర్గ సభ్యులు అందరూ కలిసి సత్కరించారు.

## నాటక పోటీల గోడ పత్రిక ఆవిష్కరణ

### ఎమ్మెల్యే సుందరపు



**మునగపాక, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో గ్రామీణ యువజన మందిరం 61 వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆగస్టు 14,15 తేదీలలో ఉమ్మడి విశాఖ జిల్లా ఆహ్వాన నాటికి పోటీల వాల్ పోస్టర్ ను స్థానిక ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ మునగపాక కళారంగానికి పుట్టినిల్లు అని, ప్రతి ఇంటికి ఒక కళాకారుడు ఉన్నారని, మునగపాక అంటే రాష్ట్రస్థాయిలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని, ఈ నాటక పోటీలు ప్రజలందరూ ఐక్యమత్యంగా నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే విజయకుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామీణ యువజన మందిరం అధ్యక్షులు ఆడారి శ్రీకాంత్, ఏవి సత్యనారాయణ, ఎల్లపు భాస్కరరావు,కాంద్రేగుల పరదేశి రావు,ఆడారి గణేష్, ఆడారిసూరి చందర్రావు, మల్ల రామ జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు

### రెండు లారీలు ఒక జెసిబి పట్టివేత




**సబ్బవరం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం పైడివాడ గ్రామంలో అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న అని వచ్చిన సమాచారంతో తాసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ వీరయ్య వెళ్లి గ్రావెల్ తవ్వుతున్న రెండు లారీలు ఒక జెసిబి ని పట్టుకున్నట్లు ఒక పీఠంలో తెలిపారు, పట్టుకున్న లారీలను స్థానిక పోలీసులకు అప్పగించారని అలాగే మైండ్స్ అధికారులు కూడా సమాచారం అందించినట్లు ఈ ప్రకటనలో తెలిపారు.

## ఆది కర్మ యోగి అభియాన్‌పై ఉద్యోగులకు శిక్షణ



**అరకులోయ, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుడ్ మార్నింగ్ రిసార్ట్స్ లో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ఆది కర్మయోగి అభియాన్ పై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. మొట్టమొదటిసారిగా జాతీయస్థాయిలో భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించారు. స్టేట్ లెవెల్ వర్క్ షాప్ నిర్వహణ పూర్తయిన అనంతరం జిల్లా,డివిజన్ల స్థాయిల్లో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు పూర్తిస్థాయిలో అభివృద్ధి, సంక్షేమంపై శిక్షణా తరగతులు నిర్వహించి అవగాహన కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ మూడు రోజులపాటు ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాలనలో భాగస్వామ్యం,గిరిజన సంస్కృతి,సాంప్రదాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం,ప్రభుత్వశాఖల సమన్వయం,గిరిజన వ్యవహారాలు,గ్రామీణ అభివృద్ధి,మహిళా, శిశుభివృద్ధి,జలశక్తి,విద్యా, అటవీశాఖలతో కలిసికట్టుగా పనిచేయడం,గిరిజన ప్రాంతాల్లో స్థానిక నాయకత్వాన్ని తయారుచేసి వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి ఆ పథకాలు ప్రతీ కుటుంబానికి చేరేలా చేయడం,గ్రామస్థాయి నాయకత్వాన్ని పెంపొందించి ప్రజా కేంద్రీయత పాలనను బలోపేతం చేయడం వంటి వాటిపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతుల ప్రారంభం రోజు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్స్ ఇక్కడ ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్నారన్నారు. అరకులోయలో ఆరు మండలాల ఉద్యోగులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు ముగిసిన తర్వాత రంపచోడవరం, చింతూరు డివిజన్లలో గల ఉద్యోగులకు బ్లాక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ వర్క్ షాప్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ నెలాఖరు నాటికి శిక్షణా తరగతులు పూర్తిచేసి వచ్చే నెలలో గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, సద్వినియోగం,అభివృద్ధి, భవిష్యత్ కార్యక్రమాలపై సభలు,సమావేశాల ద్వారా ప్రజలకు వివరించి అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు. లోకల్ కమ్యూనిటీ లీడర్షిప్ ద్వారా 2,900 రెవెన్యూ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ పివిటిజి ప్రాజెక్ట్ ఆఫీసర్ రిషబ్ చతుర్వేది,స్థానిక తహసిల్దార్ వెంకట అప్పారావు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ పట్టాసి.శంకరరావు, ఈవోపీఆర్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా గ్రూప్ సభ్యులు ఆర్థికంగా స్థిరపడడానికి వెలుగు సిబ్బంది కృషి చేయాలి




**రావికమతం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** పేదరికం లో ఉన్న డ్వాక్రా గ్రూప్ సభ్యులను ఆర్థికంగా స్థిరపడడానికి వెలుగు సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని ఎండిఓ సీతారామస్వామి పిలుపునిచ్చారు. వెలుగు కార్యాలయంలో సోమవారం పేదరిక నిర్మూలనపై నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు గత కొంతకాలంగా డ్వాక్రా గ్రూపు మహిళకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో మహిళల ఆర్థిక స్థితి మెరుగు పడలేదని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ కారణంగా వెలుగు సిబ్బంది డ్వాక్రా గ్రూప్ సభ్యులకు మంజూరు అవుతున్న రుణాలను వ్యక్తిగత అవసరాలకు మళ్ళించకుండా , పాడి పరిశ్రమ కుటీర పరిశ్రమ, ల స్థాపనకు చైతన్యవంతులను చేయాలని కోరారు. ముఖ్యంగా పాడి గేదలు కొనుగోలుకు మహిళలను ఒప్పించాలని సూచించారు. పి -4 కార్యక్రమంలో భాగంగా వెలుగు సిబ్బంది పేదరికం లో ఉన్న డ్వాక్రా మహిళలను దత్తత తీసుకొని వారికి అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను మంజూరు అయ్యేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సి సి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఊరేగింపుతో ప్రారంభమైన దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



**రావికమతం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మండలం లో దొండపూడి గ్రామం లో అమ్మవారి కలశ ఊరేగింపు తో నూతన దుర్గా దేవి ఆలయం ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ప్రారంభం అయ్యింది. ఇ నెల 12 మంగళవారం యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, బుధవారం చండిహెూమం, 14న విగ్రహ ప్రతిష్ట శాస్త్రోక్తంగా నిర్వహించనున్నామని ఆలయ కమిటీ తెలిపింది.. ఇ కార్యక్రమానికి భక్తులు హాజరు అయి విజయవంతం చేయాలనీ కమిటీ కోరింది.

## వీధి దీపాలను పరిశీలించిన కార్పొరేటర్ కెల్లా



**ఆరిలోవ, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డులో కొత్త వీధి దీపాల పనులను సోమవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ ఎస్ ఎన్ నగర్ వివిధ ప్రాంతాల్లో 120 కొత్త దీపాలు వార్డుకు మంజూరు అయ్యాయని వాటిని చీకటిగా ఉన్న ప్రదేశాలలో స్తంభాలకు అమరచడం జరుగుతుందని తెలిపారు. వీధి దీపాల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్ సూపర్వైజర్ రామ శంకర్, టిడిపి పార్టీ నాయకులు,సంఘ అధ్యక్షులు సూర్యనారాయణ, రాధమ్మ, శ్రీను, అప్పారావు, బీసీ సెల్ అధ్యక్షులు వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

### - వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి



**టెక్కలి, ఆగష్టు 11, మేజర్‌న్యూస్:** ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యునిగాను, సామాజిక సేవకుడి భావంతో మెరుగైన వైద్య సేవలను అందించి మన్ననలు పొందాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైద్యులను కోరారు. పట్టణంలోని జిల్లా ఆసుపత్రిని సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం గం.9 గంటలకు ఆసుపత్రికి చేరుకొని వైద్యులు, సిబ్బంది సమయపాలనను స్వయంగా పరిశీలించారు. హాజరు పట్టికలో సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓపి విభాగం, అత్యవసర విభాగం, జనరల్ వార్డ్, ఎముకల విభాగంతో పాటు అన్ని వార్డులను స్వయంగా పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అన్ని విభాగాల్లోని ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణను నిశితంగా గమనించారు. వైద్యుల పనితీరులో స్పష్టమైన మార్పు రావాలని అన్నారు. అనంతరం వైద్యులు, స్టాఫ్ నర్సులు, సిబ్బందితో ఆసుపత్రిలోని సమీవేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు ఇబ్బందులు లేకుండా ఫ్యాన్లు, లైట్లు, జనరేటర్ వినియోగంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల పట్ల ఆప్యాయత, మానవత్వంతో మెరుగైన వైద్యం అందే విధంగా ఆసుపత్రిని ఆకస్మాత్తుగా తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. మెరుగైన వైద్యంతోపాటు ఆసుపత్రి పరిసరాలు పరిశ్రమంగా ఉండేటట్లు, పారిశుద్ధ్య నిర్వహణ జరిగే విధంగా ప్రతినిత్యం ఉదయం పర్యవేక్షణ చేపట్టాలని ఆసుపత్రి సూపరిండెంట్ సూర్యా రావు ను ఆదేశించారు. అలాగే రోగుల పడక బెడ్ షీట్లు, మరుగుదొడ్లు, ఆసుపత్రి నిర్వహణ అంశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆర్డీఓ ఎం.కృష్ణ మూర్తి ని సూచించారు. ప్రతీ రోజు చాలామంది రోగులు సుదూర ప్రాంతాల నుండి నమ్మకం, విశ్వాసంతో ఆసుపత్రికి వస్తున్నారని అటువంటి వారిపై వైద్యులు ఆప్యాయతతో కూడిన వైద్యాన్ని అందించాలని అన్నారు. స్టాఫ్ నర్స్ ల సిబ్బంది కొరత ఉందన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకురాగా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి స్టాఫ్ నర్సుల నియామకానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ధోబీ లు పడకల మీద బెడ్ షీట్లను ప్రతిరోజు మార్చే విధంగా వాషింగ్ మిషన్లను ఏర్పాటుకు అవసరమైన అంచనా విలువను నివేదికగా అందించాలని అన్నారు. అవసరం మేరకు పొరుగు సేవల క్రింద ధోబి లను నియమించనున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ సమయపాలనను పాటించి ఉదయం తొమ్మిది గంటలకు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ తో ఫోన్లో మాట్లాడి ఆసుపత్రి వద్ద నిత్యం భద్రత కల్పించే విధంగా ఔట్ పోస్ట్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో బయో మెడికల్ వ్యర్థ రహిత ప్లాంట్, మార్చురీ భవన నిర్మాణాలను వచ్చే నెల 15 న వినియోగానికి సిద్ధం చేయాలని ఏపీఎంఐడిసి ఇంజనీరింగ్ అధికారి వెంకటేష్ ను ఆదేశించారు.

## గ్రీవెన్స్‌లో 86 వినతులు



**శ్రీకాకుళం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 86 వినతులు స్వీకరించబడ్డాయి. వీటిలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం కింద అత్యధికంగా 21, రెవెన్యూ (సీసీఎల్‌ఏ) విభాగానికి 20, వ్యవసాయ శాఖకు 11, ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి 8, సర్వే, సెటిమెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్సుకు 6, పంచాయతీరాజ్‌కు 5, మున్సిపల్ యాజమాన్యానికి 3, సామాజిక సంక్షేమానికి 3, ఎండోమెంట్స్, నీటిపారుదల, పరిశ్రమలు, గృహనిర్మాణం, సమగ్ర శిక్ష, ప్రజా ఆరోగ్యం, నైపుణ్య అభివృద్ధి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామ వాలంటీర్లు-వార్డు వాలంటీర్ల విభాగాలకు చెరో 1 వినతి చొప్పున అందాయి. స్వీకరించిన అన్ని వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## రొట్టవలసలో ఎక్స్ ప్రెస్ బస్సు నిలుపుదల చేయండి

**ఆమదాలవలస, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం రొట్టవలస జంక్షన్ వద్ద ఎక్స్ ప్రెస్ బస్సు నిలుపుదల చేయాలని పరిసర ప్రాంత గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు గ్రామస్తుల తరపున శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో పాలవలస గ్రామానికి చెందిన కరణం డిల్లేశ్వరరావు సోమవారం వినతిపత్రం అందజేశారు. రొట్ట వలస వద్ద ఫైవ్ స్టాప్ బస్సు నిలుపుదల వలన సుమారు 30 గ్రామాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. దీనివలన ఆర్టీసీ ఆదాయం పెరగడంతో పాటు చాలామంది ప్రయాణికులకు ఊరట కలిగిస్తుందన్నారు. రొట్ట వలస, పురుషోత్తపురం, పాలవలస, రావివలస, కొండవలస, పెద్దపాలెం, చిన్న పాలెం, వెంకటాపురం తదితర గ్రామాల ప్రజలు అధికంగా ప్రయాణాలు చేస్తున్నారు. ఆమదాలవలస నుంచి సరుబుజ్జిలి జంక్షన్ వరకు 14 కిలోమీటర్ల ఎక్స్ప్రెస్ కు ఎక్కడ స్టాప్ లేకపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని పరిసర ప్రాంత గ్రామస్తుల కోరుతున్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా పర్యటన విజయవంతం చేయండి

### పార్టీ శ్రేణులకు జిల్లా అధ్యక్షులు సిరిపురం పిలుపు



**కొత్తూరు, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్ పదవీ భాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా ఈ నెల 20న శ్రీ కాకుళం జిల్లా పర్యటన కు వస్తున్న సందర్బంగా పర్యటన విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటన విజయవంతం చేసి పెద్దఎత్తున జనసమీకరణ చేయాలని జిల్లా పార్టీ భావిస్తోంది. నూతన అధ్యక్షులు గా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్నందున శ్రీకాకుళం జిల్లా బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు పార్టీ పటిష్టత ఎలా జరిగిందో ఈ పర్యటన ద్వారా తెలియ చేయాలని జిల్లా పార్టీ భావిస్తోంది. ఈమేరకు జనసమీకరణ చేసేందుకు నియోజకవర్గాల వారీగా కోర్ కమిటీ సభ్యులను ని నియమించింది. పాతపట్నం నియోజకవర్గం కు జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు, హెచ్చర్ల కు ఎమ్మెల్యే యన్ ఈశ్వరరావు,ఇచ్చాపురం కు రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతి రావు,పలాసకు జిల్లామాజీ అధ్యక్షులు బిర్లంగి ఉమా మహేశ్వరావు,టెక్కలి కు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి బాబ్జి ,నరసన్నపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు, ఆమదాలవలస జిల్లా ప్రధాన కార్యదర్శి పేడాడ సూరపునాయుడు,శ్రీకాకుళం నేషనల్ కౌన్సిల్ మెంబర్ పైడి వేణుగోపాలం ని పార్టీ అధిష్టానం నియమించింది.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో మజ్జి శ్రీనివాసరావు



**ఆనందపురం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు ప్రజల గొంతుకై ప్రశ్నిస్తూనే ఉంటామని వైఎస్సార్సీపీ భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు అన్నారు. పేదలకు అండగా నిలబడతామన్నారు. 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా ఆనంద పురం మండలం వేములవలసలో సోమవారం జరిగిన కార్యక్ర మంలో ఆయన మాట్లాడారు. ఈ 14 నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.1000 పెన్షన్ పెంపు తప్ప సూపర్సెక్సో మరే పథకం పూర్తిగా అమలు చేయలేకపోయిందన్నారు. ఆడబిడ్డలకు ఇస్తా మన్న నెలకు రూ.1500 కోసం రాష్ట్రాన్ని అమ్మాలని బీద ఆరు పులు అరుస్తున్నారన్నారు. చంద్రబాబు చేసిన అభివృద్ధి కేవలం పత్రి కలు, టీవీల్లోనే కనిపిస్తుందన్నారు. వైఎస్సార్సీపీ భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు రూ.1.75 లక్షల కోట్లు అప్పు చేసిన ప్రభుత్వం అమరావతికి, తమకు కావలసిన వారికి మళ్లించిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోరాడ వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, భీమిలి ఎం. పి. పి వాసునాయుడు,వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గండ్రెడ్డి శ్రీనివాస్, వైస్ ఎంపీపీలు బొట్ట రామకృష్ణ, పాండ్రంగి. సర్పంచ్ షిణగం అప్పలరాజు. కోరాడ రమణ. పడాల రాము.శ్రీను, రాంబాబు,బోణి అప్పలనాయుడు, కోన శ్రీను, బంక శ్రీను, షిణగం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 14 దరఖాస్తులు

### మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు



**పలాస, ఆగష్టు 11, మేజర్‌న్యూస్:** పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో 14 దరఖాస్తులు అందాయని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు తెలిపారు.జనన,మరణ సర్టిఫికెట్లు,11వ వార్డు లో వీధి దీపాల మరమ్మతులు వంటి పలు సమస్యలపై మొత్తం 14 దరఖాస్తులు రాగా అందులో టిడ్కో ఇండ్ల మంజూరు కొరకు -2, డెత్ సర్టిఫికెట్లు కొరకు-04, జనన సర్టిఫికెట్లు కొరకు-4, వీధి దీపాల మరమ్మత్తుల కొరకు-4 దరఖాస్తు అందాయని అన్నారు. ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని,ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్కరించడం జరుగుతుందని కమిషనర్ రామారావు స్పష్టం చేశారు.

## పిఎసిఎస్‌లకు నూతన త్రిసభ్య కమిటీ నియామకం



దేవరాపల్లి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: మండలంలోని రెండు పీఏసీఎస్ లకు నూతన త్రిసభ్య కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ నియామక ఉత్వర్వుల్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పత్రికలకు పంపించారు. దేవరాపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడిగా చిననందిపల్లి మాజీ సర్పంచి పూడి సత్యారావుని నియమించారు. సభ్యులుగా తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు, రైవాడకు చెందిన చల్లా ఎరుకునాయుడు (నానాజీ), గరిసింగికి చెందిన గొంతిన నరసింహమూర్తి నియమితులయ్యారు. కలిగొట్ల పీఏసీఎస్ అధ్యక్షుడిగా తెదేపా మండల ప్రధాన కార్యదర్శి దొగ్గ దేముడునాయుడుని నియమించారు. సభ్యులుగా మామిడిపల్లికి చెందిన పోతల శ్రీనువాసరావు, బోయిల కింతాడకు చెందిన నున్నగొప్పుల నరసింగరావు నియమితులయ్యారు. తమకు ఈ పదవులు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యనారయణమూర్తి, మాజీ ఎంపీపీ కిలపర్తి బాస్కరరావుకి, తెదేపా పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు తదితరులకు నూతన త్రిసభ్య కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాన రహదారులపై విచ్చలవిడిగా సంచరించే పశువులను గోశాలలకు తరలిస్తాం

### - వాహన దారులకు ప్రమాద భరితంగా మారిన పశువులు
### - సర్పంచ్ పుష్పలత, పంచాయతీ కార్యదర్శి
### - లక్ష్మి కుమార్



చింతపల్లి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: ప్రధాన రహదారులపై విచ్చలవిడిగా తిరిగే పశువుల ను, పశు యజ మానులు స్వయంగా సంరక్షించు కోకుండా విచ్చలవిడిగా విడిచి పెడితే ఆగస్టు 15 తరువాత రహదారులపై సంచరించే, రహదారు లపైనే సేదతీరే పశువులను మైదాన ప్రాంతంలోని గోశాలలకు తరలిం చడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కుమార్ లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ పశువులను సంరక్షించుకోవలసిన పశువుల యజమానులు వాటిని సంరక్షించు కోకుండా కేవలం పాలు తీసుకుని వాటిని విచ్చల విడిగా వదిలేస్తు న్నారన్నారు. దీనివలన అటు వాహన దారులకు, ఇటు పశువుల కు ప్రమాదాలు సంభవిస్తున్నా యన్నారు. ప్రధాన రహదారులపై పశువులు విచ్చలవిడిగా సంచరి స్తుండడమే గాక, రహదారుల పైన సేద తీరడం వలన రాత్రిపూట వాహనదారులు వాటిని గమనించలే క ప్రమాదాలకు గురవుతున్నార న్నారు. అదే క్రమంలో పశువులు కూడా మరణించిన దాఖలాలు ఉన్నాయన్నారు. ఈ మధ్యకాలంలో అనేక పశువులు ప్రమాదవశాత్తు గుంతలు, మురుగు కాలువలలో పడిన సందర్భాలు లేకపోలేదన్నారు. పాత్రికేయుల సమక్షంలో వాటిని ఎన్నోసార్లు రక్షించడం జరిగింద న్నారు. ఈ నేపథ్యంలో పశువులను సంరక్షించుకోవాలంటూ వివిధ పత్రికలలో అనేక మార్లు కథనాలు వెలువడడం, ఇటు పంచాయతీ ద్వారా, అటు పశు సంవర్ధక శాఖ ద్వారా పశు యజమానులకు చెప్పడం, నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ పశు యజమానులలో మార్పు రాని కారణంగా ఉన్నతాధికారుల సూచనల మేరకు ఈ నెల 15 తరువాత ప్రధాన రహదారులపై విచ్చలవిడిగా సంచరించే, సేదతీరే పశువులను మైదాన ప్రాంతంలోని గో శాలలకు తరలించడం జరుగుతుం దని, ఈ విషయాన్ని పశు యజమా నులందరూ గమనించి పశువులను రహదారులపై సంచరించకుండా స్వయంగా సంరక్షించుకోవాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## నులి పురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం అయ్యేలా సిబ్బంది కృషి చేయాలి





చింతపల్లి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: జాతీయ నులి పురు గుల నివారణ కార్యక్రమం విజయవంతం అయ్యేం దుకు సిబ్బంది కృషి చేయాలని ఆర్ వి నగర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజా రవీంద్ర నాథ్ చౌదరి అన్నారు. మంగళ వారం జాతీయ నులి పురుగు ల నివారణ కార్య క్రమం జరగ నున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగం గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలు, అంగ న్వాడీ కేంద్రాలు, ఆశ్రమ పాఠశాలలు కళాశాల లలో ఈ కార్యక్రమం జరగనున్నదని వారు అన్నారు. పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలలో విద్య నభ్యసించుతున్న విద్యార్థుల తో పాటు బడి బయట (పాఠశాలకు వెళ్ళని) పిల్లలకు కూడా ఈ ఆల్బెండ జోల్ మాత్రలు మ్రింగించే కార్యక్రమ ము ను సిబ్బంది చేపట్టనున్నట్లు వారు అన్నారు. ఇలా ఉండగా నులిపురుగుల వలన విద్యార్థులలో తరచూ అనారోగ్యం, రక్తహీనత, కడుపు నొప్పి, చదువు పట్ల ఏకాగ్రత చూపలేకపోవడం వంటి వాటికి కారణం కానున్నాయన్నారు. ఈ మేరకు పిల్లలలో ఏర్పడే రుగ్మతలకు నివారణకు ఈ ఆల్బెండజోల్ మాత్ర లు తప్పనిసరిగా మ్రింగించాలని వారు సూచించారు. ఈ నేపథ్యం లో 1-2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అర మాత్ర పొడిచేసి నీటితో మ్రింగించాలని అలాగే 2-3 సంవత్స రాలు దాటిన పిల్ల లందరికీ 1 మాత్ర (పొడి చేసి నీటిలో కలిపి మ్రింగించా లని సూచించారు. అదే విధంగా 3-19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలకు 1 మాత్రను చప్పరించి నమిలి, మ్రింగించాలని వైద్యాధి కారులు సూచించారు ఇదిలా ఉండ గా ఆల్ బెండ జోల్ మాత్రలు మధ్యా హ్న భోజనం చేసిన అరగంట తర్వా త చప్పరించి, నమిలి మ్రింగించా లని అన్నారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బం ది పర్యవేక్షణ లోనే జరుగుతుందని అన్నారు. ఇంటివద్ద ఎవరూ ఈ మాత్రలు వేసుకోరాదని సూచించారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు



నరసన్నపేట, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: నరసన్నపేట అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఫోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నరసన్నపేట ఏఎస్ఐ శంకర్రావు మాట్లాడుతూ ఫోక్సో చట్టం వల్ల ఎటువంటి కేసులు నమోదు చేస్తారు. వాటిపై ఎటువంటి శిక్షలు వేస్తారు అన్న వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు బానిసై తమ యొక్క జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థులు ఎవరు కూడా మాదకద్రవ్యాలను సేవించకూడదని సూచించారు. బలగా ప్రజ్ఞనేష్ మాట్లాడుతూ అమ్మాయిలపై జరుగుతున్న అగైత్యాల గురించి వివరించారు. అమ్మాయిలు తన రక్షించేందుకు ప్రయత్నాలు గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట శ్రీ విజయం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఏబీవీపీ నరసన్నపేట కన్వీనర్ జస్వంత్, కిరణ్మయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే "సుపరిపాలన" సాధ్యం

### తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఎం వి వి ప్రసాద్



చింతపల్లి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం లోనే సుపరిపాలన సాధ్యమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి, జీ సీ సీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ అన్నారు. మండలంలోని తాజంగి పంచాయతీలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు కిముదు లక్ష్మయ్య ఆధ్వర్యం లో సోమవారం సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన పంచాయతీ లోని రేగుబయలు. కోరుకొండ తాళ్లకోట గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి (డోర్ టు డోర్) సర్వే నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధితోపాటు, మన్య ప్రాంతం కూడా శర వేగంగా అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం వల్లే అది సాధ్యమన్నారు. ప్రభుత్వంలో మూడువేల రూపాయల సామాజిక పెన్షన్ ఇచ్చేందుకు వైకాపా నాయకులకు నాలు గేళ్ల సమయం పట్టిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే పెన్షన్ పథకాన్ని 4 వేలకు పెంచడం తోపాటు, వైకాపా ప్రభుత్వం ఉన్న మూడు నెలల కాలం నుంచి లెక్కేసి మరో మూడు వేలు కలిపి, అధికారం చేపట్టి న మొదటి నెలలో ఒకేసారి 7000 రూపాయలు అందించ డమే గాక, వృద్ధులు, వితంతు వులకు 4వేల రూపాయలు చొప్పున, దివ్యాంగులు, కుష్టు వ్యాధిగ్రస్తులకు 6000 రూపా యలు చొప్పున, కాలేయము, తలసీమియా, మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు పదివేల రూపా యల చొప్పున, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేల రూపా యల చొప్పున ప్రతి నెల అందించడం జరుగుతుంద న్నారు. అదే క్రమంలో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పేరిట ఏడాదికి 13 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు దీపం పథకం పేరిట ప్రతి కుటుం బానికి ఈ ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందించడం జరుగుతుంద న్నారు రైతు సంక్షేమం కోసం కేంద్రంతో పాటే రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పేరిట రైతులను ఆదుకొనే కార్యక్రమం, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలను అమలుచేస్తూ, అదే క్రమంలో రాష్ట్రాభివృద్ధి కి అధిక ప్రాధా న్యత ఇస్తూ సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం కూట మి ప్రభుత్వం అన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికలలోనూ ఆశీర్వ దించ వలసిన అవసరం ఎంతై నా ఉందని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఆ పార్టీ చింతపల్లి మండల మాజీ అధ్యక్షుడు బేర సత్యనారాయణ, లంబసింగి మాజీ ఎంపీటీసీ రామూర్తి, మల్లేష్, శ్యాంసుందర్, బోనంగి పడాల్, రామారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, అధిక సంఖ్య లో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అదనపులోడు క్రమబద్ధీకరణకు రాయితీ గడువు పొడిగింపు

అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమిషన్ (ఏ.పి.ఈ.ఆర్.సి) గృహ వినియోగదారులకు అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు డెవలప్ మెంట్ చార్జీలలో 50% రాయితీ అవకాశం కల్పించారని అనకాపల్లి జిల్లా ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం మన జిల్లాలో 7010 మంది గృహ వినియోగదారులు వినియోగించుకున్నారని తెలిపారు. వినియోగదారుల విజ్ఞప్తి మేరకు ఏ.పి.ఈ.ఆర్.సి ఆదేశానుసారం, ఈ ఏడాది చివర 31వ తేదీ వరకు గడువును పొడిగిస్తూ ఏ.పి.ఈ.పి.డి.సి.యల్ కార్పోరేట్ కార్యాలయము ప్రకటించిందని తెలిపారు . ఈ అవకాశాన్ని గృహ వినియోగదారులు తాము వినియోగిస్తున్న అదనపు లోడ్ ను స్వచ్ఛందంగా క్రమబద్దీకరించుకుని రాయితీ పొందాలని సూచిస్తున్నామని అన్నారు. రాయితీ ద్వార లభించే ఆర్థిక ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో అన్ని సెక్షన్ , సబ్ డివిజన్ పరిధిలో ప్రచారం చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చామని తెలిపారు వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా వారికి తాము న్యాయమైన విద్యుత్ అందించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు.

## విద్యార్థుల అకాడమిక్ రికార్డును తెలుసుకోవడానికే బుక్ లైట్స్



హిరమండలం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన, అసెస్మెంట్ బుక్లెట్స్ విధానం, పాఠశాల స్థాయి విద్యార్థుల, అకాడమిక్ రికార్డును పక్కాగా ట్రాక్ చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని, మండల విద్యాశాఖ అధికారి, కె. రాంబాబు అన్నారు. సోమవారం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న, ఎఫ్.ఏ. 1. పరీక్షలను ఆయన పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ, అసెస్మెంట్ బుక్ లెట్స్ ముందుగా విద్యార్థులు, పూర్తిగా అవగాహన చేసుకుని, దీన్ని పూర్తిచేసే విధానాన్ని తెలుసుకోవాలని, ఆయన సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను, వారి ప్రతిభను, అంచనా వేయడానికి, ఈ మూల్యాంకనా పుస్తకం, ఎంతో కీలకము అని, ఆయన పేర్కొన్నారు. పాఠశాల స్థాయి విద్యార్థులకు, ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని ఉద్దేశంతో, దీన్ని ప్రత్యేకంగా డిజైన్ చేసి, ప్రభుత్వం విద్యార్థుల కోసం, ఈ సరికొత్త విధానాన్ని ప్రవేశపెట్టిందని ,ఆయన తెలిపారు. ఈ బుక్లెట్స్ లో ముందుగా, విద్యార్థుల అపార ఐడి. లేదా ,పెన్ నెంబర్. ముందుగా నమోదు చేయాలని, ఆయన సూచించారు. ఈ అసెస్మెంట్ బుక్ లెట్స్ వినియోగంలో, విద్యార్థులు సమర్థవంతంగా నిర్వహిస్తే, భవిష్యత్తులో, పబ్లిక్ పరీక్షలతో పాటు, అనేక పోటీ పరీక్షల్లో కూడా ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని, ఆయన అన్నారు. అనంతరం ఇక్కడ మధ్యాహ్నం భోజన పథకాన్ని, మరియు మరుగుదొడ్లు, ఈ ప్రాంగణంలో పరిసరాలు పరిశుభ్రత ,వంటివి పర్యవేక్షించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో హెచ్ఎం. టి. కేశవరావు, సిఆర్ఎంటి, తదితరులు పాల్గొన్నారు.

## వేములవలస పిఎసిఎస్ చైర్మన్‌కు ఘన సత్కారం చేసిన జనసేన నాయకులు




ఆనందపురం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: వేములవలస ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్గా నియమితులైన జనసేన పార్టీ నాయకులు రౌతు నాగరాజుకు వేములవలస జనసేన రూరల్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి జనసేన నాయకులు పాకరి శ్రీనుబాబు హాజరై జనసేన పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జనసేన పార్టీ ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ అధినేతకు జనసేన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన రైతుగా రైతు సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, శ్రీకాంత్, మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి ఉపాధ్యక్షులు బాబు, శివకృష్ణ, జానక కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ రామలక్ష్మి, యశోద, ప్రశాంత్ కుమార్, లోడగల సురేష్, నాని ,రాజు ,ఆది, సుబ్బు, తదితర నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

# మురుగు నీటి సమస్యను పరిష్కరించాలి...

పలాస, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం 21 వ వార్డు పోతనపల్లి వారి వీధి కౌన్సిలర్ ప్రసాద్ రెడ్డి నివాసం వెనుక వీధిలో ప్రధాన దారిపై ఇరువైపులా నిలిచిన మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని ఆ ప్రాంత ప్రజలు కోరారు. తమ పరిసరాలు మురుగు నీరు సమస్యతో కంపుకొడుతున్నాయని సమస్యను పరిష్కరించాలని అన్నారు.ఈ మేరకు పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు కు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తమ పరిసరాల్లోకి మురుగు నీరు చేరడంతో తీవ్ర స్థాయిలో దుర్గంధం వెదజల్లుతోందని, మురుగు నీరు తటాకాన్ని తలపిస్తోందని వాపోయారు.అదేవిధంగా కంపు భరించలేక స్థానికులు రోగాల బారిన పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.మురుగు నీటి వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని,మురుగు నీరు నిలిచిన ప్రాంతాన్ని పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మురుగు నీటి కాలువలు లేక మురికి నీరు ఎక్కడికక్కడే నిలిచి దుర్గంధం వెదజల్లుతూ రోగాలకు నిలయంగా మారాయని,16 అడుగుల రహదారి లో కొంతమంది పెద్దలు అడ్డదిడ్డంగా ఇల్లు నిర్మాణాలు చేపట్టడం వలనే ఇటువంటి సమస్యలు




ఎదురవుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి అడ్డదిడ్డంగా ఇల్లు నిర్మాణాలు చేపట్టిన వారి చర్యలు చేపట్టాలని,మురుగు నీటి కాలువ,రహదారి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో తూముల.సునీల్ కుమార్,హెచ్.కృష్ణారావు, కామరాజు,కె.జగదీశ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
### - మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ



కోటబొమ్మాళి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ అన్నారు. తిలారులో విశాఖ పట్నంకు చెందిన శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో శిమ్మీనాయుడు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఈ వైద్య శిబిరాన్ని రామకృష్ణ ప్రారంభించారు. ఈ శిబిరంలో తిలారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఎం. మనీషా, శంకర్ ఫౌండేషన్ వైద్యులు ఎస్. జాక్సన్, క్యాంపు సమన్వయకర్త అశ్వినీకుమార్ తదితరులు 50 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 30 మందిని కంటి ఆపరేషన్లు కోసం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించారు.

## నేడు నరసన్నపేటలో మెగా జాబ్ మేళా...




నరసన్నపేట, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: నరసన్నపేట లో నేడు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నరసన్నపేట పద్మావతి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో (మంగళ వారం) ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు.ఈ మేళాలో డెక్కన్ ఫైన్ కెమికల్స్, యాక్సిస్ బ్యాంక్ , హెచ్డిఎఫ్సి బ్యాంక్, టీం లీజు, డిక్సన్ టీవీ, తోషిబా, మొదలగు 11 ప్రైవేట్ కంపెనీలు పాల్గొని 500 ఖాళీలకు నియామకాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, చదివిన 18 నుండి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగ యువతి యువకులు అర్హులని తెలిపారు. ఈ ఇంటర్వ్యూ లో ఎంపికైన వారికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, హైదరాబాద్, శ్రీ సిటీ నందు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, రిఫరెన్స్ నంబర్, రెజ్యూమే, ఆధార్, విద్యార్హతల ఒరిజినల్స్, జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో కలిసి ఉదయం 9 గంటలకు మేళా ప్రాంగణానికి రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు.మరిన్ని వివరాలకు 9573336609,9949900672 లేదా 63010 46329 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

## జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు ముగ్గురు విద్యార్థినులు ఎంపిక



కోటబొమ్మాళి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-22 మహిళల కబడ్డీ ఎంపికలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఎంపికయ్యారు. పి.గీతిక, జే.చంద్రలేఖ, జే.కవితలు ఎంపికయ్యారు. వీరు ఈనెల 14వ తేదీ నుంచి విశాఖలో జరగబోవు జోనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రతినిధులు సోమవారం తెలిపారు. వీరి విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, ఉపాధ్యాయులు, ఎస్.ఎం.సి చైర్మన్ బి.వెంకటరమణ విద్యార్థులకు, వ్యాయామోపాధ్యయులకు అభినందనలు తెలిపారు.

## రెవెన్యూ సంబంధిత సమస్యలుపై ఫిర్యాదులు అందజేయాలి



### తహసీల్దార్ అంబేద్కర్

రావికమతం, ఆగస్టు 11, మేజర్ న్యూస్: రెవెన్యూ సంబంధిత సమస్యలపై సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు అందజేయాలని తహసీల్దార్ అంబేద్కర్ తెలిపారు. మండలంలో వివిధ గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలపై నర్సీపట్నం రెవెన్యూ డివిజన్, జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వెళ్లి ఫిర్యాదులు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. మండలానికి సంబంధించిన సమస్యలను తమ సిబ్బంది పరిష్కరించాల్సి ఉన్నందున ఇకపై తనకు ఫిర్యాదులు అందజేయాలని ఆయన కోరారు. మండలంలో స్థిరనివాసం ఉన్న వారందరికీ కుల ధ్రువీకరణ పత్రాలు ఉన్నవి లేనివి తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారని తెలిపారు. ఇంతవరకు కుల ధృవీకరణ పత్రాలు లేని గృహ యజమానులను సంబంధిత సచివాలయంలో కుల ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తులు చేయించే విధంగా చైతన్యవంతులని చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి విధిగా కుల ధ్రువీకరణ ఉండాలని తెలిపారు. ఏ కారణం చేతనైన తమ సిబ్బంది సర్వే చేసినప్పుడు ఇంటి యజమానులు ఇతర ప్రాంతాలకు వెళ్లిన యెడల తిరిగి వచ్చిన తర్వాత కుల ధ్రువీకరణకు దరఖాస్తు చేయాలని తెలియజేశారు.

# "పర్యాటకం"పై జిల్లా కలెక్టర్ ఆరా



**అరకులోయ, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** "పర్యాటకం"పై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ సోమవారం ఆరా తీసారు. అరకులోయ మండల కేంద్రంలో అధికారికంగా నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఇక్కడికి విచ్చేసిన ఆయన దేశ,విదేశీ పర్యాటకుల సందర్శనపై అడిగి తెలుసుకున్నారు.అరకులోయ అక్షయ్ ఇన్ మేనేజింగ్ పార్ట్నర్,ప్రముఖ వ్యాపారవేత్త కొల్లా.రమేష్ బాబుతో అల్లూరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకుల సందర్శన,కుటుంబ సభ్యులతో వారు విడిది చేసే విధానం,సీజన్ అన్ సీజన్లలో ఈ ప్రాంతంలో జరిగే వ్యాపార లావాదేవీలు,లాడ్జింగ్ లు,రిసార్ట్స్,టెంట్ల నిర్వహణకర్తలు,ఆదాయం తదితర వంటి విషయాలపై ఆరా తీసి పలు సూచనలు చేశారు.అరకులోయను అత్యధికంగా సందర్శించే బెంగాలీ పర్యాటకుల రాకపోకలు తగ్గుముఖం పట్టడానికి గల కారణాలను సైతం ఆయన తెలుసుకున్నారు.కరోనా మహమ్మారి వ్యాధి వ్యాప్తి తర్వాత బెంగాలీ పర్యాటకుల తాకిడి తగ్గిందని,అయితే కొన్నేళ్ల తర్వాత మళ్లీ బెంగాలీ పర్యాటకుల సందర్శన మొదలైనట్టు ప్రముఖ వ్యాపారవేత్త రమేష్ బాబు కలెక్టర్ కు వివరించారు. అరకులోయలో పర్యాటకుల రాకపోకల సంఖ్యను పెంపొందించేందుకుగాను విస్తృతంగా ప్రచారం చేపట్టాల్సిన అవసరం ఉందని కలెక్టర్ చెప్పారు.ముంబాయి, కోల్కతా,న్యూఢిల్లీ, హైదరాబాద్,చత్తీస్గడ్, బెంగుళూరు,తిరుపతి తదితర ప్రధాన నగరాల్లో ప్రచారం చేయాలని ఆయన సూచించారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రకృతి ప్రసాదించిన పర్యాటక సందర్శిత ప్రాంతాలను,ఇక్కడి వాతావరణాన్ని బాహాటంగా వివరిస్తూ ప్రచారం చేపడితే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.అనంతరం స్థానిక పశుసంవర్ధకశాఖ ఆసుపత్రి ఎదురుగా పెదలబుడు గ్రామ మేజర్ పంచాయతీ నూతనంగా నిర్మించిన కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ ను అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ క్షుణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వెంకట అప్పారావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ పట్నాసి.శంకరరావు, ఈవోపీఆర్డి సత్యనారాయణ, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు,మాజీ వార్డు సభ్యుడు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**డుంబ్రిగుడ, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మొక్కలు పెంపకంతో గిరి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గసభ పంచాయితీ సిపిఎం సర్పంచ్ పి సునీత చెప్పారు.గసబ పంచాయతీ లోగిలి గ్రామ గిరిజన రైతులకు పండ్ల మొక్కలు, సిల్వర్ మొక్కలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సోమవారం పంపిణీ చేసారు. 40ఎకరాలకు గాను40మంది రైతులకు పంపిణీ చేసినట్లు సర్పంచ్ చెప్పారు. పండ్ల మొక్కలు, కాఫీ, మిరియాల పంటల ద్వారా అధిక లాభం పొందవచ్చునీ చెప్పారు. నీడ నిచ్చే మొక్కలు పెంచి కాఫీ పంటలు అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్క రైతు ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్రా మహదేవ్, మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, వార్డ్ మెంబర్ పి సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతిమ, వసంతి, కాఫీ లైజన్ వర్కర్ పాంగి. శివ, హార్టికల్చర్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి



**డుంబ్రిగుడ, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో మౌలిక సౌకర్యాలైన డ్రైనేజీ ,సిసి రోడ్లు తాగునీరు, కమ్యూనిటీ భవన్ లో బోరు స్మశానవాటికలో సిసి రోడ్డు, నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు టిడిపి మండల మాజీ అధ్యక్షుడు టి సుబ్బారావు టి ఎన్ టి యు సి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, సూపర్ ఎంపీటీసీ ఎం సింహాద్రి వినతి పత్రం అందజేశారు.

## కృష్ణాష్టమి వేడుకలకు ఆహ్వానం..



**నరసన్నపేట, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** "త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక తల సముద్రం కమిటీ" వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పట్టణం లో ఆగస్టు 16 నుండి వేడుకలు జరుగును 23 వ తేదీన జరుగు ఊరేగింపు కు సంబంధించిన ఆహ్వాన పత్రికల ను నరసన్నపేట బగ్గు రమణమూర్తి ని మబగం లో త్రైత సిద్ధాంతం వారందరూ కలసి ముఖ్య అతిథి గా విచ్చేయమని ఆహ్వానం పలకడం జరిగింది తప్పక వస్తామని సంతోషంగా చెప్పారు. అనంతరం వారి అనుచరులకు కార్యకర్తలను ఆహ్వానించారు. నరసన్నపేట మాజీ ప్రెసిడెంట్ చిట్టిబాబు ను ఆహ్వానించడం జరిగింది. (వేదిక :- నరసన్నపేట .. వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా , మెయిన్ రోడ్డు వద్ద శ్రీ కృష్ణ కొలువు 16 నుండి కలదు... 23 వతేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఊరు ఎరిగింపు) కార్యక్రమం లోత్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక - తలసముద్రం కమిటీ అధ్యక్షులు, సభ్యులు శ్రీనివాస్ కృష్ణ, వెంకట్, రమేష్, సాయి, కోమలి, గుప్తరాజు, భాస్కర్ రావు, నవ్య శ్రీ, మౌనిక, జ్యోతిలు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఈదురు గాలులతో భారీ వర్షం

### విరిగిపడిన విద్యుత్ స్తంభాలు చెట్లు

### విద్యుత్ లేక అంధకారములో నర్సీపట్నం





**నర్సీపట్నం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో సోమవారం సాయింత్రం హుదూద్ ను తలపించే విధంగా భారీ వర్షం పడడంతో అనేక చోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాము కారణంగా ఎక్కడకక్కడ మురికి కాలువలు నుండి నీరు రోడ్లపై ప్రవహించడం జరిగింది. ఆకస్మికంగా కురిసిన గాలి వర్షంతో నర్సీపట్నం ను అతలాకుతలం చేసింది. బలమైన ఈదురుగాలులకు రహదారుల పక్కన నిలిచిన పలు చెట్లు వేరుల తోసహా కూలిపోయాయి. కొన్నిచోట్ల చెట్లు రహదారులపై పడిపోవడంతో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వర్షం ఉధృతికి విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయమైంది. చీకటిలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్నిచోట్ల తీగలు తెగిపడి రహదారిపై పడి ఉండటంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వార్త తెలిసిన వెంటనే మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలాలకు చేరుకుని చెట్ల తొలగింపు, విద్యుత్ తీగల మరమ్మత్తు పనులు ప్రారంభించారు. ఉదయం వరకు పూర్తిస్థాయిలో సరఫరా పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

## జిల్లా యస్.సి విభాగం విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి..



**అక్కయ్యపాలెం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీన విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగే విశాఖ జిల్లా యస్.సి విభాగం విస్తృతస్థాయి సమావేశంను విజయవంతం చేయాలని విశాఖపట్నంజిల్లా అధ్యక్షులు కె.కె.రాజు పిలుపునిచ్చారు.. ఈ మేరకు ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ పరిశీలకులు శ్రీకదిరి బాబూరావు గారితో కలిసి యస్.సి సెల్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి కేబినెట్ మరియు నామినేటెడ్ పదవులలో యస్.సిలకు సముచిత స్థానం కల్పించారు అని అన్నారు.ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం నాయకులు పూర్ణ చంద్ర రావు, ఐడి బాబు ,రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ రెయ్యి వెంకటరమణ, కార్పొరేటర్ శశికళ ,ఎస్సీ సెల్ జోనల్ ఇంచార్జి అల్లంపల్లి రాజబాబు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బోణి శివ రామ కృష్ణా, జిల్లా వైయస్సార్సీపి అధికార ప్రతినిధి మంచా నాగమల్లేశ్వరీ,నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు భవాని శంకర్ ,లక్ష్మణ్ రావు, ఆకుల శ్యామ్ ,పూడి మల్లేశ్వరరావు, పరదేశి, జిల్లా ఎస్సీ విభాగం నాయకులు చలం ,మురళి తదితరులు పాల్గొన్నారు.

## పీరామల్ ఫైనాన్స్ సమీక్ష జియోహాట్‌స్టార్, సన్ NXT వంటి ప్రసారం అవుతోంది




**విశాఖపట్నం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** పీరామల్ ఫైనాన్స్ యొక్క 'సమీక్ష' ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న వినియోగదారుల నిజ జీవిత కథలను సమర్పిస్తూ, ఆర్థిక చేరికను ప్రోత్సహించడంలో మరియు దేశవ్యాప్తంగా వ్యక్తులు, చిన్న వ్యాపారాలను శక్తివంతం చేయడంలో కంపెనీ యొక్క అచంచల నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఆర్థిక అవగాహనను మరింత చేరువ చేసేందుకు ఈ చొరవ పీరామల్ ఫైనాన్స్ లక్ష్యాన్ని బలోపేతం చేస్తోంది. OTT ప్లాట్‌ఫామ్‌లలో 'సమీక్ష' ప్రారంభించటం ద్వారా, సంస్థ ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా విస్తృత ప్రేక్షకులకు ఈ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది, వీక్షకులకు సౌలభ్యం మరియు సౌకర్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది. 'హమ్ కాగజ్ సే జ్యాదా నీయత్ దేఖతే హై' అనే నమ్మకంతో రూపొందించిన సమీక్ష, సరైన మార్గదర్శకత్వం మరియు పట్టుదలతో తమ జీవితాలను మార్చుకున్న సాధారణ వ్యక్తుల స్ఫూర్తిదాయక ఆర్థిక ప్రయాణాలను హైలైట్ చేస్తుంది. OTT ప్లాట్‌ఫామ్‌లలో ప్రారంభించడంతో, పీరామల్ ఫైనాన్స్ మరింత విస్తృతమైన ప్రేక్షకులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది, ముఖ్యంగా సంస్థ తన బలమైన కనెక్షన్లను నిర్మించుకున్న ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ బ్రహ్మాజీ నిర్వహించిన హృదయపూర్వక మరియు స్ఫూర్తిదాయకమైన ఇంటర్వ్యూలో, శ్రీ కాసోజు చారి జీవిత ప్రయాణం కేంద్రబిందువుగా నిలిచింది. తన సొంత ఇంటి కలను నెరవేర్చుకునేందుకు ఆయన చూపిన దృఢ సంకల్పం, నైపుణ్యం మరియు అభిరుచిని బ్రహ్మాజీ చక్కగా ప్రస్తావించారు. ఆ లోతైన సంభాషణలో, కాసోజు చారి తన కల ఇంటిని సాకారం చేసుకునే దిశగా చేసిన శ్రమ, ఎదుర్కొన్న సవాళ్ళు, పొందిన విజయాన్ని భావోద్వేగపూరితంగా పంచుకున్నారు. సమీక్ష యూట్యూబ్, జియోహాట్‌స్టార్ మరియు సన్ NXT OTT ప్లాట్‌ఫామ్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడటం ద్వారా, విస్తృత ప్రేక్షకులతో కనెక్ట్ అవుతుంది అలాగే ఆర్థిక చేరిక సందేశాన్ని విస్తరిస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీ జగదీప్ మల్లారెడ్డి, చీఫ్ బిజినెస్ ఆఫీసర్, పీరామల్ ఫైనాన్స్ ఇలా అన్నారు, "మిస్టర్ చారి వంటి కథలు అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయి. చిన్న పట్టణాల నుండి వచ్చిన, నైపుణ్యంతో ఎదిగిన స్వీయ-నిర్మిత వ్యక్తులు తమ పురోగతి పట్ల గర్వపడతారు. సమీక్ష వంటి కార్యక్రమాలు ఈ ప్రేరణాత్మక ప్రయాణాలను హైలైట్ చేయడమే కాదు, ఇంటి యాజమాన్యం వంటి ఆర్థిక లక్ష్యాలు వ్యక్తిగత విజయ చిహ్నాలుగా ఎలా మారుతాయో కూడా చూపిస్తాయి." 4.2 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలు అందిస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న జాతీయ NBFCలలో ఒకటిగా, 1,000కు పైగా ప్రదేశాల్లో బలమైన ఉనికితో, పీరామల్ ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్ వంటి మార్కెట్లలో అపారమైన అవకాశాలను చూస్తోంది. 'సమీక్ష' కేవలం కథ చెప్పే మాధ్యమం మాత్రమే కాదు, ఇది నమ్మకాన్ని పెంపొందించడానికి, స్థానిక ఆకాంక్షలను లోతుగా అర్థం చేసుకోవడానికి, మరియు అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క అసలైన అవసరాలకు సమీపంగా ఉండటానికి శక్తివంతమైన మార్గాన్ని సూచిస్తుంది. శ్రీ అరవింద్ అయ్యర్, మార్కెటింగ్ హెడ్, పీరామల్ ఫైనాన్స్ ఇలా అన్నారు, "సమీక్ష కేవలం ఓ సిరీస్ మాత్రమే కాదు, ఇది మా కస్టమర్లను కాగితపు పనులకు మించి అర్థం చేసుకోవాలనే మా లోతైన నిబద్ధతకు ప్రతిబింబం. ఇది వారి నిజమైన ఉద్దేశాలు, ఆశయాలను గుర్తించడంపైనే కాకుండా, సంఖ్యల వెనుక ఉన్న మానవత్వాన్ని చూడడంపైనా ఉంది. ఇవి అనుకూల పరిస్థితులు లేనప్పటికీ, ఆర్థిక సాధికారత వైపు ఆ మొదటి అడుగు వేసి తమ కలలను నిజం చేసుకునే వ్యక్తుల అసలైన కథలు."

## విస్తృతంగా జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్

### నగరంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ దిశగా జీవీఎంసీ ప్రత్యేక కార్యాచరణ - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు, పార్కులు, రిజర్వ్ ప్రదేశాలు, ఇతర ప్రజా ఆస్తులు, ప్రజా ప్రాజెక్టులు, పట్టణ ప్రణాళిక, ప్రజా సౌకర్యాల కోసం అత్యంత ముఖ్యమైనవని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత, ఆస్తులపై హక్కులు పూర్తిగా ప్రభుత్వం మరియు %+ఎవీజ% కి కలిగి ఉంటాయని, వాటిని ఆక్రమణకు గురిచేసినా, ఆక్రమించిన చట్టపరమైన చర్యలు తప్పవని, నగరంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ దిశగా జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమాన్ని విస్తృత పరుస్తూ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని, అందుకు అందరూ సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. విశాఖ నగరంలో ప్రభుత్వ ఆస్తులు, ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా జీవీఎంసీ ఇప్పటికే "ఆపరేషన్ లంగ్స్ "(LUNGS -Life to Urban Green Spaces) కార్యక్రమాన్ని ప్రారంభించి నగరంలో ఆక్రమణకు గురైన ఆస్తులను ఖాళీ స్థలాలను కాపాడడం జరుగుచున్నదని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమాన్ని మరింత విస్తృత పరిచి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరంలో గల, ట్రక్కులు మరియు ఇతర భారీ యంత్రాలను కలిగిన యజమానులు, ఆపరేటర్లు, డ్రైవర్లందరికీ ప్రభుత్వ /జివిఎంసి భూముల్లో అనధికార ప్రవేశం మరియు ఆక్రమణ పూర్తిగా నిషేధం అని, ఉల్లంఘించిన వారి వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగునని మరొకసారి స్పష్టంగా తెలియజేస్తున్నామన్నారు. ఈ విషయమై కొన్ని ప్రత్యేక విధులను జీవీఎంసీ పట్టణ ప్రణాళికా విభాగం ఎస్టేట్ అధికారికి అప్పగించడం అయినదని, అందరికీ కొన్ని సూచనలను కూడా ఈ పత్రికా ప్రకటన ద్వారా ఇవ్వడం జరుగుచున్నదని, ఈ సందర్భంగా కచ్చితంగా పాటించవలసిన సూచనలను కమిషనర్ తెలిపారు.

1)ప్రవేశం నిషేధం: జీవీఎంసీ ఎస్టేట్ ఆఫీసర్ నుండి లిఖితపూర్వక అనుమతి లేకుండా ప్రభుత్వ భూములు, జివిఎంసి ఓపెన్ సైట్లు, పార్కులు, రిజర్వ్ ప్రదేశాలు మరియు ఇతర ప్రజా ఆస్తులలోకి వాహనాలైన , ట్రక్కు లేదా ఇతర భారీ యంత్రాలు ప్రవేశించరాదన్నారు.

2)ఆక్రమణ నిషేధం: సరైన అనుమతి లేకుండా ప్రభుత్వ భూములు లేదా జివిఎంసి భూములపై తాత్కాలిక/శాశ్వత నిర్మాణాలు చేయడం, వినియోగించడం లేదా ఆక్రమించడం చట్టవిరుద్ధమన్నారు.

3)ఉల్లంఘన పరిణామాలు: ఈ సూచనలను పాటించకపోతే యంత్రాలు, వాహనాలను స్వాధీనం చేసుకోవడం, వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడం, 1988 మోటార్ వెహికిల్స్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం, అలాగే చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయన్నారు.

ప్రజా ఆస్తుల సంరక్షణ, నగర అభివృద్ధి, హరిత ప్రదేశాల రక్షణ కొరకు ప్రజలు, జెసిబి, ట్రక్కు, భారీ యంత్రాల వాహనాల యజమానులు, డ్రైవర్లు, యూనియన్ నాయకులు అందరూ సహకరించాలన్నారు.

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌కి వినతిపత్రం అందచేసిన వెంకట రమణా రెడ్డి



**పెద గంట్యాడ, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజక వర్గ వార్డుల పర్యటనలలో భాగముగా 75వ వార్డులో పర్యటనకు విచ్చేసిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కి కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి వార్డులో ముఖ్య సమస్యలపై వినతి పత్రం అందచేశారు.బీసీ రోడ్డు విస్తరణ చేపట్టాలని ఆ రోడ్డుకి ఇరు వైపుల డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని కోరారు శ్రీ పెంట మాంబ అమ్మవారి ఆలయం నుండి అదానీ గంగవరం పోర్టు వరకు విస్తరించి ఉన్న గెడ్డను ఆధునీకరించాలన్నారు.ఈ కార్యక్రమములో ఆమెతో పాటు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి,స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా

# చంద్రన్న పాలన..

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** నరసన్నపేట లో రైతన్నలు చంద్రన్నా...సుఖీభవ అంటూ కదం తొక్కారు. సుమారు 200 ట్రాక్టర్లతో నరసన్నపేట మార్కెట్ యార్డు నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరుకు భారీ ఎత్తున కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. 2024 ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టి, రైతుల ఖాతాల్లో అన్నదాత-సుఖీభవ పథకం ద్వారా మొదటి విడతగా రూ.7వేలు జమ చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశామని గత ఐదేళ్ల జగన్ పాలనలో రైతులు దగా పడ్డారని మద్దత చంద్రబాబు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖరీఫ్ ధాన్యం మద్దతు ధర కల్పిస్తూ దాదాపు 64లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించి 24గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించిన ఘనత చంద్రబాబుగారిది. ఆక్వా, వరి, అరటి, మామిడి రైతులు ఇలా అన్ని వర్గాల రైతులను ఆదుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. అన్నదాత సుఖీభవ పథకం అమలు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్లో పండుగ వాతావరణం నెలకొంది. సూపర్ సిక్స్ పథకాలపై హేళన, అపహాస్యం చేసిన వైసీపీ నేతలు నేడు ముక్కుమీద వేలు వేసుకునే పరిస్థితిని కల్పించిన ఘనత చంద్రబాబు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఆగస్టు 15న స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించబోతున్నారు. ఆగష్టు నెలలో టీడీపీకి సంక్షోభం ఉందని గతంలో చాలా విమర్శలు ఉండేవి...కానీ నేడు చంద్రబాబు ఈ ఆగష్టు నెలనే సంక్షేమ నెల మార్చేశారు. ఈ నెలలో 1లక్ష మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేశారు. అంతే కాకుండా అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, త్వరలోనే ఆటో డ్రైవర్లకు శుభవార్త వంటి పథకాలతో రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రప్రదేశ్ గా మలిచిన ఘనత చంద్రబాబు. రైతుల ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ట్రాక్టర్ మీద చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఏడాది కాలంలో ఏమేమి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేశారో వాటి వివరాలన్నింటినీ కటౌట్లుగా వేసి అంకెలు, సంఖ్యలు వేసి ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు.

## పరీక్షా కేంద్రాల పరిశీలన



**విశాఖపట్నం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న పరీక్షా కేంద్రాలను సోమవారం ఉదయం ఏయు రెక్టార్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, పీజీ పరీక్షల డీన్ ఆచార్య బి. మునిస్వామి లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్కిటెక్చర్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, మెటలర్జికల్ ఇంజనీరింగ్ భాగాల్లో జరుగుతున్న రెండో సెమిస్టర్ పరీక్షల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించారు.

# బుచ్చి పేట మండలంలో భూసేకరణ నిలిపివేయాలి

## రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద రైతుల ఆందోళన

**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** బుచ్చయ్యపేట మండలంలోని ఆర్ భీమవరం,ఆర్ శివరాంపురం, మల్లాం పంచాయతీలలో భూసేకరణ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ రైతు



కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తక్షణమే బుచ్చయ్యపేట ఎమ్మార్వో చోడవరం ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ గ భూసేకరణ ప్రతిపాదనను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించాలనీ డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ప్రజల జీవనోపాధిని దెబ్బతీసే భూ సేకరణ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని అన్నారు. ధర్నా కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ ఆధ్వర్యంలో నిర్వహించగా అనకాపల్లి జిల్లా, బుచ్చయ్యపేట మండలంలో ఆర్ శివరాంపురం,ఆర్ భీమవరం, మల్లాం పంచాయతీల పరిధిలో భూసేకరణ ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ, రైతుకూలీసంఘం (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో 7 గ్రామాల రైతులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో లక్షలాది ఎకరాల భూ బ్యాంకులను ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, భూమి విలువ ఏ ప్రభుత్వము వెలకట్టలేనిదని, అది తరతరాలుగా ప్రజలను బ్రతికిస్తుందని, భవిష్యత్తు తరాలకు అండగా నిలబడుతుందని, కనుక ప్రజల జీవితాలను విధ్వంసం చేసే, జీవనోపాధిని దెబ్బతీసే భూసేకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాలన్నారు, రైతు కూలీ సంఘం ప్రజలతో ఈ పోరాటంలో ముందుంటుంది అన్నారు. ధర్నాకు ఆంధ్రప్రదేశ్ రైతుకూలీసంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు నవ యువ సమాఖ్య(ఎన్ వై ఎస్) రాష్ట్ర నాయకులు నందారపు భాస్కరరావు ధర్నా అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి కి ఏడు గ్రామాల నుండి ప్రజల సంతకాలతో కూడిన విజ్ఞాపన పత్రాలను అందజేసి, భూ సేకరణ వలన ప్రజల జీవనోపాధి, పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందనే విషయాన్ని వివరించి, భూసేకరణ ప్రతిపాదనలు విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల నాయకులు, పెద్దలు, అప్పన్న రాము, కే అప్పారావు,శ్రీనివాసరావు, కే పాపారావు, గోవిందరాజు,బి.గోవింద, జి లోవరాజు, నమ్మిరాజు, దేవర అప్పలరాజు, ఏఐ ఎఫ్ టియూ న్యూ జిల్లా నాయకులు ఐతి రెడ్డి అప్పలనాయుడు, క్వారీ కార్మిక సంఘం నాయకులు చింతల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అనాధల దత్తతపై అవగాహన పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**శ్రీకాకుళం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** అనాథ పిల్లలకు కుటుంబ సంరక్షణ కల్పించే ఉద్దేశంతో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఫోస్టర్ కేర్, దత్తతపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత శాఖ మిషన్ వాత్సల్య పథకం కింద నిర్వహిస్తోంది. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా అధికారులతో కలిసి కలెక్టర్ ఈ పోస్టర్‌ను విడుదల చేశారు.




**కలెక్టర్ మాటల్లో ఫోస్టర్ కేర్..**

తల్లిదండ్రులు లేని లేదా సంరక్షణ అవసరమైన పిల్లలకు తాత్కాలికంగా లేదా శాశ్వతంగా కుటుంబ పెంపకం అందించే విధానమే ఫోస్టర్ కేర్ అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వివరించారు. శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా స్థిరంగా ఉన్న దంపతులు లేదా ఒంటరి మహిళలు/పురుషులు ఈ పిల్లలకు తమ ఇంట్లో ఆశ్రయం కల్పించి, వారికి ప్రేమ, ఆప్యాయత, భద్రత ఇవ్వవచ్చని తెలిపారు. ఇది పిల్లల అభివృద్ధికి ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.

**దత్తత విధానం:** ఫోస్టర్ కేర్లో కనీసం రెండు సంవత్సరాల పాటు పెంచిన పిల్లలను, నిర్దేశిత ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం శాశ్వతంగా దత్తత తీసుకోవచ్చని కలెక్టర్ వివరించారు.

**అవసరమైన పత్రాలు:** కుటుంబ ఫోటో, ఆధార్, పాన్, జనన ధృవపత్రం, ఆరోగ్య సర్టిఫికెట్లు, నివాస ధృవపత్రం, ఆదాయ ధృవపత్రం, వివాహ ధృవపత్రం, ఇద్దరు బంధువుల సిఫార్సు లేఖలు వంటి పత్రాలు అవసరమవుతాయని తెలిపారు. అనాథ శిశువులను ముళ్లపొదల్లో, చెత్త కుప్పల్లో వదిలివేయకుండా వెంటనే జిల్లా బాలల రక్షణ విభాగానికి లేదా 1098 చైల్డ్ హెల్ప్ లైన్కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరింత సమాచారం కోసం జిల్లా బాలల రక్షణ అధికారి: 7901597211,రక్షణాధికారి (ఎన్.ఐ.సి.): 9849530982, చైల్డ్ హెల్ప్ లైన్: 1098 లను మరింత సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు బి. పద్మావతి, జయదేవి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి: ఎంపీడీవో



**లక్కవరపుకోట, ఆగస్టు 11, మేజర్ న్యూస్:** మంగళవారం మండలంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల దినోత్సవం జయప్రదం చేయాలని ఎంపీడీవో ఎస్ అప్పారావు అన్నారు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో జరిగిన టాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా నులిపురుగుల నివారణ దినోత్సవం సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు ఈ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శరీరానికి అవసరమయ్యే శక్తిని హరించే నులిపురుగులు పొట్టలో ఉంటాయని అవి అధికంగా ఉంటే రక్తహీనత పొత్తి కడుకు నొప్పి వంటివి రావడం పిల్లలు ఎదుగుదలలో లోపాలు కనిపించడం వారు తిన్న ఆహారం లోని పోషకాలు శరీరానికి అందకపోవడం వలన బక్కగా బలహీనంగా ఉంటారని కనుక ఒకటి నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు ఈ ఆల్బెండజోల్ టాబ్లెట్లు తప్పకుండా వేయాలని ఒకటి నుంచి రెండు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు అర ముక్క రెండు నుంచి 19 ఏళ్ళు ఉన్న పిల్లలకు ఒక ట్యాబ్లెట్ వేయాలని అనారోగ్యం తో బాధ పడుతున్న పిల్లలకు టాబ్లెట్ వేయకూడదు అని మిగిలిన అందరికి ఈ టాబ్లెట్ వేయవచ్చు అని అన్ని గ్రామాల్లో గల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు ప్రాథమిక ఉన్నత పాఠశాలను పిల్లలకు కాలేజీ పిల్లలకు ఈ టాబ్లెట్లు తప్పనిసరిగా వేయించాలని కాచి చల్లార్చిన నీటిని వినయోగించాలి అని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు రేపు జరిగే కార్యక్రమంలో మండలములోని సచివాలయ సిబ్బంది ఆశ అంగన్వాడీ కార్యకర్తలు అందరు పాల్గొంటారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు ఎం ఈ ఓ 2 శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం ప్రజలుకు మారో కుచ్చు టోపి

## మభ్యపెట్టి మోసం చేసి బోర్డు తిప్పేసిన ఇఫ్కో







**నర్సీపట్నం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** గతంలో నర్సీపట్నం లో ప్రజలును. మభ్యపెట్టి మోసం చేసి అధిక వడ్డీల ఆశ చూపి సిమ్స్ , రాగా , ఐరావత్ ఉద్యోగాల పేరుతో స్మార్ట్ విలేజ్ వంటి కంపెనీలు అధిక వడ్డీలు ఆశ చూపించి కోట్లాది రూపాయలు దోచుకున్న సంగతి తెలిసిందే ఒక దశాబ్ద కాలం గడిచిన తర్వాత మరల ఇదే తరహాలో పట్టణంలో మోసం జరిగింది. అధిక వడ్డీలు అధిక డబ్బులు ఆశ చూపి గతంలో ఎన్నో కంపెనీలు కోట్లాది రూపాయలు దోచేసి దివాలా తీసాయి ఇదే తరహాలో నర్సీపట్నం మున్సిపాలిటీలో గల పెదబొడ్డేపల్లిలో మున్సిపాలిటీ కార్యాలయానికి సమీపంలో గత డిసెంబర్ నెలలో స్పీకర్ అయ్యన్న చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ ఫార్మర్ కోఆపరేటివ్ ఆర్గనైజేషన్ (ఇఫ్కో) ఓ కార్యాలయం గత సంవత్సరం డిసెంబర్లో ప్రారంభమైంది. ఏడాది తిరగకముందే బోర్డు తిప్పేసింది. గతంలో అధిక వడ్డీలు ఆశ చూపిస్తే ఇప్పుడు అధిక లాభాలొస్తా యని ఆశ చూపించి పెట్టుబడులు పెట్టిన వారంతా లబోదిబోమంటు న్నారు. నిత్యవసర సరుకులు బియ్యం, పప్పులు, ఇతర సామాగ్రి పొదుపు సంఘాల మహిళలకు అరువు ఇచ్చి వారపు వాయిదాలు వసూలు చేసే పద్దతిలో ఇఫ్కో వ్యాపారం మొదలుపెట్టారు. నర్సీప ట్నంలో కొంతమందికి అరువు పద్ధతిలో రూ. వెయ్యి విలువైన సరకులు ఇచ్చారు. వారానికి రూ.250 చొప్పున తిరిగి చెల్లించాలన్నది నిబంధన. ఈ విధానంలో వ్యాపారం చేయడం వల్ల లాభాలు బాగానే వస్తాయని ఆసక్తి ఉన్నవారు ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చని కొందరు సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రచారాలు చేశారు. దీంతో సుమారు రూ.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. వీరందరికీ ప్రతి నెలా రూ.5 వడ్డీ గిట్టుబాటయ్యేలా లాభాలు పంచుతామని ఆశ చూపారు. రెండు, మూడు నెలలు గడిచినా పెట్టు బడికి అనుగుణంగా లాభాలు పంచకపోవడంతో కొందరు ఇఫ్కో యజమాని పి. శ్రీనివాస రావును నిలదీశారు. ఓ మహిళ రూ.5 లక్షలు పెట్టుబడి పెట్టారు. రెండు నెలలైనా లాభం ఇవ్వకపోవడంతో ఒప్పందం నుంచి తప్పుకొంటున్నట్లు చెప్పారు. ఒప్పందం రద్దయిన 45 రోజుల తర్వాత పెట్టు బడి, లాభం సొమ్ము తిరిగిస్తామని నమ్మిం చారు. ఆ గడువు ముగిసిపోవడంతో మోసపో యినట్లు గుర్తించిన ఆమె న్యాయం చేయా లంటూ పోలీసులను ఆశ్రయించారు. శ్రీనివాసరావు ఆచూకీ లేకపోవడంతో కార్యాలయ నిర్వాహ కుడు రెండు నెలల కిందట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెట్టుబడిదారులు ఫోన్ చేస్తే యజమాని ఇదిగో అదిగో అంటున్నారు. ఆయన ఎక్కడ ఉన్నారో కని పెట్టేందుకు కొందరు ఆరా తీయగా తెలంగాణ రాష్ట్రం లో ఉన్నట్లు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. నర్సీపట్నం మండలంలో మోసపోయిన వారిలో ఓ ప్రజాప్రతి నిధి భర్త ఓ సోషల్ మీడియా ప్రతి నిధి, పలువురు గృహిణులు కూడా ఉన్నారు.

## 87వ వార్డ్‌లో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, పల్లా శ్రీనివాసరావు పర్యటన

### వార్డ్ సమస్యలను వివరించిన రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం




**గాజువాక, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిదిలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) ఆధ్వర్యంలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులకు వార్డ్ లో ప్రధాన సమస్యలుగా ఉన్న వడ్లపూడి లో ఉన్న ప్రధాన రహదారి, ప్రధాన కాలువ, సిద్ధార్థ నగర్ లో ఉన్న నాలుగు ఎకరాలు 50 సెంట్లు స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు మరియు 12ఎండీ ట్రీట్మెంట్ ప్లాంట్ ను అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తయే విదంగా కృషి చేయాలనీ లిఖిత పూర్వకంగా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో కమిషనర్ అందజేయగా ఆయన స్పందించి ఆ పనులకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు,ఆనంద్ కుమార్, డీవీ. సూరిబాబు, కడుపుట్ల శ్రీను, జాన్ రమేష్, దాలయ్య, సింహాద్రి,తిరుమల నగర్ అస్సోసియేషన్ సభ్యులు, అధికారులు, గ్రామప్రజలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏ.పి.ఎల్‌లో అద్భుత ఇన్నింగ్స్‌తో మెరిసిన సాయి సందీప్ కుమార్

### ఇన్నింగ్స్‌లో 33 బాల్స్‌లో 4 సిక్సులు 5 ఫోర్ లతో 60 రన్స్

### చివరి బాల్ వరకు ఇన్నింగ్స్ ఆడి భాగస్వామ్యం నెలకొల్పిన సందీప్






**పిఎం పాలెం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** మధురవాడ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఏపీఎల్ టోర్నమెంట్ హెూరా హెూరీగా జరిగింది. సోమవారం జరిగిన కాకినాడ కింగ్స్ మరియు సింహాద్రి వైజాగ్ లైన్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ ను దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ తిలకించారు. అయితే ఈ మ్యాచ్ లో విశాఖ నగరానికి చెందిన సాయి సందీప్ కుమార్ 33 బాల్స్ ఆడి 4 సిక్స్ లతో పాటు ఐదు ఫోర్ లు కొట్టి 208 టార్గెట్ ను నమోదు చేసారు. దీంతో సింహాద్రి స్టిల్స్ సింహాద్రి వైజాగ్ లైన్స్ టీం 208 రన్స్ టార్గెట్ ను కాకినాడ కింగ్స్ ముందుంచారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 105 ఫిర్యాదులు

### - పరిష్కరంకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం : సీపీ డాక్టర్ శంఖభ్రత బాగ్చీ




మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో

ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ అండ్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్.శంఖబ్రత భాగ్చి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేశారు.సిపి డాక్టర్.శంఖబ్రత భాగ్చి ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ ఈ సోమవారంహాల్లో నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 105 ఫిర్యాదులు రావడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజా సమస్య ఫిర్యాదు పరిష్కారంలో అలసత్వం చేయవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. సంబంధిత పోలీసు అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

**అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమక్షంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, ఫిర్యాదులు స్వీకరించారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 98 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి అలాగే సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# వారం రోజుల్లో నీటి సరఫరా మెరుగుపడాలి..

### భీమిలి ఎమ్మెల్యే గంటా ఆదేశం



**విశాఖపట్నం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** భీమిలి, మధురవాడ జోన్లలో నెలకొన్న తాగునీటి ఎద్దడికి యుద్ధప్రాతిపదికన వారం రోజుల్లో పరిష్కారం చూపించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. కొన్ని రోజులుగా నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిర్దిష్ట ప్రణాళిక అమలు చేయాలని పేర్కొన్నారు. ఎం.వి.పి. కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. వేసవిలోనూ లేని నీటి కొరత ఇప్పుడు ఉత్పన్నం కావడానికి కారణాలు విశ్లేషించి, భవిష్యత్ లో పునరావృతం కాకుండా చూడాలన్నారు. అపార్ట్మెంట్ ల నిర్మాణం ఎక్కువైపోవడంతో 150 అడుగుల లోతున బోర్లు తవ్వినా ఉపయోగం ఉండడం లేదని కార్పొరేటర్లు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. జోన్-1, జోన్-2 లకు ఎనిమిది చొప్పున బోర్లు మంజూరు చేశారని, వాటిని 6.5 ఇంచ్ వెడల్పులో 300 అడుగుల లోతున తవ్వే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. రెండు జోన్లలో అసిస్టెంట్ ఇంజనీర్లు కొరత ఉండడం వల్ల వాటర్ వర్క్స్ విభాగంలో సమర్థ సేవలు అందించలేకపోతున్నారని చెప్పగా, తక్షణాలే వారి సంఖ్య పెంచాలని గంటా సూచించారు. దీనికి చీఫ్ ఇంజనీర్ పల్లంరాజు అంగీకరించారు. మధురవాడ, భీమిలి జోన్లలో ప్రస్తుతం రోజుకు 35 మిలియన్ లీటర్ల నీరు అవసరముందని, 2040 నాటికి 50 ఎం.ఎల్.డి. డిమాండ్ ఉంటుందని అంచనా వేశామని వాటర్ వర్క్స్ సూపరింటెండెంట్ ఇంజినీర్ రవి వివరించారు. కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి నరవ.. ముడసర్లోవ మీదుగా మధురవాడకు రూ. 500 కోట్లతో ప్రతిపాదించిన పైప్ లైన్ నిర్మాణం పూర్తయితే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మరోవైపు అపార్ట్మెంట్ బల్క్ వాటర్ కు విపరీతమైన డిమాండ్ ఉందని వివరించారు. రాబోయే రెండేళ్లలో పూర్తి స్థాయిలో అపార్ట్మెంట్ లకు బల్క్ వాటర్ అందించగలుగుతామని అన్నారు. ప్రస్తుతం బల్క్ వాటర్ ద్వారా రూ 18 కోట్ల ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. సామయ్యవలస దగ్గర చెక్ డ్యాం నిర్మాణంతో గోస్తనీ నుంచి నీటి లభ్యత పెరుగుతుందని, రెండు, మూడు నెలల్లో ఈ పనులు పూర్తి చేయగలమన్నారు. వాటర్ వర్క్స్ విభాగంలో చనిపోయిన 61 మంది ఉద్యోగుల పునర్నియామకం జరగలేదని, దీని వల్ల నీటి సరఫరా పనుల్లో సమస్యలు తలెత్తుతున్నాయని 2వ వార్డుకు చెందిన పార్టీ నాయకుడు గాడు అప్పలనాయుడు చెప్పారు. బోని నుంచి నిర్మించిన పైప్ లైన్ ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలని కోరారు. సమావేశంలో చీఫ్ ఇంజనీర్ పల్లంరాజు, వాటర్ వర్క్స్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కె.వి.ఎన్. రవి, జోనల్ కమిషనర్లు కనక మహాలక్ష్మి, అయ్యప్పనాయుడు, హేమావతి, కార్పొరేటర్లు పి.వి. నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నేతలు పిల్లా వెంకట్రావు, శాఖారి శ్రీనివాస్, మొల్లి లక్ష్మణరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు టి.ఎల్. సుధాకర్, కె.శాంతిరాజు, వెంకట వాసు, కె.దిలీప్, డివిజనల్ ఇంజనీర్లు ఎస్.అప్పారావు, కె.వీరయ్య, జి.శ్రీరామూర్తి, టి.మణికుమార్, ఈశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్లు జి.సురేష్, కె.రాజశేఖర్, ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.